ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 322, పేజీలు : 10+4 వెల : 6.50

హైదరాబాద్ ఇడి ఆఫీసర్‌గా రోహిత్ ఆనంద్ 2లో
అంతర్జాతీయ నేరగాడు ఛార్లెస్ శోభరాజ్ విడుదల 3లో

## మళ్లీ కరోనా ముప్పు?



### భారత్‌లో పెరుగుతున్న ఉప వేరియంట్లు

గుజరాత్‌లో రెండు, ఒడిశాలో రెండు బిఎఫ్7 వేరియంట్లు గుర్తింపు

రాహుల్ జోడోయాత్ర నిలిపి వేయాలని ఆరోగ్యశాఖ నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** చైనా, అమెరికా, బ్రెజిల్ ,జపాన్ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు భారత్‌ను కూడా కలవరపెడుతున్నాయి. నాలుగుదేశాలే కాకుండా ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాల్లో కేసులు పెరుగుదల ఉధృతంగా ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. దీనికితోడు కరోనాలోని ఒమిక్రాన్ వేరియంట్‌లో బిఎఫ్7 ఉప వేరియంట్‌ను కూడా గుర్తించారు. ఇవన్నీ చైనాలో పెరుగుతున్న కేసుల వల్లనే వస్తున్నట్లు కూడా కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించింది. గుజరాత్‌లో రెండు కేసులను గుర్తించారు. ఇద్దరురోగులకు బిఎఫ్7, బిఎఫ్.12 ఉపవేరియంట్లు వచ్చినట్లు గత అక్టోబరు, నవంబరు జన్యు విశ్లేషణల్లో తేలింది. వారిని పూర్తిగా హోంక్వారంటైన్‌లో ఉంచి చికిత్సలుచేసారు. వారంతాపూర్తిగా కోలుకున్నారు. మొట్టమొదటికేసు గత జులైలోనే వెలుగులోకి వచ్చింది. అన్ని రాష్ట్రాలు కూడా సేకరించిన నమూనాలను ఇన్సాకాగ్ జన్యువిశ్లేషణలకు పంపించాలని ఆదేశించింది. కేంద్రఆరోగ్యశాఖ వివిధ కొవిడ్ ఉపవేరియంట్లపై అధ్యయనం చేసేందుకు ఈ జన్యువిశ్లేషణ కీలకమని వెల్లడించింది. రెండుకేసులు గుజరాత్‌లో గుర్తిస్తే మరో రెండు కేసులు ఒడిశాలో బయటపడినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటికే అమెరికా, బ్రిటన్,

≫7



బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

## 'జై భారత్'తో ముందుకు

### కొత్త యుద్ధానికి సమర శంఖం

అద్భుతమైన భారతావని నిర్మాణం కోసం..

త్వరలో క్రైస్తవ మత పెద్దలతో భేటీ

క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్21:** జై తెలంగాణ నినాదంతో తెలంగాణ సాధించి ఒక అభ్యుదయ పథంలో నిలబెట్టగలిగామో.. జై భారత్ నినాదంతో మనందరం మనందరం పురోగమించి అద్భుతమైన భారతావని నిర్మాణం కోసం క్రిస్మస్ పండుగ సందర్భంలో అంకితమవుదామని బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా సిఎం కెసిఆర్ పాల్గొని ప్రసంగించారు. 20 ఏళ్ల క్రితం అశాంతితో,వలసలతో,ఆత్మహత్యలతో,దిక్కుతోచని స్థితిలో భయంకరమైన వివక్షకు గురవుతూ చిన్నబుచ్చుకున్న తెలంగాణ సమాజాన్ని చూసి ఈ సమాజానికి మేలు జరగాలని జై తెలంగాణ నినాదంతో యుద్ధాని ప్రారంభించామని, చివరికి విజయం సాధించామని తెలిపారు. విజయ పరంపరలో భాగంగా రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో చూస్తున్నామని, ఏడేళ్ల క్రితం తెలంగాణలో తలసరి ఆదాయం రూ.లక్ష ఉండేదని, ఇవాళ... రూ.2.75 లక్షలు ఉందని తెలిపారు. ఒకమంచి కోసం జరిగే ప్రయత్నంలో అందరం భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాధించిన పురోగతి దేశంలోని అన్ని రాష్ట్రాలలో,అన్ని ప్రాంతాల్లో కూడా రావాలని, అందు కోసం మరో కొత్త యుద్ధానికి శంఖం పూరించామన్నారు. తెలంగాణ మాదిరిగా భారతదేశం అన్నిరకాలుగా పురోగమించి... ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా పురోగమించే దిశగా మనకు

≫2



బుధవారం ఖమ్మం బహిరంగ సభలో శంఖాన్ని పూరించిన చంద్రబాబు

## టిడిపికి పూర్వవైభవం

### ఆంధ్ర కంటే తెలంగాణలోనే అభిమానం అధికం

ఖమ్మం బహిరంగ సభలో చంద్రబాబు

**ప్రభాతవార్త, ఖమ్మం:** రాజకీయంగా అధికారం కన్నా ప్రజాభిమానమే ముఖ్యమని తెలంగాణ ప్రజల అభిమానాన్ని చూరగొనడం తనకు ఆనందంగా ఉందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఆంధ్రాలో కన్నా మిన్నగా ఖమ్మంలో ప్రజలు నీరాజనాలు పలకడాన్ని తానెన్నడూ మర్చిపోలేనని తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఏ కార్యకర్తా అధైర్య పడాల్సిన అవసరం లేదని అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీ ఒక బలమైన శక్తిగా అవతరించబోతుందని

≫7

## సెవెన్ హిల్స్ మానిక్‌చంద్ అధినేత అభిషేక్‌కు ఇడి నోటీసులు

### నేడు విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో వ్యాపారికి ఈడీ తాఖీదులు జారీ చేసింది. సెవెన్ హిల్స్ మానిక్‌చంద్ ప్రొడక్ట్స్ అధినేత అభిషేక్‌కు నోటీసులు జారీచేసి గురువారం నాడు ఈడీ కార్యాలయూనికి విచారణకు రావాలని ఆదేశించింది. ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్ట యిన నందకుమార్‌పై అభిషేక్ బంజారాహి ల్స్ పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు చేయిం చడం తెలిసిందే. కాగా ఫాం హౌస్ కుట్ర కేసులో ఫిర్యాదిదారుడుగా వున్న తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డిని ఈడీ అధికారులు రెండు రోజుల పాటు విచారించిన సమయంలో వెలుగు చూసిన వివరాల ఆధారగా అభిషేక్‌కు ఈడీ తాఖీదులు జారీ చేసినట్లు తెలుస్తోంది. గతంలో నందకుమార్, అభిషేక్, రోహిత్‌రెడ్డి సోదరుడు కలిసి ఏడు కోట్ల70లక్షల రూపాయల వివాదాస్పద లావాదేవీలు నిర్వహించినట్లు

≫2



బుధవారం హైదరాబాద్‌లో దిగ్విజయ్‌కి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

## వచ్చిన దిగ్విజయ్

### రాష్ట్ర కాంగ్రెస్ సంక్షోభ నివారణకు ప్రయత్నాలు

రాగానే కోమటిరెడ్డితో తొలి భేటీ

అసంతృప్తులతో నేడు చర్చలు.. ఢిల్లీలోనే రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్21:** తెలంగాణ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్ట వేసేందుకు పార్టీ అధిష్ఠానం చర్యలను ముమ్మరం చేసింది. ట్రబుల్ షూటర్‌గా సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్‌ను రంగంలోకి దింపింది. పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో ఆయన బుధవారం రాత్రి ఆయన ఢిల్లీ నుంచి హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు.ఆయనను ఎయిర్‌పోర్టులో

≫2

నిజం నిప్పులాంటిది చెల్లెమ్మా: రాజగోపాల్‌రెడ్డి

## అన్నా! మాట జారకు

-ఎమ్మెల్సీ కవిత

ఇద్దరి మధ్య ట్విట్టర్ వార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్21:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మధ్య ట్విట్టర్‌లో మాటల యుద్ధం కొనసాగుతోంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) చార్జ్‌షీట్‌లో కవిత పేరును చేర్చింది. చార్జ్‌షీట్‌లో తన పేరు 28 సార్లు చెప్పించినా... 28వేల సార్లు చెప్పించినా అబద్ధం నిజం కాబోదని కవిత వ్యాఖ్యానించారు. ఈ విషయంపై బిజెపి నేత రాజగోపాల్‌రెడ్డి ఆమెను ఉద్దేశించి పరోక్షంగా ట్వీట్ చేశారు. దీనిపై కవిత గట్టిగా

≫7



SHOWROOMS: TELANGANA: KHAMMAM: RENAULT Khammam Mob: +91 8527234093. SATHUPALLY: RENAULT Sathupally Mob: +91 8130499615. KOTHAGUDEM: RENAULT Kothagudem Mob: +91 7428439271. MAHABUBABAD: RENAULT Mahabubabad Mob: +91 9311341235.

# అభిషేక్‌కు ఇడి నోటీసులు

ఈడీ గుర్తించి ఇందులోని నిజా నిజాలను రట్టు చేసేందుకు అభిషేక్‌ను విచారించేందుకు ఆ విభాగం అధికారులు రమ్మనట్లు సమాచారం. అభిషేక్‌కు సంబంధించిన పూర్తి వివరాలను, అతని వ్యాపార లావాదేవీలను ఈడీ అధికారులు సేకరించినట్లుగా తెలుస్తోంది. అభిషేక్‌ను ఒకరోజు మాత్రమే విచారిస్తారా...? లేదా రెండు రోజులు విచారిస్తారా...? అనేది ఇంకా వెల్లడి కాలేదు. కాగా అభిషేక్‌ను విచారించిన తరువాత వెలుగుచూసే వివరాల ఆధారంగా ఈ నెల 27వ తేదీన రోహిత్ రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించే వీలుంది.

# వచ్చిన దిగ్విజయ్

తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ అంజన్‌కుమార్ యాదవ్, మహేశ్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి కార్యదర్శి,ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ప్రోటోకాల్ ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రావ్, సంగిశెట్టి జగదీష్ ఘన స్వాగతం పలికారు. దిగ్విజయ్ సింగ్‌కు శాలువా కప్పి నేతలు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు. ఆయన ఓ ప్రైవేట్ హోటల్‌కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెనువెంటనే దిగ్విజయ్‌సింగ్‌ను కలిశారు. దీంతో ఆయన రాగానే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో తొలిభేటీ జరిపినట్లయింది. రాష్ట్ర పార్టీలో జరుగుతున్న పరిణామాలను ఆయనకు వెంకట్‌రెడ్డి వివరించారు. ఇలా ఉండగా, దిగ్విజయ్ సింగ్ హైదరాబాద్‌లో ఉండగా, టిపిసిసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. గురువారం గాంధీ భవన్‌లో రేవంత్ వర్గంతో దిగ్విజయ్ సింగ్ భేటీ కానున్నారు. పార్టీలోని ముఖ్యనేతలతో ఆయన విడివిడిగా సమావేశం కానున్నారు. కమిటీలోలో చోటు దక్కని నేతలు, పార్టీలో అసంతృప్త నేతలతో వరుస భేటీలు జరుపనున్నారు. మధ్యాహ్నం తర్వాత 3 గంటలకు ఆయన మీడియాతో మాట్లాడనున్నారు. శుక్రవారం కూడా ఆయన హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. కాగా, మంగళవారం మధ్యాహ్నం నుంచే దిగ్విజయ్.... వ్యతిరేక,అనుకూల వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. రాష్ట్ర ఇన్‌చార్జ్‌లుగా ఉన్న ఎఐసిసి కార్యదర్శులు బోసురాజు, నదీం జావిద్,రోహిత్ చౌదరితో ఢిల్లీలో ప్రత్యేక సమావేశమయ్యారు.

# హైదరాబాద్ ఇడి ఆఫీసర్‌గా రోహిత్ ఆనంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్21:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ అదనపు డైరెక్టరేట్‌గా ఉన్న ఐఆర్ఎస్ అధికారి దినేష్ పరుచూరి బదిలీ అయ్యారు. ఆయన తెలంగాణ,ఏపి పరిధితో కూడిన ఈడీ డైరెక్టరేట్ హైదరాబాద్ జోన్‌కు బాధ్యతలు చూసేవారు. ప్రస్తుతం ఆయన స్థానంలో రోహిత్ ఆనంద్ రానున్నారు. కాగా,దినేష్ పరుచూరిని కొచ్చి జోనల్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఆర్ఎస్ 2009 బ్యాచ్ అధికారి ఆయిన దినేష్ పరుచూరి... జులై 31న డిప్యూటేషన్‌పై ఈడీలో చేరారు. గతంలో ఆయన ఏపీ,తెలంగాణ ఆదాయపుపన్ను శాఖ రిజినల్ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. అంతకు ముందు ఏపీ ట్రాన్స్‌కోలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2009 నుంచి ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్‌గా ఆయన 2022 జులై 31న డిప్యూటేషన్ ప్రాతిపదికన అదనపు డైరెక్టర్‌గా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లో చేరారు. ఇప్పుడు కొచ్చికి బదిలీ అయ్యారు.



హర్యానాలో జరిగిన భారత్‌జోడో యాత్రలో రాహుల్‌తో కలిసిన నడిచిన రిటైర్డ్ ఆర్మీ అధికారులు



బుధవారం హైదరాబాద్‌లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రైస్తవ మత పెద్దలతో కలిసి విందు ఆరగిస్తున్న సిఎం కెసిఆర్, స్పీకర్ పోచారం తదితరులు

# ముందుకు

విజయం చేకూరాలని ఈ సందర్భంగా భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జై తెలంగాణ నినాదంతో తెలంగాణ సాధించి ఒక అభ్యుదయ పథంలో నిలబెట్టగలిగామో... జై భారత్ నినాదంతో మనందరం పురోగమించి అద్భుతమైన భారతావని నిర్మాణం కోసం క్రిస్మస్ సందర్భంలో అంకిత మవుదామని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే క్రైస్తవ మత పెద్దలతో రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని సిఎం తెలిపారు. ప్రసంగంలో ప్రారంభంలో సిఎం కెసిఆర్ క్రైస్తవులందరికీ హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేశారు.

మానవుడు పరిణితిని,పరిపక్వతను సాధిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమిస్తున్నప్పటికీ ఇటువంటి విషయాల్లో ఇంకా పురోగమనం చెందాల్సిన అవసరం ఉందని తెలిపారు. దాని కోసం క్రమపద్ధతిలో ఏ మతానికి సంబంధించినటు వంటి మత బోధకులైనా, మత కార్యాలయాలైనా, ఆలయాలైనా చర్చిలైనా,మసీదులైనా,మరొకటైనా...బౌద్ధ జైన మందిరాలైనా హ్యూమన్ ఇంపార్టెన్స్ గురించి,హ్యూమన్ క్వాలిటీస్,ఇంప్రూవ్‌మెంట్ గురించి,కరుణ,దయ వంటి గ్రేస్‌ఫుల్ జీవితం గురించ ఎంత ఎక్కువ ప్రచారం చేస్తే అంత మంచిదని ఈ సందర్భంగా పెద్దలందరికీ మనవి చేస్తున్నానని కెసిఆర్ పేర్కొన్నారు. అటువంటి ప్రపంచం రావాలని క్రీస్తు తర్వాత కూడా ఎందరో మహనీయులు,అనేక మంది స్వేచ్ఛ కోసం స్వాతంత్ర్యం కోసం,ప్రగతి కోసం అందరూ చక్కగా బతికేటటువంటి సమాజం కోసం ప్రయత్నాలు చేశారని కెసిఆర్ గుర్తు చేశారు.

మనిషి తనకు తాను ఏ విధంగా ప్రేమించుకుంటాడో, పొరుగువారిని, ఇతరులను కూడా ప్రేమించడం అలవాటు చేసుకోవాలని చెప్పి ఓ శాంతిదూతగా ప్రపంచానికి సందేశం ఇచ్చినటువంటి మహోన్నత మైనటువంటి దేవుని బిడ్డ జీసస్ క్రీస్తు,క్రీస్తు బోధనలు నిజంగా తూచా తప్పకుండా ఆదరిస్తే ఆ ప్రపంచంలో ఈర్ష్య,అసూయ,ద్వేషం, స్వార్థం,ఇతరుల పట్ల అసహనం అనేవి ఉండనే ఉండవన్నారు.

**ప్రపంచంలో యుద్ధాలే జరగవు**

ఒక మాటలో చెప్పాలంటే ప్రపంచంలో యుద్ధాలే జరగవు, నేరస్తులుగా పరిగణించి జైళ్లలో ఉండే వారి కోసం జైళ్లే అవసరం ఉండవు. నిజంగా వారు చెప్పిన ప్రపంచం, వారు కలలుగన్న ప్రపంచం,క్రీస్తు కాంక్షించిన ప్రపంచం, ఎంత ఉదాత్తమైన,ఔన్నత్యమైనటువంటి,ఎంత గొప్ప మానవ ప్రపంచం. అది సాధించగలిగితే మనిషి దేవుడు అయిపోతాడు. ఆ సందేశం తీసుకునే వారు దేవదూత,దేవుని బిడ్డగా మన మధ్యకి వచ్చి చాలా ప్రయత్నం చేశారు.ఎన్నో హింసలకు, అవమానాలకు, నమ్మిన సొంత వ్యక్తుల చేతిలోనే హత్యకు గురయ్యేటువంటి పరిస్థితులను ఎదుర్కొంటూ కూడా తన చివరి క్షణంలో కూడా తుది శ్వాస విడిచే వరకు విశాలమైనటువంటి ఈ భూమి అంతా వసుదైక కుటుంబంగా, యూనివర్స్ ఒక ఫ్యామిలీగా ఉండాలని ఆకాంక్షించిన మహోన్నతుడు క్రీస్తు అని చెప్పారు. అలాంటి అనేక మంది పెద్దలు,శాంతిదూతలు,దైవ దూతలు మన మధ్యకు వచ్చి చెప్పారన్నారు.

**క్రీస్తు మార్గంలో పయనించడానికి ప్రయత్నిద్దాం**

ఈ పవిత్రమైన క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసంలో మనందరం కూడా అటువంటి భావాలు అలవాటు చేసుకోవడానికి,ఆచరించడానికి ఆయన మార్గంలో పయనించడానికి ప్రయత్నిద్దామని, ఆ ప్రయత్నంలో మనం విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా క్రీస్తు భగవానుడిని ప్రార్థిస్తున్నాను, మన అందరికీ కూడా శుభం కలగాలని కోరుకుంటున్నాను. కార్డినల్ పూల ఆంథోని బిషప్ స్థాయి నుంచి పైకి ఎదిగి పోప్‌ను ఎలెక్ట్ చేసే కార్డినల్స్‌లో భాగస్వామి కావడం మన తెలంగాణ రాష్ట్రానికి, మన దేశానికి గర్వకారణమని తెలిపారు. గత ఏడాది ఇక్కడ తాను పార్టిసిపేట్ చేసినప్పుడు ఆయన బిషప్‌గా ఉండేవారని, ఇప్పుడు ప్రపంచంలోనే ఉన్నతమైన స్థాయికి ఎదగడం అందరికీ గర్వకారణమన్నారు.

ఈ వేడుకల్లో సిఎం కెసిఆర్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్,కొప్పుల ఈశ్వర్, మల్లారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ప్రభుత్వ సలహాదారు ఎ.కె.ఖాన్, పలువురు ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, సిఎంవో అధికారులు, మైనారిటీ శాఖ అధికారులు, క్రైస్తవ మత సంఘాల పెద్దలు,బిషప్పులు పాల్గొన్నారు.

**అనాథ పిల్లలకు బహుమతులు అందజేత**

వేడుకల్లో పాల్గొనేందుకు స్టేడియం చేరుకున్న సిఎం కెసిఆర్ తొలుత అనాథ పిల్లల వద్దకు వెళ్లారు. వారికి క్రిస్టమస్ బహుమతులను అందించి వారిని అప్యాయంగా పలకరించి, వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేదికపైన ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీని వెలిగించారు. క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యాక్రమంలో పాల్గొన్నారు.

క్రిస్టియన్ మత పెద్దలను ఘనంగా సన్మానించారు. మత పెద్దలు కలిసి సిఎం కెసిఆర్‌కు జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందులో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**22-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల చతుర్దశి సా.06-08; జ్యేష్ఠ తె.04-13

వర్జ్యం ఉ.10-43 ల 12-14

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** నూతన వాహన యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ప్రయాణ సూచన. వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.కళాకారులకు సన్మాన యోగం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి వస్తుంది.

**తుల:** ఆరోగ్యం కుదుట పడుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**ధనుస్సు:** వృధా ఖర్చులుంటాయి. శత్రువులు మిత్రులవుతారు. కళాకారులకు ప్రోత్సాహం.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు పోటీ.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో కరోనా తాజాకేసులు 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్21:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,253 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4367 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,17, 273 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,108 మంది కోలుకోగా (99.51శాతం) బుధవారం ఆరుగురు కోలుకున్నారు.మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య34కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఐదుగురికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# ఇడి, సిబిఐ కేసులు డైలీ సీరియల్ లాంటివి

## ప్రగతిభవన్‌కు వెళ్లి సిఎం కెసిఆర్‌తో కవిత భేటీ

**నేడు నిజామాబాద్‌లో మీడియాతో స్పందించే అవకాశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్21:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో బుధవారం ప్రగతి భవన్‌లో ఎమ్మెల్సీ కవిత భేటీ అయ్యారు. లిక్కర్ కేసులో ఈడీ చార్జిషీట్,అలాగే ఇటీవలి పరిణామాలు,సిబిఐ దర్యాప్తు విషయాలపై లీగల్ఎక్స్‌పర్ట్స్‌తో చర్చించినట్లు తెలిసింది. లిక్కర్‌స్కామ్‌లో ఈడీ రెండో చార్జ్‌షీట్‌లో కవిత పేరును ప్రస్తావించిన విషయం తెలిసిందే. సమీర్ మహేంద్రపైన ఈడీ దాఖలు చేసిన ఈ చార్జిషీట్‌లో సంచలన విషయాలు పేర్కొంది. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఎపీకి చెందిన వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్లను ఈ చార్జిషీట్‌లో ఈడీ పేర్కొంది. సమీర్ కంపెనీలో కవితకు వాటాలు ఉన్నట్లు కూడా ఈడీ వెల్లడించింది. ఈ క్రమంలోనే సిఎంకెసిఆర్‌తో కవిత భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గతంలో నోటీసులు అందుకున్న సమయంలోనూ కవిత సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన విషయం విదితమే. గురువారం నిజామబాద్ వెళ్లనున్న కవిత అక్కడ వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం తాజా పరిణామాలపై మీడియాతో స్పందిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, ఈడీ,సిబిఐ కేసులు డైలీ సీరియల్ లాంటివని తన నివాసం నుంచి ప్రగతి భవన్‌కు బయల్దేరిన సమయంలో కవిత వ్యాఖ్యానించారు.



బుధవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌లో భేటీ అయిన గుజరాత్ సిఎం భూపేందర్‌పటేల్

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి

# మృత్యువుతో పోరాడి మృతి



## జనవరిలో పెళ్లి.. ఇంతలోనే విషాదం

## పెళ్లి పత్రికలు పంచుతుండగా గుండెపోటు

## అతడి కళ్లు దానం చేసిన కుటుంబం

## నేడు పోరుమంచాలలో అంత్యక్రియలు

**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** మరోనెలరోజుల్లో పెళ్ళిపీట లెక్కాల్సిన యువకుడు ఏవి చంద్రమౌళిరెడ్డి(28) అనే శివ తీవ్ర గుండెపోటుకు గురై మూడురోజులు అత్యంత విషమ పరిస్థితుల్లో మృత్యువుతోపోరాడి చివరకు బుధవారం ఉదయంతుదిశ్వాస విడిచాడు. గత మూడురోజులుగా చెన్నై కావేరి ఆస్పత్రిలో అత్యవసర విభాగంలో వైద్యనిపుణులు అతనిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించి, మెరుగైన వైద్యచికిత్సలందించినా, ఎక్మో వైద్యచికిత్స చేసినా ఫలితం లేకపోయింది. అత్యంత నిపుణులైన వైద్యులు అన్ని రకాల వైద్యచికిత్సలు చేసినా బుధవారం ఉదయంతుదిశ్వాస విడవటంతో ధర్మారెడ్డి కుటుంబం తల్లడిల్లిపోయింది. గత మూడురోజులుగా కుమారుడి పరిస్థితిపై తీవ్ర మనోవేదనతో బాధపడుతూ మంచినీళ్లు తీసుకోలేని ఆ కుటంబంలో చివరకుకన్నీళ్ళే మిగిలాయి. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డికి చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో 2023 జనవరి 26న తిరుమలలో వివాహం జరగాల్సి ఉంది. అయితే ఈ ఏర్పాట్లలో ఉండగానేగత ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుకు గురైన విషయం విదతమే. టిటిడి ఉద్యోగులు, అభిమానులు ఆతని ఆరోగ్యం కుదుటపడాలని పూజలు కూడా చేశారు. తమిళనాడు చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో మూడునెలల క్రిందట వివాహ నిశ్చయమైన విషయం విదితమే.అయితే విధి వక్రించడంతో గుండెపోటు కారణంగా యువకుడు అందరినీ వదలివెళ్లడంతో టిటిడి వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. బుధవారం మధ్యాహ్నం కర్నూలు జిల్లా నందికొట్కూరు సమీపంలోని పాలమంచాల గ్రామానికి భౌతికకాయం తరలించారు. గురువారం(నేడు) అంత్యక్రియలు జరగనున్నాయి.

**చురుగ్గా ఉండే కుమారుడు కళ్ళెదుటే...**

చిన్నప్పటి నుంచి చలాకీగా ,చురుగ్గా ఉండే పెళ్ళీడుకువచ్చిన కుమారుడు పెళ్ళిపత్రికలు పంచుతూ గత ఆదివారం తీవ్ర గుండెపోటుకు గురవడం, బుధవారం ఉదయం ప్రాణాలు కోల్పోవడం ఆ తల్లిదండ్రుల హృదయాలను కన్నీరు దహించివేస్తున్నాయి. చంద్రమౌళి ముంబైలో సివిల్స్‌కు సిద్ధమవుతున్నాడు.బుధవారం ఉదయం భౌతిక కాయాన్ని కర్నూలు జిల్లా పాలమంచాలకు తరలించడంతో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోర్డు సభ్యులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధర్మారెడ్డి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని దేవుడిని ప్రార్థించారు. కుమారుడ్ని ఉన్నతస్థాయిలో చూడాలని కలలుగన్న ఆ తల్లిదండ్రులకు చివరకు విషాదం మిగిలింది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మృతి చెందడంతో రెండు కుటుంబాలు జీర్ణించుకోలేని విషాదంలో మునిగిపోయాయి. టిటిడి అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కర్నూలుకు తరలి వెళ్ళారు.

**సిఎం జగన్ సంతాపం**

చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురై ప్రాణాలువిడిచిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి మృతితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇఒ ధర్మారెడ్డి కుటుంబానికి దేవుడు మనోస్థైర్యాన్ని ఇవ్వాలని, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 485793
2nd Prize Rs.7000/- 95273
3rd Prize Rs.3500/-
11616 11738 22141 35680 47313
68444 75839 84253 91014 99651
4th Prize Rs.200/-
0403 2080 2684 4017 4257 4715 5350
7281 8191 9550
5th Prize Rs.100/-
0323 1226 2115 2288 2720 4554 5401
6515 6757 9698
6th Prize Rs.50/-
0053 0681 2422 3761 5804 7021 8863
0199 0712 2451 4492 5813 7235 8870
0224 1170 2536 4662 5834 7256 8904
0233 1237 2556 4712 5924 7282 8908
0421 1368 2706 4737 5960 7638 8936
0450 1417 2934 5002 6037 7875 9256
0452 1605 2935 5009 6038 7888 9281
0470 1670 2973 5158 6056 8026 9467
0475 1701 2975 5475 6149 8051 9610
0518 1706 3005 5515 6433 8102 9832
0576 1931 3153 5612 6458 8267
0594 1959 3296 5614 6507 8324
0623 2118 3486 5631 6634 8446
0634 2146 3516 5690 6661 8506
0675 2304 3561 5711 6713 8509

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 157268
2nd Prize Rs.7000/- 94704
3rd Prize Rs.3500/-
00930 03562 28335 39854 60505
62408 79689 80663 84540 87814
4th Prize Rs.200/-
1987 2193 3020 3972 4826 7033 7874
8418 8705 9970
5th Prize Rs.100/-
0408 1577 1867 2032 2047 4047 4568
6733 6749 9997
6th Prize Rs.50/-
0100 1301 2933 4721 6959 7903 9503
0103 1327 3016 4746 7054 7973 9505
0123 1552 3240 4969 7145 8226 9519
0183 1689 3378 5063 7231 8469 9531
0216 1745 3506 5232 7240 8589 9772
0228 1874 3722 5313 7357 8606 9777
0245 2003 3849 5925 7398 8647 9785
0556 2078 3956 6089 7638 8723 9818
0716 2181 4072 6174 7658 8772 9878
0824 2238 4195 6216 7664 8881 9980
0849 2423 4214 6470 7685 8915
0871 2667 4345 6627 7752 9031
1103 2835 4437 6765 7757 9179
1278 2854 4587 6836 7799 9285
1292 2932 4687 6887 7831 9295

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 325537
2nd Prize Rs.7000/- 77772
3rd Prize Rs.3500/-
01631 06727 13521 21523 45191
52057 52812 69463 85764 95345
4th Prize Rs.200/-
1263 2517 3007 3473 3506 3710 3751
6765 9198 9241
5th Prize Rs.100/-
0023 0634 2200 3135 5447 6684 7577
7623 8411 9984
6th Prize Rs.50/-
0081 1174 2538 4528 5807 7605 9022
0143 1224 2604 4531 6232 7666 9089
0149 1229 2731 4567 6276 7811 9174
0190 1421 3001 4580 6457 7824 9288
0203 1715 3029 4719 6681 7989 9300
0315 1771 3041 4759 6810 8096 9430
0450 1783 3191 4772 6900 8240 9431
0514 1943 3329 4888 7001 8475 9492
0592 1994 3360 5002 7094 8579 9622
0660 2019 3758 5128 7214 8587 9970
0764 2082 3793 5396 7221 8603
0834 2105 3922 5472 7259 8737
0916 2301 4115 5569 7334 8745
0937 2397 4123 5621 7481 8814
0961 2401 4184 5745 7589 8854

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 858692
2nd Prize Rs.7000/- 53262
3rd Prize Rs.3500/-
06432 11233 32039 32098 39500
42738 56023 80844 91393 99176
4th Prize Rs.200/-
0294 2410 4191 4432 5393 5772 6837
6961 8832 9826
5th Prize Rs.100/-
0031 0255 0533 1070 1343 4833 5987
8506 9547 9922
6th Prize Rs.50/-
0046 1853 3534 4616 6497 8032 9331
0185 1876 3770 4640 6638 8052 9348
0372 1913 3774 4697 6668 8056 9526
0415 2210 3798 4800 6876 8099 9535
0534 2219 3806 5058 6891 8130 9608
0655 2310 3853 5127 6892 8131 9728
0779 2373 3876 5363 6900 8299 9794
1067 2687 3923 5580 7068 8308 9866
1085 2760 3940 5764 7267 8453 9901
1093 2778 4099 5779 7393 8681 9921
1414 2858 4197 5919 7479 8697
1415 2918 4199 6220 7588 8751
1510 3003 4218 6272 7621 8920
1576 3140 4315 6392 7800 9262
1591 3247 4531 6478 7817 9315

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 478635
2nd Prize Rs.7000/- 16048
3rd Prize Rs.3500/-
42558 54017 56821 62347 67870
74782 81838 83377 84342 99888
4th Prize Rs.200/-
0723 1264 2082 3854 4106 4276 5824
5862 6017 9940
5th Prize Rs.100/-
0214 0673 0919 1554 3289 4398 6903
7663 9373 9579
6th Prize Rs.50/-
0181 1704 2756 3901 5728 6904 8955
0182 1745 2925 4163 5742 6921 9285
0411 1761 2988 4232 5835 7233 9291
0450 1783 3053 4343 5865 7465 9378
0453 1802 3084 4943 5927 7611 9458
0505 2004 3102 4960 6088 8031 9520
0568 2145 3116 5217 6190 8060 9541
0684 2263 3121 5219 6279 8180 9709
0793 2282 3214 5328 6419 8324 9772
0800 2295 3333 5446 6644 8519 9948
1106 2342 3448 5512 6655 8616
1112 2362 3511 5589 6677 8759
1350 2373 3560 5625 6681 8808
1489 2546 3808 5668 6708 8934
1655 2660 3871 5710 6814 8954

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 572489
2nd Prize Rs.7000/- 66219
3rd Prize Rs.3500/-
02858 04714 29327 30918 31396
47183 73359 74876 98226 98402
4th Prize Rs.200/-
0234 1526 1725 2007 2226 5419 5648
5770 7565 8341
5th Prize Rs.100/-
0464 1366 3237 3880 4326 6799 6867
7270 8980 9486
6th Prize Rs.50/-
0040 1002 2320 3850 5400 7675 9297
0194 1144 2402 4142 5530 7732 9302
0233 1145 2606 4204 5667 7865 9358
0311 1251 2702 4297 5808 8044 9449
0313 1261 2714 4523 6053 8147 9503
0342 1315 2799 4656 6127 8152 9624
0382 1565 2832 4658 6514 8204 9700
0424 1636 2839 4703 6624 8350 9730
0448 1739 3010 4811 6827 8570 9745
0462 1856 3049 4833 6933 8648 9847
0539 1857 3302 4937 7087 8894
0581 1928 3534 4997 7099 9164
0661 1945 3699 5183 7327 9202
0776 1981 3752 5201 7548 9220
0940 2318 3754 5382 7631 9241

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 176540
2nd Prize Rs.7000/- 89989
3rd Prize Rs.3500/-
19098 21611 27854 33272 38114
51074 51183 60987 81329 85658
4th Prize Rs.200/-
1135 1672 1738 2242 2400 2723 4139
5747 7530 7964
5th Prize Rs.100/-
1509 3046 3702 3794 5019 5562 5583
6855 6927 8602
6th Prize Rs.50/-
0086 1545 2836 4878 6243 7762 8947
0375 1586 3223 5048 6346 7801 9015
0421 1587 3362 5066 6513 7833 9256
0442 1682 3390 5149 6548 7997 9384
0512 2052 3525 5417 6686 8158 9531
0682 2076 3569 5440 6717 8179 9532
0703 2130 3586 5830 6897 8302 9682
0737 2160 3719 5888 6941 8316 9779
1001 2413 3721 5897 7048 8415 9806
1230 2441 3930 5929 7384 8498 9992
1232 2480 3988 6077 7428 8553
1299 2599 4079 6091 7547 8705
1330 2707 4259 6137 7714 8815
1376 2727 4454 6188 7729 8831
1469 2829 4797 6207 7745 8877

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 457841
2nd Prize Rs.7000/- 31199
3rd Prize Rs.3500/-
09437 12193 13298 23058 72528
74443 81800 81834 92411 94008
4th Prize Rs.200/-
0293 0649 2987 3110 5054 5188 5380
8417 9196 9367
5th Prize Rs.100/-
2612 3758 3977 4477 4529 5484 6273
7043 8534 8562
6th Prize Rs.50/-
0026 2065 3499 4980 6498 8424 9586
0083 2068 3568 5038 6522 8620 9611
0314 2302 3615 5088 6580 8643 9642
0355 2307 3632 5098 6772 8679 9683
0421 2345 3673 5119 6801 8691 9725
0557 2385 3726 5408 6810 8697 9791
0576 2401 3835 5428 6904 8806 9921
0806 2482 4050 5517 7011 8825 9948
0829 2633 4319 5670 7051 8826 9965
1081 2693 4360 5852 7092 8932 9999
1143 2786 4396 5871 7967 8977
1257 3178 4437 6123 8050 9135
1856 3184 4817 6184 8240 9187
1885 3388 4886 6264 8249 9211
1904 3475 4973 6396 8378 9344

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 738929
2nd Prize Rs.7000/- 26406
3rd Prize Rs.3500/-
12070 31363 46094 46405 53281
57189 89636 90468 95279 96306
4th Prize Rs.200/-
0922 1858 2951 3197 4534 4650 5098
5303 6656 8326
5th Prize Rs.100/-
0986 1431 3364 4007 4076 4160 5479
6917 7700 7701
6th Prize Rs.50/-
0094 1936 3231 4420 5546 7765 9256
0122 1945 3247 4447 5920 7981 9310
0143 1953 3268 4518 6172 8059 9327
0184 2053 3309 4543 6248 8085 9475
0259 2124 3553 4612 6778 8276 9544
0367 2188 3557 4703 6872 8290 9545
0433 2326 3637 4908 7097 8396 9606
0894 2367 3640 5112 7201 8413 9654
0901 2455 3754 5123 7389 8504 9742
0995 2536 3785 5136 7404 8575 9788
1064 2627 3831 5262 7411 8912
1139 2877 3877 5452 7474 8950
1269 3011 3948 5473 7561 9009
1357 3137 4074 5478 7682 9024
1865 3187 4144 5507 7750 9051

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 637238
2nd Prize Rs.7000/- 47329
3rd Prize Rs.3500/-
27307 30053 42745 44127 52600
70497 73718 80930 85583 99764
4th Prize Rs.200/-
0555 2524 4264 4879 5107 6309 6354
8085 8412 9158
5th Prize Rs.100/-
2121 4094 4227 5302 5309 5963 7019
7377 8718 9960
6th Prize Rs.50/-
0048 1072 3078 4707 6455 7919 8907
0145 1077 3079 4714 6477 8070 9034
0208 1203 3090 4759 6636 8157 9333
0228 1506 3452 4958 6687 8167 9460
0249 1654 3489 5041 6898 8269 9546
0316 1778 3578 5059 6933 8308 9583
0321 1859 3598 5448 7103 8321 9585
0393 1913 3622 5631 7240 8339 9857
0422 2000 4041 5677 7268 8346 9867
0460 2008 4074 5901 7435 8439 9895
0537 2046 4413 5917 7626 8462
0602 2293 4485 5980 7684 8548
0720 2313 4493 6349 7692 8584
0725 2427 4568 6373 7837 8750
0997 3006 4624 6448 7859 8772

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 386325
2nd Prize Rs.7000/- 97935
3rd Prize Rs.3500/-
18240 18718 29100 31231 31716
42206 53448 64330 75543 86621
4th Prize Rs.200/-
0047 0262 1965 2440 3107 5613 5990
7492 7927 9655
5th Prize Rs.100/-
0009 0044 1096 2500 6106 6356 6536
8521 8613 9137
6th Prize Rs.50/-
0344 1338 3317 4396 6187 8289 9093
0360 1720 3478 4398 6213 8339 9124
0384 2026 3511 4433 6249 8340 9128
0427 2083 3541 4819 6444 8373 9378
0456 2160 3587 5035 6475 8380 9543
0476 2535 3640 5095 6488 8572 9747
0614 2540 3688 5252 6689 8757 9748
0686 2543 3729 5261 6710 8775 9780
0782 2588 3861 5283 6821 8781 9865
0821 2769 3893 5522 7124 8785 9910
0832 2874 4117 5605 7343 8880
0960 2995 4131 5792 7630 8910
0969 3124 4179 5811 7676 8973
0970 3198 4246 5836 7801 9017
1101 3289 4262 6090 8196 9047


DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 574909
2nd Prize Rs.7000/- 63785
3rd Prize Rs.3500/-
17783 28328 28918 39523 41591
52884 63504 74236 85531 96327
4th Prize Rs.200/-
0716 1339 1977 2443 3476 5065 5123
7797 9018 9511
5th Prize Rs.100/-
1125 1655 1915 3388 3706 4400 4757
5295 6787 8998
6th Prize Rs.50/-
0070 1599 2917 4453 6554 8173 9148
0096 1630 2918 4475 6686 8267 9190
0135 1662 2986 4511 6757 8295 9490
0136 1869 3020 4893 6849 8394 9492
0156 2060 3043 5308 7045 8419 9656
0163 2095 3095 5367 7165 8528 9737
0316 2275 3216 5547 7275 8533 9741
0482 2425 3526 5584 7401 8572 9883
0544 2518 3682 5603 7455 8624 9905
0670 2547 4067 5686 7513 8769 9919
0912 2674 4069 5823 7756 8887
0942 2706 4169 5918 7802 8991
1005 2760 4386 5968 7832 9001
1179 2791 4434 5981 8017 9002
1206 2878 4451 6369 8080 9147

## చైనా సహా పలు దేశాల్లో కరోనా నాలుగవ దశ విజృంభిస్తున్న వేళ

# అప్రమత్తం అవసరమంటున్న నిపుణులు

### మాస్కుల వాడకంపై కేంద్రం ఆదేశాలు కచ్చితంగా అమలు కావాల్సిందేనని వెల్లడి

### ఏదైనా తేడా వస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరిక



**హైదరాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** పొరుగు దేశం చైనా సహా ఇంకొన్ని దేశాలలో కరోనా నాలుగవ దశ విజృంభిస్తున్న వేళ రాష్ట్రంలో జనం గుమికూడే ప్రాంతాలలో సామాజిక దూరం పాటించడంతో పాటు మాస్కుల వాడకం తప్పనిసరి చేస్తూ కేంద్రం జారీ చేసిన ఆదేశాలను అందరు కచ్చితంగా పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో 2020, 2021లో కరోనా వల్ల తలెత్తిన ఇబ్బందుల దృష్ట్యా ఈ విషయంలో సర్కారీ విభాగాలు మరింత చొరవ తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ఈ విషయంలో ఏమాత్రం ఏమరపాటుగా వున్నా చైనా తరహాలో భారీ మూల్యం చెల్లించాల్సి వుంటుందని వారు హెచ్చరిస్తున్నారు. సరిహద్దుల వద్ద నిఘా వుంచడంతో కరోనా కేసులు వెలుగు చూసే ప్రాంతాల నుంచి వచ్చే వారి విషయంలో ఆంక్షలు విధించాలని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల సూచనలు ఎలావున్నా ఆయా ప్రాంతాల ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ప్రపంచ వ్యాప్తంగా 2020, 2021 సంవత్సరాలలో వెలుగు చూసిన కరోనా మహమ్మారి అనేక దేశాలను గడగడలాడించి లక్షలాది మందిని బలిగొనడం తెలిసిందే. భారత్‌లోనూ దీని ప్రభావం భారీగా వుండడం విదితమే. అప్పట్లో భారత్‌లో కరోనా వ్యాప్తికి కరోనా కేసులు ఎక్కువగా నమోదైన యూరప్, తూర్పు ఆసియా దేశాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు దేశంలోకి ఎలాంటి పరీక్షలు చేయించుకోకుండానే రావడం ఒక కారణం కాగా జనం ఎక్కువగా గుమికూడే రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, పార్కులు తదితర ప్రాంతాలలో ప్రజలు సామాజిక దూరం పాటించక పోవడం, మాస్కులు ధరించక పోవడం, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం వంటివి మరో కారణంగా చెప్పాలి. ఈ విషయంలో అలస్యంగా మేల్కొన్న కేంద్రం మొదట విదేశాలకు విమాన సర్వీసులను నిలిపి వేసి జనం గుమికూడే ప్రాంతాలలో కరోనా నివా రణ ప్రమాణాలను మెరుగు పరిచింది. అయినప్పటికీ కరోనా తగ్గక పోవడంతో మొదటిసారి మూడు నెలలు, రెండవసారి ఒక నెలకు పైగా లాక్ డౌన్ విధించాల్సి వచ్చి ంది. దీని తరువాత కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చింది.

ఇక ప్రస్తుత విషయానికి వస్తే భారత్‌లో కరోనా పెద్దగా లేదనే చెప్పాలి. కరోనా కేసుల సంఖ్య దేశ వ్యాప్తంగా నిత్యం వందలోపే వుండడం శుభపరిణామం. అయితే ఇదే పరిస్థితులు రాబోయే రోజుల్లో వుంటాయని చెప్పలేమని నిపుణులు అంటున్నారు. కరోనా కట్టడికి చైనాలో కఠిన ఆంక్షలు అమలు చేసినంత వరకు అక్కడ అంతా సాఫీగానే సాగినా ఆంక్షలు సడలించిన తరువాత కేసుల సంఖ్య వేలల్లో వెలుగు చూడడం ఒక ఎత్తయితే మరణాల సం ఖ్య అనూహ్యంగా వందల్లో వుండడం ఆందోళన కలిగిస్తున్న పరిణామం. కరోనా మొదట వెలుగు చూసింది చైనాలోనే కావడం గమనార్హం. ఆ తరువాత ఆసియా దేశా లకు వ్యాపించి, తరువాత ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు విస్తరించడం తెలిసిందే. ఇప్పుడు చైనాలో మొదటి దశలో వచ్చిన కేసుల తరహాలోనే భారీగా కేసులు వెలుగు చూ డసాగాయి. చైనాలో వెలుగు చూస్తున్న కేసులు భారత్‌కు ఒక హెచ్చరికలా నిపుణులు చెబుతున్నారు. దీంతో కేంద్రం ఈ విషయమై అత్యవసరంగా సమావేశమై కరోనా నివారణ చర్యలకు దిగింది. దేశవ్యాప్తంగా జనం గుమికూడే చోట మాస్కుల వాడకం తప్పనిసరి చేసింది. ఇదే సమయంలో సామాజిక దూరం పాటించాలని ప్రజలను కోరింది. ఇక భారత్‌లో మొదటి, రెండవ దశల కేసులు ఎక్కువగా మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఏపి, కర్నాటకలో ఎక్కువగా వెలుగు చూశాయి.

ఇందులో మహారాష్ట్ర, కర్నాటక, ఏపి, తెలంగాణకు పొరుగు రాష్ట్రాలు కావడం గమనార్హం. గతంలో మహారాష్ట్ర, కర్నాటకలో కేసుల సంఖ్య పెరిగిన తరువాత రాష్ట్రంలో ఒక్కసా రిగా కేసులు పెర గడం గమనార్హం. ఈ విషయంలో అప్పట్లో సర్కారీ విభాగాలు ఆలస్యంగా మేల్కొన్నాయని చెప్పాలి. అప్పటి ఘటనలను దృష్టిలో వుంచుకుని తాజా గా చైనాలో వెలుగు చూస్తున్న కొత్త కేసుల దృష్ట్యా సర్కారీ విభాగాలు కచ్చితంగా ముందస్తు చర్యలకు దిగాల్సిన అవసరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**కరోనా వ్యాప్తికి అవకాశాలున్న ప్రాంతాలలో జాగ్రత్తలు తప్పనిసరి చేయాలి:** కరోనా వ్యాపించేందుకు ఎక్కువ అవకాశాలున్న ప్రాంతాల విషయానికి వస్తే బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, పార్కులు, పరేడ్ గ్రౌండ్స్ సహా అన్ని క్రీడా మైదానాలు, వివాహ వేడుకలు జరిగే ప్రాంతాలలో మాస్కులవాడకం, శానిటైజర్లవాడకంతప్పనిసరి చేయాలి. దీని తరువాత హోటళ్ళు, ఫంక్షన్ హాళ్ళు, మద్యం దుకాణాల వద్దనే వున్న పర్మిట్ రూంలతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు, ఇక్కడ నిత్యం లక్షల సంఖ్యలో మందుబాబులు వస్తుంటారు.

అయితే ఈ నేపథ్యంలో పర్మిట్ రూంలు, బార్ అండ్ రెస్టారెంట్ల వద్ద జాగ్రత్తలు చేపట్టాలి. ఇక్కడ మాస్కుల వాడకంతో పాటు శానిటైజర్ల వాడకం తప్పనిసరి చేయాలి.ఇదే సమయంలో భౌతిక దూరం వుండేలా చూడాలి.గతంలో చాలామంది కరోనా వున్నవిషయం దాచిపెట్టి మరీబహిరంగప్రదేశాలలో తిరిగి ఇతరులకు ఆరోగ్యాన్ని అంటించిన ఉదంతాలు వున్నాయి.

దీంతో పాటు ఇరానీ హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు, రోడ్డుమీద వున్న ఫాస్ట్‌ఫుడ్ క్యాంటీన్లు కరోనా వ్యాప్తికి మూలంగా మారే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు అంటున్నారు. 2020, 2021 సంవత్సరాల లో జాగ్రత్తలు పాటించక పోవడం వల్లే భారీగా కేసులు వెలుగు చూశాయని వారంటున్నారు.

చైనాలో తాజాగా వెలుగు చూస్తున్న కొత్త కేసుల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా వుండకుంటే భారీ మూల్యం చెల్లించాల్సి వుంటుందని వారు హెచ్చరించసాగారు. ఈ విషయంలో సర్కారీ విభాగాలు జాగ్రత్తగా వుండాలని నిపుణులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేయాలి

### పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ పిలుపు

**హైదరాబాద్ (స్టాఫ్‌బాట్), డిసెంబర్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీని విస్తరించడానికి, బలోపేతం చేయడానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ పిలుపునిచ్చారు. అవినీతి ద్రవ్యోల్బణం, నిరుద్యోగం అంతం చేసి రాజ్యాంగాన్ని, దేశాన్ని చేదు నుంచి రక్షించడానికి ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యంగా పనిచే స్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి బుధవారం విచ్చేసిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌ను పార్టీ తెలంగాణ రాష్ట్రకోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసిన



పంజాబ్ సిఎం భగవంత్‌మాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు. చిత్రంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ తదితరులు

సందర్భంగా మాట్లాడారు. పంజాబ్‌లో నిజాయితీతో కూడిన రాజకీయాలకు ఆదరణ లభించడంతోపాటు బిజెపి అనుసరిస్తున్న విధానాలను ఆరోపించారు. ప్రజలకు కనీస అవసరాలైన విద్యుత్, విద్య, వైద్యం సదుపాయాలను ఆప్‌పాలిత రాష్ట్రాలలో ఉచితంగా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ విషయాలను తెలంగాణ ప్రజలకు తెలియజేసి వారికి ఆప్‌పై అవగాహన కల్పించాలని కోరారు.దేశంలో వివిధ రాష్ట్రాల్లో అట్టడుగు స్థాయిలో ఆప్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నదని భగవంత్‌మాన్ తెలిపారు. ఆయన్ని కలిసిన వారిలో ఆప్ నాయకులు మజీద్, టి.రాకేష్‌సింగ్, ముతయాబ్, అక్రమ్, హమీద్, స్యయద్ మోమిన్, సుల్తాన్, సయ్యద్ ఖాసీం, ఎండి ముస్తాఫా, షాబాజ్ అహ్మద్, అబ్దుల్ రహిం తదితరులు ఉన్నారు.

## శబరిమలైలో మరింతగా పెరిగిన భక్తుల రద్దీ

### నిమిషానికి 60 మంది సన్నిధానంలోకి ప్రవేశం

### 24మంది మృతుల్లో గుండెపోటుతో 23మంది మరణం

**తిరువనంతపురం, డిసెంబరు 21:** శబరిమలలో అయ్యప్పభక్తుల రద్దీ మరింతగాపెరిగింది ఓ పక్క కరోనా భయం వెంటాడుతున్నప్పటికీ కేరళకు వచ్చే శబరిమల భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. గతంలో ఎన్నడూలేనట్లుగా ఈ ఏడాది మరింతగా రద్దీపెరిగింది. శబరిగిరులు భక్తులతో నిండిపోయాయి. దర్శనానికి పదిగంటలకుపైగా సమయం పడుతోంది. వర్చువల్‌క్యూలో రోజుకు 80వేల మందికి టికెట్లు ఇస్తున్నారు. ట్రావన్కూరు దేవస్థానం, కేరళ ప్రభుత్వాలకు హైకోర్టు ఈసందర్భంగా స్పష్టమైన సూచనలుచేసింది. సన్నిధానంలో అయ్యప్ప భక్తులకు ఎలాంటి ఇక్కట్లు లేకుండా చూడాలని హైకోర్టు ఆదేశించింది. భక్తుల రద్దీనియంత్రణకు చేపట్టిన చర్యలపై విచారణచేపట్టిన జస్టిస్ అనిల్ కె నరేంద్ర, జస్టిస్ పిజి అజిత్‌కుమార్‌ల ద్విసభ్య ధర్మాసనం ఈమేర ఆదేశాలు జారీచేసారు. సన్నిధానంలో భక్తులందరికీ సౌకర్యంగా ఉండేలా చూసేందుకు శబరిమల వద్ద రద్దీ నిర్వహణను సముచితమైనరీతిలో క్రమబద్ధీకరించాలని పోలీస్ చీఫ్ కోఆర్డి






నేటర్‌తోపాటు పంపా, సన్నిధానంలోని ప్రత్యేక పోలీస్ అధికారులను ఆదేశించడం సముచితమని భావిస్తున్నట్లు హైకోర్టు వ్యాఖ్యానించింది. గడచిన రెండు రోజుల్లో వరుసగా 90వేలుమంది చొప్పున భక్తులు టికెట్లు బుక్‌చేసుకున్నట్లు దేవస్థానం కోర్టుకు వివరించింది.

నిలక్కల్ వద్ద పార్కింగ్ ఏర్పాటుచేసామని, పంబబోర్డింగ్‌పాయింట్‌వద్ద రద్దీనియంత్రణకు తగినన్ని బస్సులు వీలనైం తమంది సిబ్బందిని కెస్సార్టీసీ నియమించాలని హైకోర్టు ఆదేశించింది. నిమి షానికి 60మంది భక్తులను పదునెట్టాంబడి మీదుగా సన్నిధానంలోకి ప్రవేశిస్తు న్నారు. మరోవైపు మండలపూజ, సీజన్‌మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ శబరిమలలో మొత్తం 24 మందిప్రాణాలు కోల్పోగా వారిలో గుండెపోటుతో 23 మంది మృతిచెందారు.

పంబనుంచి సన్నిధానానికి వెళ్లేమార్గంలో నిటారుగా ఉన్ననీలిమల అపాచిమేడువద్ద ఎక్కువమంది భక్తులు అనారోగ్యానికి గురువుతు న్నారు. గుండె సంబంధిత సమస్యలతో 106 మంది భక్తులు ఆసుపత్రుల్లో చేరారు.వీరందరికి కొవిడ్‌అనంతర సమస్యలేకారణమని వైద్యులు చెపుతున్నారు.

## ఖాట్మండు జైలునుంచి అంతర్జాతీయ నేరగాడు ఛార్లెస్‌శోభరాజ్ విడుదల

**ఖాట్మండు, డిసెంబరు 21:** ఫ్రెంచ్ సీరియల్ కిల్లర్ ఛార్లెస్ శోభరాజ్‌ను విడుదలచేయాలని నేపాల్ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది. 1970లో ఆసియా ఖండంలో జరిగినసీరియల్ హత్యలకు శోభరాజ్ నిందితుడని తేల్చారు. అంతేకాకుండా ఒటిటిప్లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ సిరీస్‌లో ది సెర్పెంట్‌పేరిట సీరియల్‌ను కూడా విడుదలచేసింది. అయితేనేపాల్ సుప్రీంకోర్టు 2003నుంచి నేపాల్ సెంట్రల్ జైలులో ఉన్నారని, ఇద్దరు ఉత్తర అమెరికా పర్యాటకులను హత్యచేసిన అభియోగాలపై జైలుశిక్ష అనుభవిస్తున్న 78 ఏళ్ల శోభరాజ్‌ను ఆరోగ్యకారణాలపై విడుదలచేయాలని ఆదేశించింది. నిరంతరంగా జైలులోనే ఉంచడం అనేది ఆఖైదీ హక్కులకు విరుద్ధమని ఆతనిపై మరిన్ని పెండింగ్‌కేసులు లేనిపక్షంలో ఆతడిని జైలులో మరింతకాలం ఉంచలేమని అందువల్లనే శోభరాజ్‌ను ఈరోజే విడుదలచేయాలని ఆదేశిస్తున్నట్లు ఉత్తర్వుల్లోపేర్కొంది. అంతేకాకుండా ఆతని స్వదేశానికి 15రోజుల్లో వెళ్లిపోవాలనికూడా ఆదేశించింది. చిన్నపాటి నేరాలకే అనేకసార్లు జైలుకువెళ్లిన ఛార్లెస్ శోభరాజ్ ప్రపంచ పర్యటనను ప్రారంబించాడు. 1970 ప్రాంతాల్లో అనేకనేరాలుచేసాడు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌ను కుదిపేసాడు. అందరినీ వలలో వేసుకోవడం, మచ్చికచేసుకోవడం అందమైన మాయమాటలు చెప్పి వారికి డ్రగ్స్ ఇవ్వడం, ఆ తర్వాత దోపిడీచేసి అనంతరం హత్యచేయడం వంటివి ఆతనికి నిత్యకృత్యంగా ఉండేది. యువ అమెరికా మహిళ బికినీతో మృత్యువాత పడి ఉండటాన్ని 1975లో గుర్తించారు. అప్పటినుంచి ఛార్లెస్‌కు కష్టకాలం మొదలయింది.ఆతని నేరచరిత్రలో 20కిపైగా హత్యలున్నాయి. ఎక్కువగా వారిని కొట్టి చంపడం, లేదా సజీవ దహనంచేయడం లేదా వారిని ఉరితీసి చంపడం వంటి నేరాలకు



పాల్పడ్డాడు. కొందరు పురుషులు కూడా ఆయన బాధితుల్లో ఉన్నారు. వారి పాస్‌పోర్టులను కూడా సేకరించి తన తదుపరి గమ్యస్థానం కోసం వాటిని వాడేవాడు. భారత్‌లో 1976లో అరెస్టు అయ్యాడు. ఢిల్లీ హోటల్‌లో ఒక ఫ్రెంచ్ టూరిస్టు విషమయం కావడంతో నిందితుడుగా శోభరాజ్ అరెస్టు అయ్యాడు. ఈ హత్యలో 12 ఏళ్లపాటు జైలుశిక్ష విధించారు. మొత్తంగా శోభరాజ్ 21 ఏళ్లపాటు జైలులో గడిపాడు. 1986లో చిన్న బ్రేక్‌ఇచ్చాడు. జైలునుంచి చాకచక్యంగా గోవాలో తప్పించుకున్నాడు. 1997లో విడుదలయిన శోభరాజ్ ప్యారిస్‌కు వెళ్లాలని భావించాడు. అయితే 2003లో నేపాల్‌లో పట్టుబడ్డాడు. ఖాట్మండులో విదేశీ పర్యాటకుని హత్యలో అరెస్టు అయ్యాడు. అమెరికా టూరిస్టు కోన్నీ జో్బ్రోజిచ్‌ను 1975లో హత్యచేసినందుకుగాను కోర్టు ఆయనకు జీవితఖైదు విధించింది. దశాబ్దం తర్వాత కోన్నీ సహచరుడు కెనడియన్ సహచరిని కూడా హత్యచేసాడు. 2008లో జైలులోనే శోభరాజ్ నిహితా బిస్వాస్ అనే మహిళను పెళ్లిచేసుకున్నాడు. తన నేపాలీ న్యాయవాది 44 ఏళ్ల కుమార్తెను పెళ్లిచేసుకున్నాడు.

## ఢిల్లీలో రూ.1500 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం

### ఢిల్లీపోలీస్, నార్కోటిక్స్ అధికారుల సంయుక్తపర్యవేక్షణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఢిల్లీ నగర పోలీసులు సుమారు 1500 కోట్ల విలువైన 2300 కిలోల మత్తు ఉత్పత్తులను ధ్వంసంచేసారు. నార్కోటిక్స్ కంట్రోల్‌బ్యూరో, కోర్టు ఉత్తర్వులను అనుసరించి వీటిని ధ్వంసంచేసారు. దేశరాజ ధాని పరిసరాల్లో మాదకద్రవ్యాల అరాచకం ఇటీవలికాలంలోపెరిగిపోయింది. నషాముక్త్ భారత్ అభియాన్ కింద స్వాధీనంచేసున్న మత్తు పదార్థాలను కోర్టు ఉత్తర్వులతోనే కాల్చివేయాలని లేదా ధ్వంసంచేయాలని నిర్ణయించారు. పశ్చిమఢిల్లీసరిహద్దుల్లోనినీల్‌హోతిలో ఈ డ్రగ్స్ అన్నింటిని ధ్వంసంచేసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌సక్సేనా, పోలీస్ కమిషనర్ సంజయ్ ఆరోరా ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు నిర్దేశించిన విదానంలో ఈ డ్రగ్స్‌ను ధ్వంసంచేసినట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా డ్రగ్స్‌పై ఎలాంటి రాజీ ధోరణి లేదని, నిర్బంధంగా అణిచివేస్తామన్నారు. సమాజాన్ని పట్టిపీడించే మాదకద్రవ్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించేది లేదన్నారు.



అంతకుముందు అక్టోబరులోనే 14వేల కిలోల డ్రగ్స్‌ను ధ్వంసంచేసే ప్రక్రియను అమిత్‌షా స్వయంగా పర్యవేక్షించారు. వీటి విలువ 1864 కోట్లు ఉంటుందని అప్పట్లోప్రకటించారు. ఢిల్లీ, గుజరాత్ నార్కోటిక్స్ బ్యూరో యూనిట్లుప్రత్యేక తనిఖీల్లో ఈ డ్రగ్స్ పట్టుబడ్డాయి. గాంధీ నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలోనే హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ సుమారు 1.6 లక్షల కిలోల డ్రగ్స్ ను ఇప్పటివరకూ ధ్వంసంచేసినట్లు వివరించారు. కేంద్రం నిర్ణయించిన టార్గెట్‌ను మించి ధ్వంసంచేసారన్నారు.75రోజుల్లోనే 75వేల కిలోల డ్రగ్స్‌ఉ ధ్వంసం అయ్యా యన్నారు. గడచిన ఎనిమిదేళ్లుగా డ్రగ్స్‌పై దాడులు తనిఖీలు గణనీయంగాపెరిగాయి. 2006 నుంచి 2013 వరకూ 15 లక్షల కిలోలడ్రగ్స్ స్వాధీనంచేసుకున్నారు. వీటి విలువ 768 కోట్లుగా ఉంది. 2014 నుంచి 2022 వరకూ సుమారు 3.3 లక్షలకోట్లడ్రగ్స్ సుమారు 20వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకున్నట్లు నార్కో టిక్స్‌బ్యూరో వెల్లడించింది.

## మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీల్లోని పిల్లలను పరీక్షలకు అనుమతించాలి

### ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షలకు అనుమతించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలో కొనసాగుతున్నాయన్న పేరుతో 465 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు అఫ్లియేషన్ ఇవ్వలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీల్లో సుమారు 80వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపుకు రూ. 1000 అపరాధ రుసుంతో నేటితో గడువు ముగియనుంది.అలాగే రూ.2000 ఫైన్‌తో ఈ నెల 28 వరకు అవకాశం ఉందని గుర్తు చేశారు. కానీ ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు ఈ కాలేజీలకు 2022-23 విద్యా సంవత్సరానికి అనుమతి ఇవ్వలేదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే నిబం ధనల మేరకు కాలేజీలను తనిఖీ చేసి గుర్తింపును ఇవ్వాల్సి ఉండగా ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం వహించి పరీక్షలు దగ్గరకు వస్తున్న తరుణంలో గుర్తింపు ఇవ్వకుండా, పరీక్ష ఫీజు కట్టించుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఆయా కాలేజీల్లో చదువుతున్న 80వేల మంది విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## భూముల వేలానికి మరోసారి హెచ్ఎండిఎ నోటిఫికేషన్

### 300 గజాల నుంచి ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో భూముల వేలానికి సంబందించి రంగం సిద్ధమైంది. రంగారెడ్డి, మేడ్చేల్, మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో ప్లాట్ల వేలానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. భారీ ఆదాయమే లక్ష్యంగా ఈ నోటిఫికేషన్‌ను జారీచేసింది. రంగారెడ్డి, మేడ్చేల్, మల్కాజిగిరి, సంగారెడ్డిలలో జిల్లాలో ఉన్న హెచ్ఎండిఎ భూములను అమ్మనున్నారు.

300 గజాల నుంచి 10వేల గజాల వరకు ప్లాంట్లను వేలం వేయనున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి జనవరి 16వ తేదిని చివరి తేదిగా నిర్ణయించారు. జనవరి 4,5,6 తేదీలలో ప్రీబిడ్ సమావేశాలు నిర్వహించనున్నట్లుహెచ్ఎండిఎ ప్రకటించింది.జనవరి 18వ తేదినభూములవేలం జరగుతుందని హెచ్ఎండిఎనోటిఫికేషన్‌లో పేర్కొంది.

## సిఎం కెసిఆర్ నమ్మకాన్ని నిలబెడతా

## అత్యున్నత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతా

### పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సర్దార్ రవీందర్‌సింగ్



**హైదరాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా తెలంగాణ పౌరసరఫరాల సంస్థను రాష్ట్రంలోనే అత్యున్నత సంస్థగా తీర్చిదిద్దుతానని తెలంగాణ పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. నూతన పౌరసరఫరాల సంస్థ చైర్మన్ బుధవారం ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాల భవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలకర్, సాంగీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్లానింగ్ బోర్డు చైర్మన్ బొయిన్‌పల్లి వినోద్‌కుమార్, పోలీసు హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, పౌరసరఫరాల సంస్థ ఎండి అనిల్‌కుమార్ పాలొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జరిగిన బహిరంగ సభలో రవీందర్‌సింగ్ మాట్లాడుతూ పౌరసరఫరాల సంస్థ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో పూర్తిగా అవగాహన ఉందన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేసన్ మేయర్‌గా తాను ప్రత్యక్షంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రైతాంగంలో మమేకమై రాష్ట్రసాధన కోసం జరిగిన పోరాటంలో పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నినాదం కూడా అబ్ కి బార్, కిసాన్ సర్కార్ అన్నారు. రైతు ప్రయోజనాలే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పూనిచేస్తుందన్నారు. దీనికి అనుగుణంగా మా కార్పోరేషన్‌ముందకెళ్తుందన్నారు. పౌరసరఫరా విభాగం ప్రభుత్వానికి చాలా కీలకమైందన్నారు. ఇది పూర్తిగా పేదలకు సంబంధించిన విభాగం అగన్నరు. ఇటువంటి విభాగంలో పనిచేసేఅవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ మద్యం కుంభకోణం గుట్టురట్టయింది

### ఎమ్మెల్సీ కవిత ప్రమేయాన్ని ఇడి నిర్ధారించింది

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ఎట్టకేలకు ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబందించి గుట్టు రట్టయిందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. ఈడి దాఖలు చేసిన చార్జ్ షీట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె కవిత ప్రమేయాన్ని నిర్ధారించడంలో బిజెపి ఆరోపణలు నిజం అయ్యాయన్నారు. కుంభకోణంలో భాగస్వామ్యులైన వారు ఆమెను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలవడం నుంచి ఢిల్లీలోని ఓబెరాయ్ హోటల్‌లో నిందితులతో ఆమె సమావేశాల వరకు వివరాలు చార్జ్ షీట్‌లో పేర్కొన్నారు. సౌత్ గ్రూప్‌లో భాగంగా ఆఫ్ దళారులకు ఆమె రూ.100కోట్లకు పైగా లంచం ఎలా అందజేసింది, ఈ డీల్ ద్వారా ఈ గ్రూప్‌కు రూ.192 కోట్ల లాభం ఎలా వచ్చిందన్న అంశంపై స్పష్టంగా వివరించారన్నారు. కెసిఆర్, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడ్డారని, బిజెపి ఎప్పటి నుంచో ఆరోపిస్తూ చెప్తూనే ఉందన్నారు. మరి ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి మౌనం వహించడం సంకేతం దేనికన్నారు. మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు తన కూతురుని కాపాడేందుకు బిఆర్ఎస్ పేరుతో కెసిఆర్ ఆడుతున్న డ్రామాగా స్పష్టంగా తెలుస్తుందన్నారు. కవితపై ఈడి చార్జ్ షీట్ వేసిన నేపథ్యంలో, నిష్పక్షపాత దర్యాప్తు కోసం కెసిఆర్ తన పదవికి రాజీనామా చేయాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ

తెలంగాణ రాష్ట్ర అధికార పత్రము, ముసాయిదా ప్రకటన
**డిక్లరేషన్ ప్రకటన**

గెజిట్ నెం. 211/2022 తేది: 08.12.2022
నెం.ఙ/1026/2022 తేది : 08.12.2022

చట్టపు నియమము 6(1) మరియు నియమములు 6/2015 ద్వారా చదువవదగు విధంగా విభాగము 6(1) క్రింద జారీ

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం యెల్లూరు గ్రామము యందు గల మొత్తం ఎ.3.33గుంటల విస్తీర్ణము గల భూములు ప్రజాహిత కార్యములకు అనగా త్రాగునీటి సరఫరా పైపులైను వేయుటకు అవసరమై యున్నదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మిషన్ భగీరథ గ్రిడ్ డివిజను, కొల్లాపూర్ వారి అభ్యర్థన మేరకు ముసాయిదా ప్రకటన జారీ చేయబడుచున్నది. తెలుపబడిన ప్రజోపయోగ కార్యము తెలంగాణ గృహోపయోగ మరియు పారిశ్రామిక వాటర్ గ్రిడ్ పైపులైను (భూమి యొక్క వినియోగ హక్కు సేకరణ), చట్టం, 2015 (చట్టం నెం.6 ఆఫ్ 2015) క్రిందకు తేబడినది మరియు తెలుపబడిన చట్టము క్రింద G.O.Ms. నెం. 149 రెవిన్యూ (JA & LA) డిపార్ట్‌మెంట్, తేది: 27.08.2015 ప్రకారంగా నియమములు రూపొందింపబడినవి.

**షెడ్యూలు**

గ్రామము : యెల్లూరు మండలం : కొల్లాపూర్ జిల్లా : నాగర్‌కర్నూలు

| క్ర. నెం. | సర్వే నెం. | భూమి రకం | వర్గీకరణ | సేకరించబడుచున్న విస్తీర్ణం | కట్టడముల సంఖ్య | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా: పట్టాదారు పేరు | అనుభవదారు పేరు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 155 | పట్టా | మెట్ట | 0.07 | కట్టడములు లేవు | బండి అలువేలమ్మ భర్త : ఈర్నన్న అలియాస్ ఉపన్న | బండి అలువేలమ్మ భర్త : ఈర్నన్న అలియాస్ ఉపన్న |
| 2 | | పట్టా | మెట్ట | 0.18 | కట్టడములు లేవు | బండి సత్యనారాయణ తండ్రి : లక్ష్మయ్య | బండి సత్యనారాయణ తండ్రి : లక్ష్మయ్య |
| 3 | | పట్టా | మెట్ట | 0.18 | కట్టడములు లేవు | బండి స్వామి తండ్రి : లక్ష్మయ్య | బండి స్వామి తండ్రి : లక్ష్మయ్య |
| 4 | 156 | పట్టా | మెట్ట | 0.10 | కట్టడములు లేవు | మెనావత్ శ్యామల భర్త : బాలు | మెనావత్ శ్యామల భర్త : బాలు |
| 5 | | పట్టా | మెట్ట | 0.03 | కట్టడములు లేవు | మెనావత్ గోలీ భర్త : తారా సింగ్ | మెనావత్ తిరుపతి తండ్రి : తారా సింగ్ |
| 6 | | పట్టా | మెట్ట | 0.03 | కట్టడములు లేవు | | మెనావత్ గోపాల్ తండ్రి : తారా సింగ్ |
| 7 | | పట్టా | మెట్ట | 0.03 | కట్టడములు లేవు | | మెనావత్ భీమ నాయక్ తండ్రి : తారా సింగ్ |
| 8 | | పట్టా | మెట్ట | 0.03 | కట్టడములు లేవు | | మెనావత్ చంద్రు తండ్రి : తారా సింగ్ |
| 9 | | పట్టా | మెట్ట | 0.03 | కట్టడములు లేవు | | మెనావత్ రాజు తండ్రి :తారా సింగ్ |
| 10 | | పట్టా | మెట్ట | 0.03 | రేకుల పైకప్పుతో కిరాణషాపు | | మెనావత్ రాజు తండ్రి : దశరథం |
| 11 | | పట్టా | మెట్ట | 0.06 | కట్టడములు లేవు | లంబాడి శంకర్ తండ్రి : పూల్ సింగ్ | లంబాడి శంకర్ తండ్రి: పూల్ సింగ్ |
| 12 | | పట్టా | మెట్ట | 0.06 | కట్టడములు లేవు | | లంబాడి బోజ్యు నాయక్ తండ్రి : పూల్ సింగ్ |
| 13 | | పట్టా | మెట్ట | 0.05 | కట్టడములు లేవు | లంబాడి జాన్కి భర్త వాన్ సింగ్ | లంబాడి జాన్కి భర్త : వాన్ సింగ్ |
| 14 | | పట్టా | మెట్ట | 0.05 | కట్టడములు లేవు | మెనావత్ శాంతమ్మ భర్త : భీముడు | మెనావత్ శాంతమ్మ భర్త : భీముడు |
| 15 | 232 | పట్టా | మెట్ట | 0.30 | కట్టడములు లేవు | ఎస్.శ్రీనివాసులు తండ్రి :బలీశ్వరయ్య | ఎస్.శ్రీనివాసులు తండ్రి :బలీశ్వరయ్య |
| 16 | 232 | పట్టా | మెట్ట | 0.30 | కట్టడములు లేవు | సోమిశెట్టి శేఖరయ్య తండ్రి : రాజయ్య | సోమిశెట్టి శేఖరయ్య తండ్రి : రాజయ్య |
| | మొత్తం విస్తీర్ణం | | | 3.33 | | | |

ఈ ప్రకటన తెలంగాణ గృహోపయోగ మరియు పారిశ్రామిక వాటర్ గ్రిడ్ పైపులైను (భూమి యొక్క వినియోగ హక్కు సేకరణ) చట్టం మరియు నిబంధనలు 2015 (యాక్టు నెం.6 ఆఫ్ 2015) ద్వారా చదువవదగు విభాగం 6(1) క్రింద జారీ చేయబడినది.

సం/- అధీకృత అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, కొల్లాపూర్ | సం/-అదనపు కలెక్టర్ (రెవిన్యూ) నాగర్‌కర్నూల్. | సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్.

DIPR. RO. NO: 1015/LA/PP/Advt/Pub/2022-23



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటనకు సవరణ నెం.1, తేది:20.12.2022**

ఇ-నిట్ నం. 1912/PR/EnC/DCE(R)/EE-R/DEE-6/AEE-6/2022 తేదీ:19.12.2022 ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసులో తెలుపబడిన నాన్‌ప్లాన్ నిధుల క్రింద ఖమ్మం జిల్లాలో 4 రోడ్డు పనులు (4వ పిలుపు) మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3 రోడ్డు పనులు (2వ పిలుపు)లకు, టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 31.12.2022నకు బదులుగా 30.12.2022గా చదువుకొనగలరు. ఇతర అన్ని నియమ నిబంధనలు ఎటువంటి మార్పు లేకుండా ఉంటాయి.

సం/-.ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), వారి తరఫున, రాష్ట్ర రహదారులు &CRN

DIPR.No.2794-DP/CL/Advt/1/2022-23 తేదీ: 21.12.2022



తెలంగాణ ప్రభుత్వం
**సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్-3, మక్తల్.**

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నం.03/IC3/MKL/2022-23, తేదీ:05.12.2022. పనిపేరు: వికారాబాద్ జిల్లా కొడంగల్(మం)లో అంగడి రాయచూర్ (గ్రా) వద్ద తూర్‌తలాబ్ స్లూయిస్‌కు మరమ్మతులు. 1. కాంట్రాక్ట్ అంచనా విలువ: రూ.10,90,293/-. 2. టెండర్ షెడ్యూల్ దాఖలుకు అందుబాటు తేదీలు: 15.12.2022 మ.3.20గం వద్ద. 3. టెండర్ దాఖలు చివరి తేదీ: 29.12.2022 మ.3.30గం.వరకు. 4. టెక్నికల్ బిడ్ తెరచుతేదీ: 29.12.2022 సా.5.00గం.వద్ద. 5. టెండర్ల ప్రైస్ బిడ్: 29.12.2022 సా.5.30గం.వద్ద. 6. సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్ పేరు, చిరునామా:ఎస్.శివధర్మతేజ M.E. ఇరిగేషన్ సర్కిల్-3, మక్తల్, ఫోన్ నం. 9100874519. తదుపరి వివరాలు 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.

DIPR.No.2783-DP/CL/Advt/1/2022-23 తేదీ: 21.12.2022 సం/-.సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్-3, మక్తల్.



**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E0322O0331-** Procurement of CT Scanner 3 Years warranty and 7 years CMC for use at Area Hospital Bhupalpally- 02.01.2023- 17.00 Hrs.

**E1722O0372 -** Procurement of Various Capacities of NFLP UPS Online Systems- 02.01.2023- 17.00 Hrs.

**E1722O0373-** Procurement of Cartridges for HP 501DN, 226DN/1007 Printers on Rate Contract Basis for 2 Years-02.01.2023- 17.00 Hrs.

**E0322O0344-** Procurement of PX Casings, Shoe bits, Core Lifters and Cases Pertaining to Exploration Division - 04.01.2023- 17.00 Hrs.

**E0522O0349-** Procurement of Industrial gases (Oxygen & Acetylene) on Rate Contract basis for a period of two years - 04.01.2023- 17.00 Hrs.

**E0322O0348-** Procurement of Suction Apparatus Electrical with 1 year warranty and 2 years CMC for use at various SCCL Hospitals- 04.01.2023- 17.00 Hrs.

**E1922O0358-** Providing 65 Nos.of Private Security Guards and 2Nos.of Private Security Supervisors on Outsourcing for S&PC Department of Corporate for a period of 2 (Two) years under Unit Rate System- 05.01.2023- 17.00 Hrs. **General Manager (Material Procurement)**

**NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time**

CRP/CVL/RG.1/TN-59/2022-23, Dt: 09.12.2022-Re-routing/Replacement of existing pipelines with 600mm dia.PSC pipelines from MOCP junction (Ganganagar Fly-over) to GDK-2 Incline under bridge at RG-1 Area, Godavarikhani, Peddapalli Dist.,Telangana State-**RS.3,50,79,431/-27.12.2022-4.30P.M.**

CRP/CVL/SRP/TN-60/2022-23, Dt.12.12.2022- Supply, Installation, testing and commissioning of required machinery i.e., Waste Segregation Machine, Wet Waste Shredder Machine, Compost Turner, Coconut Shredder, Fatka Machine, Baling Machine, Agglomerator and Extuder for 25T Capacity Municipal Solid Waste Treatment Plant including comprehensive operation & Maintenance for a period of 1 year (after successful trial run of 2 months) on EPC basis at CISF Complex, Srirampur Area, Mancherial Dist., Telangana State **-Rs.1,03/-Lakhs-27.12.2022-4.30 P.M.** **General Manager (Civil)**

CW/RD/e-62/2022-23, Dt:12.12.2022-Construction of School building at R and R Site, Cherukupalli, Sathupalli, Kothagudem Area, Khammam Dist. ("Invited under earmarked work-ST Community are eligible to participate")-**Rs.37,02,931/-27.12.2022-4.30P.M.**

CW/RD/e-64/2022-23, Dt:.12.12.2022- Providing CC Lining Work at R & R Site, Cherukupalli, Kistaram Sathupalli, Kothagudem Area, ("Invited under earmarked Work Waddera/Sagar/Uppara Community are eligible to participate") **-Rs.32,55,464/-27.12.2022-4.30P.M.**

CW/RD/e-66/2022-23, Dt:16.12.2022- Laying of cement concrete roads and CC drains under Phase-II at additional land at R and R site, Cherukupalli, Kistaram Sathupalli, Kothagudem Area ("Invited under earmarked work-ST Community are eligible to participate") **-Rs.43,02,710/- 02.01.2023-4.30P.M.**

CW/RD/e-69/2022-23, Dt:16.12.2022-Construction of anganwadi School at R and R Site Cherukupalli, Kistaram Village Sathupalli, Kothagudem Area-.**Rs.26,42,933/- 02.01.2023-4.30P.M.** **A.G.M(Civil)/KGM**

RG-III/CVL/ET-61/2022-23-Construction of GarbhaGudi for Ramalayam (Including Gopuram, Mandapam Hanuman temle, Dwaja Stambam, Stone idols doors and interiors exteriors Architecture, Cement etc.,) for Rachapalli R&R Center at Bittupalli, RG-III Area- **29.12.2022-4.30 P.M.** **SE(Civil)/RG-III**

PR/2022-23/MP/CVL/69

**DIPR.No. 10395-PP/CL/Advt/1/2022-23. Dt:21.12.2022**

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# పెరుగుతున్న హింసాప్రవృత్తి!

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులురావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రధానంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, సభ్యసమాజం తల వంచుకునేలా చేస్తున్నాయి. పట్టపగలు కూడా హత్యలు చేయడానికి వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్‌లో ఒక కార్పొరేట్ ఆఫీసులో దూరిన దుండగులు ఒక యువకున్ని కత్తులతో దారుణంగా పొడిచిపారిపోయారు. రక్తపు మడుగులో ఉన్న ఆ యువకున్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. అలాగే ఆ మరుసటిరోజు వనస్థలీపురంలో ఏదో చిన్నకారణంగా ఒక వ్యక్తిని మాటు వేసి హత్యచేశారు. మొన్న మంచిర్యాలలో వ్యక్తిగత కారణాలతో ఏకంగా ఆరుగురిని సజీవదహనం చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపురం గ్రామపంచాయతీపరిధిలోని గుడిపల్లిలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. మృతుల్లో నాలుగేళ్ల బాలిక, పదమూడు నెలల శిశువు కూడా ఉంది. గుర్తుపట్టలేని విధంగా మాంసం ముద్దలుగా మారిపోయారు. మంటలు తమను చుట్టుముట్టేలోపు ఇంట్లోని వారంతా బయటపడేందుకు సింహద్వారం వైపు పరుగులు తీసినా బయటి నుంచి తలుపులు బిగించి ఉండడంతో అగ్నికీలలో చిక్కుకుపోయారు. పోలీసులు ఈ దారుణానికి కారణమైన వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇదేకాదు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయి.ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేమా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులేకుండా పోతుంది.మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డిపరకలను పొలం నుంచి పీకివేసినట్లుగా అత్యంత కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్న చిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొక పక్క కన్నుకు కన్ను,కాలుకుకాలు అనే ఆటవీకన్యాయాన్ని అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఈ నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది అధికార యంత్రాంగాన్నే. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. ఈ మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే తాగండి ప్రభుత్వ ఆదాయానికి తోడ్పడండన్నట్లుగా వ్యవహరిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో యువతిని కిడ్నాప్ చేసిన సంఘటనలో కూడా మద్యంమత్తు కీలకపాత్ర పోషించిందని పోలీసు వర్గాలు అంగీకరిస్తున్నాయి.దాదాపు ముప్పై, నలభైమంది యువకులను ఒకదగ్గర చేర్చి వారిని మద్యం మత్తులో ముంచి ఈ కిడ్నాప్‌కు ఉసిగొల్పినట్లు నిందితులు కూడా పోలీసు దర్యాప్తులో చెబుతున్నారు. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నేరస్తులను నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఫలితంగా అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇటీవల కొంతమేరకు ఈ శిక్షల శాతం పెరిగినా ప్రధాన కేసుల్లో సఫలం కాలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణంకాగా అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి రాజకీయజోక్యం కూడా ఇంకోకారణంగా చెప్పొచ్చు. గతంలో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్‌లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పుడు అది పోలీసుశాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంట్లో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి.ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంట్లో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగుచూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. కేంద్ర దర్యాప్తు సంస్థ పరిధిలోకి వెళ్లింది. ఇలా ఎందరో రక్తాన్ని పంచిపెంచిన బిడ్డలు అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీర్చగలరు? ఇలా ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్నచిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలు కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి.చట్టం నుంచి తప్పించుకోలేని ఏళ్లతరబడి జైళ్లల్లో మగ్గాలనే భయం ఉండాలి.ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆర్థిక, రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాన్ని అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

మాట్లాడటం సగటు మనిషి పని అయితే, పరిశీలించడం మేధావి కార్యం.



బెంజమిన్ డిజ్రాయిల్

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

# జమిలి ఎన్నికలతో లాభమా! నష్టమా?

**దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.**

**వెంకగారి భూమయ్య**

కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు కూడా వాయిదా వేసి జమిలి ఎన్నికలకు వెళ్లాల్సి ఉండేది. గుజరాత్‌లో విజయం సాధించిన తర్వాత పార్లమెంట్‌లో మళ్లీ జమిలి ఎన్నికల వైపు వెళ్లాలని అనుకోవడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే 2023 సంవత్సరంలో పది రాష్ట్రాల ఎన్నికలు ఉండగా ఆర్థిక భారం తగ్గుతుందని రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడం వెనుక ఓ రాజకీయ కుట్ర దాగి ఉందని అనుకోవచ్చా? కేంద్రంలో బిజెపి సారథ్యంలో అధికారంలో ఉండి ఎన్డీయే సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి జమిలి ఎన్నికల వైపు నడిపించే విధంగా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించేలా ప్రోత్సహించినట్టే కనిపిస్తుంది. ప్రతిపక్షం ఉన్న పార్టీలకు, ప్రాంతీయ, జాతీయ పార్టీలకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా ఈ జమిలి ఎన్నికలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి అంత ఆర్థిక భారమైనప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఉప ఎన్నికలను కూడా నిలిపివేస్తే ఆర్థికభారం తగ్గేదేమో మరి. 2023లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, త్రిపుర మేఘాయల, నాగాలాండ్, మిజోరం, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ఇలా పది రాష్ట్రాల ఎన్నికలను ముందు పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు అనడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అంటే పది రాష్ట్రాల ఎన్నికలను నిలిపివేస్తున్నారా? జమిలి ఎన్నిక అంటూనే రెండోసారి అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కేంద్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే మరో కుట్ర కొనసాగిస్తుందని తేటతెల్లమైనట్లేనా? మరోవైపు దక్షిణాదిలో, మరో రాష్ట్రంలో అధికారం ఇచ్చినందుకే తెలంగాణలో అడుగుపెట్టాలని కాషాయ పార్టీ భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడీల పేరుతో ప్రతిపక్షాలను పీడిస్తూ, వేధిస్తూ ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను కనుమరుగు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందేమోనని ప్రతిపక్షాలకు అనుమానాలు వ్యక్తపరుస్తున్నాయి. 1968, 1969లో రాష్ట్ర ప్రభుత్వాలు గడువు కంటే ముందే ఎన్నికలకు వెళ్లాల్సిరావడం వల్ల జమిలి ఎన్నికలకు బ్రేక్ పడిందని



చెప్పడం, లా కమిషన్, న్యాయకమిషన్ కూడా తన 170వ నివేదికలో ఇదే విషయాన్ని పేర్కొందని కేంద్ర న్యాయమంత్రి కిరణ్ గుర్తు చేసిన విషయం తెలిసిందే. పాలనలో స్థిరత్వం కోసం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏక కాలంలో ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం ఇటు లా కమిషన్ పేర్కొనడం సూపర్. పరిపాలన కోసం చేసే ప్రయత్నం మంచిదే అయినప్పటికీ జమిలి ఎన్నికలు జరిగినప్పుడు సరైన మెజార్టీ వచ్చి రాకపోయినప్పటికీ మళ్లీ మధ్యంతర ఎన్నికలకు వెళ్లాల్సిందే కదా? లోక్‌సభ ఎన్నికలకు ఒకేసారి వెళ్లినప్పటికీ ఆయా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు జమిలి ఎన్నికలకు వెళ్లడం అసాధ్యమే. కొత్తగా జాతీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న సమయంలో జమిలి ఎన్నికల పేరు ఎత్తడం ఆయా జాతీయ పార్టీలుగా ఎదుగుతున్న కొన్ని పార్టీల పరిస్థితి, ప్రాంతీయ పార్టీల పరిస్థితులు తలకిందులు అయిందని చెప్పుకోవచ్చు. అయితే ఈ జమిలి ఎన్నికల వల్ల నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే అని ఖరాకండిగా చెప్పవచ్చు. రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కాషాయ పార్టీ దూకుడు మీద ఉన్న కోణంలోనే జాతీయస్థాయిలో ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ జమిలి ఎన్నికలు పెట్టి మరోసారి ఆయా రాష్ట్రాలలో సత్తా చటాలని, కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవాలనే ఆలోచనతో మోడీ ప్రభుత్వం ఉందనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో జాతీయ పార్టీలు, రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడాల్సిందే. మేధావులు రాజకీయ విశ్లేషకులు ఆలోచన ఎలా ఉందనేది చూస్తే 29 రాష్ట్రాల్లో జమిలి ఎన్నికలు జరిగితే హంగ్ ఏర్పడితే మళ్లీ ఎన్నికలు నిర్వహించరా? అని ప్రశ్నిస్తారేమో. దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. జమిలి ఎన్నికలవైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? పది రాష్ట్రాల ఎన్నికలను 2023లో నిర్వహిస్తుందా అనేది వేచి చూడాల్సిందే. ●

# వామపక్షాలు విలీనమైతేనే భవిష్యత్తు

**తిరుమలశెట్టి సాంబశివరావు**

మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పిమ్మట నష్టాలొచ్చే ప్రభుత్వరంగ సంస్థలతో మొదలు పెట్టి ఇప్పుడు లాభాలార్జించే సంస్థలనూ, ప్రభుత్వ భూములు, గనుల వంటి ప్రకృతి సంపదని చౌకగా ఆశ్రిత పెట్టుబడిదార్లకి కట్టబెట్టుతున్నాయి. ఫలితంగా ఆర్థిక అక్రమలు, అసమానతలు తీవ్రంగా పెరిగి అక్రమ కుబేరులే గాక కుచేలుర సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు, జీవన వ్యయం పెరిగిపోతూ సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. నేడు లాటిన్ అమెరికా దేశాల్లోనేగాక అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కూడా వామపక్షాలు బలపడుతుంటే అత్యధిక పేదల జనాభాగల మనదేశంలో పేదల కోసం పోరాడే ఆ పార్టీలు బలహీనపడడం విచిత్రం విచారకరం. అందుకు కారణాలు, పార్టీలో ఏర్పడిన చీలికలేగాక, దేశంలో పెరుగుతున్న విలాస సంస్కృతి. ఎన్నికలవేళ వామపక్షాలు వేర్వేరు పార్టీలతో పొత్తులు పెట్టుకొని కొద్దిస్థానాల్లో మాత్రమే విడివిడిగా పోటీచేస్తుంటే అధికారంలోకి వచ్చే పార్టీకాదని ప్రజలు పట్టించుకోవడం లేదు. ఆ పార్టీల అభిమానులు, అభ్యుదయ వాదులెందరో ఇతర పార్టీలకి ఓట్లు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయపార్టీల్లో నేతల మధ్య ఎన్నో అభిప్రాయబేధాలు ఉంటాయి. వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటారు. అలానే అధికార కాంక్షలేని వామపక్ష నేతలు తక్షణమే బేషరతుగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ అనే స్వదేశీపేరుతో ఏకమైతే పార్టీ సంఖ్యాబలం, పోరాట బలం కూడా ఆ క్షణమే రెట్టింపు అవుతుంది. ఆ పిమ్మట అభిప్రాయ భేదాలను, విధానాలు, పార్టీ పదవుల వంటి సమస్యలను అంతర్గత చర్చలతో ఓటింగులోను పరిష్కరించుకోవచ్చు. ఆ పిమ్మట క్రమంగా ఇతర పార్టీల్లోకి వెళ్లినవారు, తటస్థులు కూడా పార్టీలో చేరే అవకాశం




ఉంటుంది. వామపక్షాలు సంఘటితంగా ఉండే ఉద్యోగ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యతనిస్తాయి గాని బాధ్యతలు, సామాజిక న్యాయం గురించి కూడా ఆలోచించరనే అపవాదు ఉన్నది. కనుక మొదట పేదల, పేద నిరుద్యోగుల, రైతుల పక్షాన గట్టిగా పోరాడాలి. నేడు మన ప్రభుత్వాలు నిధుల కొరతపేరుతో పదవీ విరమణ వయస్సు పెంచుతూ అసంఘటిత రంగంలోని లక్షలాది మంది పేద యువత పొట్ట కొడుతున్నాయి. కనుక గతంలో వలె 58 సంవత్సరాల రిటైర్మెంట్ కోసం ఉద్యమిస్తే వారి బతుకులు బాగుపడతాయి. వారిది జీవన్మరణ సమస్య. పౌరులుగా వారికీ జీవించే హక్కు ఉంది. ఇక పాతిక ముప్పై ఏళ్లు ఉద్యోగం చేసి జీవితంలో స్థిరపడి రిటైర్మెంట్ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులెందరో ఉన్నారు. కొద్దిమంది ఉద్యోగులెవరైనా ఆర్థిక ఇబ్బందులుండి పొడిగింపు కోరితే ప్రభుత్వం అంగీకరించవచ్చు. ఉభయ తారకమైన ఈ నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యమే. ఇక ఉమ్మడి పౌరస్మృతి, ట్రిపుల్ తలాక్ వంటి విషయాల్లో మహిళలకు సమన్యాయమని, హిజాబ్ విషయంలో దేశభక్తి నినాదంతో, పౌరులంతా ఒక్కటే అంటూ పరిశ్రమల్లో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరికీ ఒకే యూనిఫాం ఉన్న విధంగా విద్యాసంస్థల్లో కూడా ఉండాలని లౌక్యంగా బిజెపి అత్యధిక శాతం హిందువులను ఆకర్షిస్తుంటే ఆ విషయంలో బిజెపిని మైనార్టీలంతా గుడ్డిగా వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికలు కూడా తెలుపుతున్నాయి. వామపక్షాలు లౌకికవాదమే కాదు లౌక్యంగా కూడా వ్యవహరించాలి. ఇక తమకి అధికారం ఇస్తే కేరళలో వలె విద్య, వైద్యం, చౌకగా అందించడం, మద్యపానం నిషేధిస్తామంటే మహిళలను బాగా ఆకట్టుకుంటుంది. చివరిగా మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలి. సాయుధ పోరాటాల్లో మరణించేది సమాజ శ్రేయస్సు కోరే విప్లవ కారులు, ప్రజల రక్షణ కోసం నియమితులైన సామాన్య పోలీసులేగాని అసాంఘిక శక్తులు కాదు. కనుక వారు కూడా జనస్రవంతిలోకి వచ్చి వామపక్షాలతో కలిస్తే, ప్రజలను చైతన్యపరుస్తూ వారి మద్దతుతో ప్రజాప్రతినిధులై పేద ప్రజలకు సేవచేసే అవకాశం కూడా పొందవచ్చు. ●

# సమాజాభివృద్ధికి గణితమూ సాధనమే



తండ సదానందం

సమాజంలో ఏ స్థాయికి చెందిన వ్యక్తికైనా, ఏ వృత్తికైనా, ఉద్యోగానికైనా, గణితజ్ఞానం అవసరం. ప్రతిరోజు పనికి వెళ్లే శ్రమజీవికి రావాల్సిన కూలీ లెక్కించడం నుండి, దేశ బడ్జెట్ తయారు చేసే ఆర్థిక మంత్రి వరకు గణిత ప్రయోజనం ఎంతో ఉంటుంది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతిక్షణం గణితాన్ని ఏదో ఒక సందర్భంలో ఉపయోగిస్తాం. గణితం మానవ జీవితంలో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉంటుంది. మానవజాతి పుట్టినప్పటి నుండి మనిషి అభివృద్ధి చెందుతూ ఉంటే మానవ నాగరికత అభివృద్ధి జరుగుతుంది. తద్వారా గణితం కూడా అభివృద్ధిచెందుతూ ఉంది. గణితం మానవ నిర్మితం. అందుకే మానవ నాగరికతకు గణితం అద్దంలాంటింది అని అంటారు. గణితం ఆధునిక నాగరికతకు ప్రముఖ కేంద్రంగా మారి శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లు శాస్త్ర సాంకేతిక అంశాలను గణిత పునాదులపైనే నిర్మిస్తారు. అందుకే గణితం సకల శాస్త్రాలకు రాణీ, సేవకురాలుగా పిలుస్తారు. మానవజీవితానికి ఒక క్రమపద్ధతి అవసరం. అటువంటి లక్షణాన్ని గణిత అధ్యయనం ద్వారా పొందుతాం. ప్రతి వ్యక్తి తన ఆదాయ వ్యయాలను బేరీజు వేయడానికి, ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం నడుచుకుంటేనే ఆ వ్యక్తి పురోగతిని అందుకునే అవకాశం ఉంటుంది. అలాగే దేశ అభివృద్ధికి ప్రణాళికలు అవసరం. ఆ ప్రణాళిక తయారు చేయాలంటే గణిత జ్ఞానం అవసరం. కనుక దేశాభివృద్ధి ప్రజల గణితజ్ఞానంపైనే ఆధారపడి ఉంటుంది అనేది అక్షరసత్యం. అందుకే నెపోలియన్ 'దేశాభివృద్ధి సాధించగల గణితం మరువరానిది అన్నారు'. మనిషి శిశువుగా ఈ ప్రపంచంలో అడుగుపెట్టింది మొదలు చనిపోయే వరకు ప్రతిక్షణం, ప్రతి సంఘటనలో ఏదో ఒకవిధంగా గణితాన్ని వాడతారు. అందుకే ఒక దశలో గణితం లేని జీవితాన్ని ఊహించుకోలేం. అసలు గణితం లేకుండా ఒక్కక్షణంకూడా ముందుకు అడుగువేయలేమంటే అతిశయోక్తికాదు. గణితం అంతగా మానవ జీవితంలో పెనవేసుకుపోయింది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రినిద్రపోయే వరకు ప్రతిసందర్భంలో గణితం ఉపయోగం ఉంటుంది. ఉదయం నిద్ర లేస్తూనే టైం ఎంతఅయిందని చూస్తాం.ఏరోజు ఏం పనిచేయాలి? ఏ పనికి ఎంత సమయం కేటాయించాలి? ఆరోజు సమయాన్ని ఏ అంశాలపై ఎలా కేటాయించాలో అనేది కాలమానంపై ఆధారపడి ఉంటుంది. గృహిణి వంట చేయడానికి ముందు ఏ వస్తువు ఎంత పరిమాణం ఉపయోగించాలనేది కుటుంబ సభ్యుల సంఖ్యకు అనుగుణంగా తయారు చేయడంలో గణిత జ్ఞానాన్ని ఉపయోగిస్తారు. వివిధ వృత్తులు నిర్వహించే వడ్రంగి, శిలిప, కుమ్మరి, కమ్మరి, కంసాలి భవనాలు కట్టే మేస్త్రీ తాము చేసే పనులలో గణిత భావనలు ఉపయోగించడం జరుగుతుంది. వివిధ వ్యాపారాలు చేసే వారు ప్రతిరోజూ పెట్టుబడి, లాభాలను లెక్కించుకుంటారు. విద్యార్థులు వారు చదవడానికి కాలనిర్ణయ పట్టిక తయారు చేసుకోవడానికి వారు ఆడే ఆటలు అన్ని గణితపరమైన ప్రక్రియల పైనే ఆధారపడి ఉంటాయి. ఇలా నిత్యజీవితంలో వ్యక్తులందరూ సాధారణ కార్యకలాపాలలోనే కాకుండా వారి వారి వృత్తులలో కూడా గణితాన్ని ఉపయోగిస్తారు. గణిత శాస్త్ర అభివృద్ధిలో భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషి అమోఘం. ప్రాచీన గణిత శాస్త్రజ్ఞులు అయిన ఆర్యభట్ట, భాస్కరాచార్య, బ్రహ్మగుప్త, వరాహమిహి




రుడు లాంటి వారు ఎన్నో కీలక భావనలను అభివృద్ధిపరిచారు. కొంతకాలం గణిత అభివృద్ధిలో చలనం లేకుండా స్తబ్దంగా ఉన్నది. 20వ శతాబ్దంలో భారతీయ గణిత పతాకాన్ని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను సులభంగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. ఈ అపార గణిత మేధావి పుట్టినరోజైన డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. రామానుజన్ 125వ జయంతి సందర్భంగా మద్రాస్ విశ్వవిద్యాలయంలో 26 ఫిబ్రవరి 2012న మాజీ ప్రధామంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రతియేటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం నిర్వహించాలని ప్రకటించారు. అలాగే 2012నవ సంవత్సరాన్ని జాతీయ గణిత సంవత్సరంగా కూడా ప్రకటించారు. రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్ అనే గ్రామంలో ఒక పెద్ద వైష్ణవ కుటుంబంలో శ్రీనివాస అయ్యంగార్, కోమలమ్మల్ దంపతులకు జన్మించారు. ఇతను బాల్యం నుండే గణితం అంటే అభిరుచిని కనబరుస్తూ తన ఉపాధ్యాయులను ఆశ్చర్యచకితులను చేసేవారు. రామానుజన్ గణితం అంటేనే ఆసక్తి. మిగిలిన పాఠ్యవిషయాల పట్ల అశ్రద్ధ చేయడం వల్ల ఇంటర్మీడియేట్ పరీక్ష ఉత్తీర్ణుడు కాలేదు. కానీ గణితం పట్ల ఆయనకు గల పరిశోధన శక్తి అమోఘం. మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌లో గుమాస్తాగా పనిచేశారు. అయినప్పటికీ గణితంలో అభిరుచి తగ్గలేదు. ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ పత్రిలో అనేకమైన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. వాటిలో బెర్నౌలీ సంఖ్య లక్షణాలు అనేవ్యాసం చాలా కొనియాడదగినది. అటు తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం తన గణిత పరిశోధనలకు అవకాశం ఇచ్చి నెలకు 75 రూపాయల ఉపకార వేతనం మంజూరు చేసింది. ఆయన కనుగొన్న 120 పరిశోధన ఫలితాలను 1913లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ గాడ్ ప్రెహెరాల్డ్ హార్డీకి పంపించగా ఆయన రామానుజన్‌ను ఇంగ్లాండ్‌కు ఆహ్వానించారు. అక్కడ గణిత పరిశోధనలు గావించి ప్రపంచ పత్రికలలో అతని వ్యాసాలు ప్రచురించబడి పిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించారు. ఇతని పరిశోధనలన్నీ సంఖ్య వాదానికి చెందినవి. పాఠశాల ప్రాయంలో ఒక ఉపాధ్యాయుడు ఏ సంఖ్య అయినా అదే సంఖ్యతో భాగిస్తే ఒకటి వస్తుందని సార్వత్రికరించగా రామానుజన్ లేచి ఆ ఉపాధ్యాయున్నీ సున్నాని సున్నాతో భాగిస్తే ఒకటి వస్తుందా అని ప్రశ్నించాడు. పన్నెండేళ్ల వయసుకే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ ఆయిలర్ సూత్రాలు త్రికోణమితికి సంబంధించినవి స్వయంగా సాధించారు. మ్యాజిక్ స్కేల్స్ థియరీ ఆఫ్ నెంబర్స్, చివరి దశలోరాసిన మాక్-టీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధమైనవి. ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ కాలేజ్ గౌరవం పొందిన మొదటి భారతీయుడుగా రామానుజన్ చరిత్ర సాధించాడు. నిరంతర శ్రమ, సరిపడని శీతోష్ణస్థితి, ఆహారపు అలవాట్లు రామానుజన్ మేధస్సును చెదరగొట్టకపోయినా శరీరాన్ని క్షయవ్యాధికి గురి చేశాయి. ఇంగ్లాండులో ఉన్నంతకాలం క్షయ వ్యాధి తీవ్రం అయ్యే సరికి 1919మార్చిలో ఇండియా తిరిగివచ్చాడు. అభిమానుల ఎన్ని విధాలుగా వైద్యం వసతి కల్పించినచో ప్రయోజనం లేకపోయింది. అతను 1920 ఏప్రిల్ 26న మరణించారు. అతని జీవిత కాలం 32 సంవత్సరాల నాలుగు నెలల నాలుగు రోజులు మాత్రమే. రామానుజన్ జీవితం ఓ మహానది లాంటిది అంటారు. ఎలాగైతే నది ప్రవహించిన అంతమేర పరిసరాలన్నీ సస్యశ్యామలం ఎలా చేస్తుందో అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణితశాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. ఇటువంటి మహనీయుని గురించి నిరంతరం స్మరించుకుని స్ఫూర్తిగా తీసుకొని గణిత అభివృద్ధికి కృషిచేయాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వాలు గణిత అభివృద్ధికి పాటుపడాలి. ప్రాథమిక విద్యలో ప్రతి పాఠశాలకు ఒక గణిత ఉపాధ్యాయుడు అవసరం. విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు, టేబుల్స్ బాగా నేర్పించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమిక విద్య గణితంలో ఎక్కువగా సమస్య సాధన కాకుండా కథలు, సన్నివేశాలతో కూడినవిగా ఉండటం వల్ల కథలుగా గుర్తుపెట్టుకోవడం జరుగుతుందే తప్పగణిత అభివృద్ధికి అనుకూలంగా లేవు. గణిత పరిశోధనలకు పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయివరకు విద్యార్థుల లో ఆసక్తి పెంపొందించేందుకు అధిక నిధులు కేటాయించి ప్రోత్సహించాలి. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు గణిత క్లబ్బు ఏర్పాటు చేయాలి. అప్పుడే గణిత అభివృద్ధికి దోహదపడుతుంది. ●

# ప్రజావాక్కు



## సమన్యాయం వర్తించాలి

ఇటీవల ఇప్పటంగ్రామ రైతులు న్యాయస్థానానికి తప్పు సమాచారం ఇచ్చిన అంశంలో వారికి భారీ జరిమానా విధించారు. ఇందులో తప్పు పట్టవలసింది లేదు. అయితే బాధ్యతగల అధికారులే న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇవ్వడం, న్యాయ స్థానం తీర్పులను అమలు చేయకపోవడం, మరల బాధితులే కోర్టును ఆశ్రయిస్తున్న కేసులు లెక్కకు మించి వస్తున్నాయి.అలాగే పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుడు సెక్షన్లతో పదేపదే కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేయడం,అలాగే వేధింపులకు గురైన వారు న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు.ఈ విధమైన తప్పుడు కేసులతో ఎంతో విలువైన కోర్టుల సమయం, ప్రజాధనంవృధా అవుతుంది. ఇలాంటి సందర్భాల్లోకూడా న్యాయస్థానం భారీజరిమానావిధించి చట్టం ముందుఅందరూ సమానమే అనేభావన కలిగించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగరపాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేలదాకా పేద,గొప్పా అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తంఅవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడంఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది. అయితే కొవిడ్ ప్రాంతంలో కొన్ని స్థానిక సంస్థలు శవ దహన సంస్కారాలకు వెయ్యి నుండి పదిహేను వందల వరకు వసూలు చేయడం ప్రారంభించాయి.అదిక్రమక్రమంగా పెరిగిఇప్పుడు అయిదువేలకు చేరింది. అప్పుల ఊబి నుండి తప్పించుకోవడం కోసం ఇటువంటి అనైతిక విధానాలు అవలంబించడం శోచనీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మత్తులో యువత

గంజాయి మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదటఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. దీంతో గంజాయి తాగే యువత సమూహాలుగా ఏర్పడిసామాన్యులపైదాడులకుతెగబడుతున్నారు.గంజాయినిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపాలి.

-సాలీన రామారావు, శ్రీకాకుళంజిల్లా

## అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి.సమాజంలో వారుచెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు.వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేసేవారు గొప్పలుచెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బం గడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం,ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం, వారినుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమని తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## వారం వారం ఇసుకప్రకటనలెందుకు?

అందుబాటులో ఇసుక అంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనల ఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్ ఫండ్ కంపెనీవారిలా వారంవారం ఇసుక లభ్యతపైకోట్ల రూపాయల ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులోఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపైనవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక,నాకేటి సిగ్గు చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

## తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్ఠాత్మకమైన వివిధ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలో ఉన్నవివిధ యూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి.పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది.కొన్నింటిని రద్దు చేసింది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచ వారసత్వ ప్రదేశాల్లోకి ప్రధాని జన్మస్థలం వాద్ నగర్




**గాంధీ నగర్, డిసెంబరు 21:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మస్థలం గుజరాత్‌లోని వాద్ నగర్ ఇప్పుడు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలోకి చేరిపోయింది. ఈ విషయాన్ని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ప్రకటించింది. వాద్ నగర్‌తో పాటు, మొతెరాలోని సూర్య దేవాలయం, త్రిపురలోని ఉనకోటి (రాతి శిల్పాలు) కూడా ప్రపంచ వారసత్వ ప్రదేశాల గుర్తింపు పొందినట్లు తెలిపింది. యునెస్కో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి వచ్చే నామినేషన్లను అన్ని రకాలుగా పరిశీలించిన మీదట తగిన అర్హతలు ఉన్న వాటికి జాబితాలో చోటు కల్పిస్తుంటుంది. సాంస్కృతిక, చారిత్రకంగా తగిన అర్హతలు ఉంటేనే పరిగణనలోకి తీసుకుంటుంది. భారత్‌లోని మరిన్ని స్మారక చిహ్నాలు, ప్రదేశాలను ప్రపంచ వారసత్వ సంపద జాబితా కోసం గుర్తించడంలో ఎఎస్ఐ కృషిని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. తాజాగా చేర్చిన వాటితో కలిపి ప్రపంచ వారసత్వ కట్టడాలు, ప్రదేఆల జాబితాలో భారత్ నుంచి చేరిన వాటి సంఖ్య 52కు పెరిగింది. వాద్ నగర్ పట్టణానికి ఘన చరిత్ర ఉందని, క్రీస్తు పూర్వం 8వ శతాబ్దం చివరి వరకు అది విస్తరించి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పట్టణంలో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో చారిత్రక భవనాలు ఉన్నట్లు చెప్పారు.

# ఉద్దేశపూర్వక ఎగవేత బకాయిలు రూ.92,750 కోట్లు

## టాప్ 50 మందిలో మెహుల్‌చోక్సీ అగ్రస్థానం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశంలో బ్యాంకు రుణాలు ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేసిన మొదటి 50 మందినుంచి 92,750 కోట్లరూపాయలు వసూలుచేయాల్సి ఉంది. వీరిలో మెహుల్‌చోక్సీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు మూడులక్షలకోట్లు తగ్గినట్లు కేంద్రం వెల్లడించింది. ఒకదశలో బ్యాంకుల్లో 8.9 లక్షలకోట్లు బకాయిలు పెరిగాయన్నది తెలిసిందే. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ మాట్లాడుతూ మెహుల్‌చోక్సీ అధీనంలోని గీతాంజలి జెమ్స్ కంపెనీతరపున చోక్సీ 7848 కోట్లు బకాయిపడినట్లు వెల్లడించారు. ఆయన తర్వాత అతిపెద్ద బకాయిలుపడినవారిలో ఎరా ఇన్‌ఫ్రా 5879 కోట్లరూపాయలు బకాయిపడింది. రీగో ఆగ్రో 4803 కోట్లు ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేతదారుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. రిజర్వుబ్యాంకు చూపొందించిన జాబితాను కేంద్ర మంత్రి పార్లమెంటులో చదివి వినిపించారు. ఆర్థిక పరిభాషలో రుణాలు తీసుకున్న వ్యక్తి లేదా సంస్థలు ఉద్దేశ్యపూర్వకంగా వాటిని చెల్లించకుండా ఉండటమే ఉద్దేశ్యపూర్వక ఎగవేతగా భావిస్తారు. వీరికి ఇక బ్యాంకులు, ఇతర ఆర్థికసంస్థలనుంచి ఎలాంటి రుణాలు లభించే అవకాశం ఉండదు. కాంకాస్ట్ స్టీల్ అండ్‌పవర్ 4596 కోట్లు, ఎబిజి షిప్‌యార్డు 3708 కోట్లు, ఫ్రాస్ట్ ఇంటర్నేషనల్ 3311 కోట్లు, విన్‌సమ్ డైమండ్స్ అండ్ జ్యెయెలరీ 2931 కోట్లు, రోటోమాక్ గ్లోబల్ 2893 కోట్లు, కోస్టల్‌రపాజెక్ట్స్ 2311 కోట్లు, జూమ్ డెవలపర్స్ 2147 కోట్లు ఎగవేసినట్లు జాబితాలో వెల్లడించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతలయితేనేమి నిరర్థక ఆస్తులు అయితేనేమి మూడు లక్షలకోట్లు తగ్గాయి. ఒకదశలో 8.9 లక్షలకోట్లకు సైతం పెరిగినట్లుమంత్రి వివరించారు.



ఆర్‌బిఐ చేపట్టిన స్థిరాస్థి ప్రమాణాల సమీక్షతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు గణనీయంగా తగ్గి 5.41 లక్షలకోట్లకు వచ్చాయి. అలాగే బ్యాంకులు ఇప్పటివరకూ 10.1 లక్షలకోట్ల రుణాలను రద్దుచేసినట్లు తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకు భారతీయ స్టేట్‌బ్యాంకు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. రెండులక్షలకోట్ల రద్దుచేసింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు 67,214 కోట్లవరకూ ఉన్నాయి. ప్రైవేటు బ్యాంకుల్లో ఐసిసిఐ బ్యాంకు 50,514 కోట్లు హెచ్‌డిఎఫ్‌సి 34,782 కోట్లరూపాయలమేర రద్దుచేసినట్లు తేలింది. అయితే బకాయిదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రుణాల రికవరీ యంత్రాంగం ఇప్పటికే అమలులో ఉందన్నారు. సిబిఐ మూడు ఎఫ్‌ఐఆర్‌లు దాఖలుచేసిందని మెహుల్‌చోక్సీ అధినంలోని సంస్థలపై ఈ కేసులు కొనసాగుతున్నట్లు తేలింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు డిజిఎం ఫిర్యాదుపై ఈ కేసులునమోదయ్యాయి. చోక్సీ బ్యాంకును 6746 కోట్లు మోసంచేసినట్లు తేలింది. మూడో ఎఫ్‌ఐఆర్‌లో చోక్సీ ఇతరులు కలిసి ఉద్దేశ్యపూర్వకంగా మూడు బ్యాంకుల కూటమికి 375.71 కోట్లు ఎగవేసారని దీనివల్ల బ్యాంకులకు నష్టం వాటిల్లిందని ఫిర్యాదు అందింది. ఎఫ్‌ఐఆర్‌లో అనియత్‌శివరామన్ నాయర్ డైరెక్టర్ మెస్సర్స్ జిఐఎల్, ధనేశ్ వజ్రల్ సేథ్ గిల్ డైరెక్టర్, మరికొందరు పేర్లు తెలియనిప్రభుత్వ సిబ్బంది, మరికొందరు గుర్తుతెలీని వ్యక్తులపై ఈ ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసినట్లు కేంద్ర మంత్రి లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

## 65.91 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ కేసులు 66.76 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింత కలవరపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా బుధవారం నాటికి 65.91 కోట్లమందికి కరోనాసోకి 66.76 లక్షలమంది చనిపోయారు. మరో 30,083 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.17 కోట్లమందికికరోనాసోకి 19.74 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.55 కోట్ల మందివరకూ రికవరీకాగా మరో 42.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.06 కోట్లమందికి వైరసక్ష్ సోకి 15.74 లక్షలమందిచనిపోయారు. మరో 9173 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.49 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.42 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9927 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.63 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.39 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.04 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2.58 లక్షల మంది చనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకు పైగా నమోదుకాగా మరో 4.43 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.34 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,990 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

## ట్విట్టర్ సిఇఒగా వైదొలగుతా: ఎలాన్ మస్క్

**న్యూయార్క్, డిసెంబరు 21:** ట్విట్టర్ సిఇఒ బాధ్యతల్ని నిర్వహించగలిగే సమర్థుడు దొరికిన వెంటనే తాను ఆ పదవి నుంచి వైదొలగుతానని ఎలాన్ మస్క్ బుధవారం ప్రకటించారు. అయితే ఈ ప్రకటనను ఆయన కాస్త వ్యగ్యంగా పోస్ట్ చేశారు.' ఈ బాధ్యతల్ని తీసుకునే తెలివితక్కువ వ్యక్తి దొరగ్గానే నేను సిఇఒగా రాజీనామా చేస్తాను. తర్వాత నేను సాఫ్ట్‌వేర్, సర్వర్‌ల బృందాలను చూసుకుంటాను' అని ట్వీట్ చేశారు. ఇటీవల నిర్వహించిన పోల్‌లో మెజారిటీ సభ్యులు ఆయన ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం చేసిన విషయం విదితమే. పోల్ ఫలితానికి కట్టుబడి ఉంటానన్న హామీ మేరకే తాజాగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ట్విట్టర్ సిఇఒగా ఉండాలా? వద్దా అనే దానిపై నిర్వహించిన పోల్‌లో 57.5 శాతం మంది యూజర్లు మస్క్ వైదొలగాలని, 42.5 శాతం మంది మస్క్ కొనసాగాలని ఓటు వేశారు. దీంతో ఆయన నిజంగానే పక్కకు జరుగుతారా అనే అంశంపై సర్వత్రా చర్చ జరిగింది. తాజాగా ఆయన చేసిన ప్రకటనతో ఆ చర్చలన్నింటికీ తెరపడినట్లయింది. ప్రస్తుతం మస్క్ కొత్త సిఇఒ అన్వేషణను మొదలుపెట్టినట్లు సమాచారం. అక్టోబరులో ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న మస్క్, ఆ తర్వాత తీసుకున్న నిర్ణయాలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్ సిఇఒగా కొనసాగాలా? లేక వైదొలగాలా? అంటూ యూజర్ల అభిప్రాయాన్ని కోరారు. మరోవైపు ట్విట్టర్‌లో విధానపరమైన మార్పులకు సంబంధించి నిర్వహించే పోల్‌లో కేవలం ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రైబర్లు మాత్రమే పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మరోవైపు వెరిఫైడ్ ఖాతాల లేబుల్స్, బ్యాడ్జ్‌లకు సంబంధించి ట్విట్టర్ ఇటీవల కీలక వివరాలను వెల్లడించింది. బిజినెస్, ప్రభుత్వ ఖాతాలను సులువుగా గుర్తించేందుకు వేర్వేరు బ్యాడ్జ్‌లు, లేబుల్స్ ఇవ్వనున్నట్లు తెలిపింది.

## కరెన్సీ నోట్లపై కింగ్ ఛార్లెస్ చిత్రం

### నోట్లపై కనిపించే రెండో రాజు ఈయనే

**లండన్, డిసెంబరు 21:** బ్రిటన్ రాణి ఎలిజబెత్ 2 మరణం తర్వాత కింగ్ ఛార్లెస్3 ఆ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. తాజాగా రాజు ఫొటోతో కూడిన కొత్త కరెన్సీ నోట్లు అక్కడ చెలామణిలోకి రానున్నాయి. 5,10,20,50 పౌండ్ల నోట్లపై కింగ్ ఛార్లెస్ చిత్రంతో వాటిని ముద్రిస్తున్నారు. నమూనా నోట్లను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ విడుదల చేసింది. ఇవి 2024 నుంచి చెలామణిలోకి వస్తాయని, పాత




నోట్లు కూడా చెల్లుబాటు అవుతాయని తెలిపింది. కింగ్ ఛార్లెస్ 3 చిత్రంతో కూడిన బ్యాంకు నోట్లను విడుదల చేయడం గర్వంగా ఉంది. నోట్లపై కనిపించే రెండో రాజు ఈయనే. అందుకే ఇది ఎంతో అపురూపమైన క్షణం. 2024లో ఇవి చలామణిలోకి రానున్నాయి. వీటితో పాటు రాణి చిత్రం ఉన్న నోట్లు కూడా వినియోగంలో ఉంటాయి అని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ ఆండ్రూ బైలీ పేర్కొన్నారు. బ్రిటన్‌లో గతంలో బ్యాంకు నోట్లను పేపర్‌తో తయారుచేయగా కొంత కాలంగా పాలిమర్ కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారు. ఇక కొత్తగా ప్రవేశపెట్టనున్న బ్యాంకు నోట్ల ముందు భాగంతోపాటు సెక్యూరిటీ విండోలోనూ రాజు చిత్రం కనిపించేలా రూపొందించారు.

# సరిహద్దు చొరబాట్లపై చర్చ చేపట్టాల్సిందే




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత్‌చైనా సరిహద్దుల్లో తలెత్తుతున్న ఉద్రిక్తతలపై వెంటనే చర్చలుజరపాలని ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు కాంప్లెక్స్ ఆవరణలో నిరసన ప్రదర్శన

## పార్లమెంటు కాంప్లెక్స్‌లో విపక్షాల నిరసన ప్రదర్శన

నిర్వహించారు. చైనా చొరబాట్లు, ఉద్రిక్తతలపై వెంటనే చర్చను చేపట్టాలని డిమాండ్‌చేసారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ, అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరి కూడా ఈ నిరసనలో పాల్గొని నినాదాలుచేసారు. 12 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు ఈ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, జెడియు, శివసేన, డిఎంకె, ఎన్‌సిపిలు కూడా నిరసనల్లో పాల్గొని వెంటనే చర్చనుచేపట్టాలని డిమాండ్‌చేస్తూ నినాదాలు చేసారు. చైనా చేపట్టిన చొరబాట్లపై ప్రభుత్వమే జవాబుదారి అని పార్లమెంటులో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని నాయకులు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ తన మౌనం వీడాలని పట్టుబట్టారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా ప్రతిపక్షాలు ఇండోచైనా సరిహద్దు ఘర్షణలు, ఉద్రిక్తతలపై చర్చలకు డిమాండ్‌చేస్తూ వస్తున్నాయి. కొన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపిలయితే వాయిదా నోటీసులు కూడా ఉభయసభల్లో అందచేసారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌లో ఈనెల 9వతేదీ భారత్ చైనా దేశా లసైనికులమధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వాస్తవాధీనరేఖనుంచి చైనా సైనికులు చొరబడేందుకు యత్నించడంతో భారత్ సైనికులు ధీటుగా తిప్పికొట్టారు. కొందరికి ఈ ఘర్షణలో స్వల్ప గాయాలయ్యాయి.

## చైనా శ్మశానాల్లో శవాల గుట్టలు

### మరణాలు లెక్కించే నిబంధనలు మార్చిన చైనా

**చైనా, డిసెంబరు 21:** చైనాలో కరోనా వైరస్ మళ్లీ పంజా విసురుతోంది. జీరో కొవిడ్ నిబంధన ఎత్తివేశాక వేల సంఖ్యలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోయాయి. వచ్చే మూడు నెలల్లో చైనాలో 60శాతం



మందికిపైగా కరోనా బారిన పడతారని అమెరికా అంటు వ్యాధుల నిపుణుడు ఎరిక్ ఫిగెల్ అంచనా వేశారు. అదే సమయంలో కరోనా వల్ల చైనాలో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. ప్రధాన నగరాల్లోని శ్మశానవాటికలకు రోజుకు వందలాది మృతదేహాలు వస్తున్నాయని పలు వార్తా సంస్థలు పేర్కొంటున్నాయి. అయితే చైనా దేశం మాత్రం మరణాలను దాచే ప్రయత్నం చేస్తోంది. వైరస్ కారణంగా మరణాలను నమోదు చేయడానికి ఉపయోగించే ప్రమాణాలను మార్చిన తర్వాత ఈ నెల 20న కరోనా వల్ల ఒక్క వ్యక్తి కూడా మరణించలేదని చైనా బుధవారం వెల్లడించింది. చైనా ప్రభుత్వం ప్రకారం వైరస్ వల్ల కలిగే శ్వాసకోశ వైఫల్యంతో నేరుగా మరణించే వారిని మాత్రమే కరోనా మరణ గణాంకాల కింద లెక్కిస్తారు. అంటే వైరస్ ఇతర ప్రభావాల కారణంగా సంభవించే చాలా మరణాలు ఇకపై కరోనా లెక్కల్లోకి రాబోవు. ప్రస్తుతం అనేక దేశాల్లో వైరస్ ఒక కారకంగా లేదా సహకారిగా ఉన్న ఏదైనా మరణాన్ని కొవిడ్ మరణంగా పరిగణించాలని మార్గదర్శకాలు ఉన్నాయి. ఆకీన చైనా మాత్రం మార్గదర్శకాలు మార్చి కరోనా మరణాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. కరోనా వల్ల బీజింగ్‌లో సోమవారం ఐదుగురు చనిపోయినట్లు వెల్లడించగా, మార్గనిర్దేశకాలు మార్చిన తర్వాత మంగళవారం ఒక్కరు కూడా మరణించలేదని తెలిపింది. అయితే ఓవరాల్‌గా వైరస్ వల్ల ఇప్పటి వరకు 5,241 మరణాలు సంభవించినట్లు ఆ దేశ జాతీయ ఆరోగ్య కమిషన్ ప్రకటించింది. మరోవైపు దేశంలో తాజాగా 3,101 కొత్త కేసులు నమోదయ్యాయి. దాంతో ప్రస్తుతం కేసుల సంఖ్య 3,86,276కి చేరుకుంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 129, ఒకరు మృతి

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,330

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 129 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,330కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,242 మంది కోలుకోగా 3408మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,680కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,368కి చేరగా,79,87,824 మంది వరకు కోలుకున్నారు.1,48,412మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,735కి చేరింది.అందులో 67,54,759 మంది కోలుకున్నారు.71,540మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,709కి చేరింది.అందులో 40,30,130మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,322కి చేరింది.అందులో 35,56.226 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## భారత్‌కు 30 ఎంక్యూ9 యుఎస్ రీపర్‌డ్రోన్స్

### నేటి రక్షణరంగ కొనుగోళ్ల మండలిలో నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఆల్‌ఖైదా చీఫ్‌గా పనిచేసిన అయ్‌మన్ అల్‌జవహరిని మట్టుబెట్టేందుకు వినియోగించిన మానవరహిత వైమానిక వాహికలను (యుఎవి)లను రక్షణరంగం కొనుగోలుచేసేందుకు నిర్ణయించింది. అమెరికాలో అత్యంత ప్రమాదకర వెంటాడి వేటాడే ఈ మానవరహిత వాహనాలను మిలిటరీకి చేర్చేందుకు రక్షణ మంత్రిత్వశాఖ నిర్ణయించింది. వీటిని ఎంక్యూ9 రీపర్‌డ్రోన్స్ అని పిలుస్తారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన డ్రోన్లుగా వీటిని పరిగణిస్తున్నారు. ఆకస్మిక దాడులుచేయడంలో వీటికవే సాటిగా పనిచేస్తున్నాయి. ఈ డ్రోన్‌సాయంతోనే ఆల్‌ఖైదాచీఫ్ అయ్‌మన్ ఆల్‌జవహరిని అమెరికా మట్టుబెట్టిందని ప్రకటించింది. గురువారం జరిగే రక్షణరంగ కొనుగోళ్ల మండలి సమావేశం అజెండాలో వీటి కొనుగోలుప్రస్తావనను కూడా చేర్చారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉంటారు. ఆయన సహాయ మంత్రులు,త్రివిధ దళాధిపతులు రక్షణశాఖ కార్యదర్శి ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో ఉంటారు. మానవరహిత డ్రోన్‌ను నిఘా, గస్తీ, ఆగంతకులను గుర్తించడం, వెంటాడి వేటాడే పనులకు వినియోగిస్తున్నారు. భూమినుంచి లేదా ఒక నౌకపైనుంచి కూడా ఈ డ్రోన్‌ను పర్యవేక్షించే సౌకర్యం ఉంది. ప్రభుత్వం తొలివిడతగా మొత్తం 30 ఎంక్యూ9 డ్రోన్‌లను కొనుగోలుచేసి త్రివిధ దళాలకు పది డ్రోన్లచొప్పున అందచేసేందుకు నిర్ణయించింది. విదేశీ మిలిటరీ సేల్స్ మార్గంలో అమెరికా ప్రభుత్వం విదేశీ ప్రభుత్వం డీల్స్ కింద భారత్‌కు వీటిని అందచేస్తుంది. జనరల్ ఆటమిక్స్ కంపెనీ వీటిని తయారుచేస్తోంది. భారత్‌లోని త్రివిధ దళాలకు ఇలాంటి డ్రోన్ల అవసరమని కూడా ఇప్పటికే నివేదిక ఇచ్చారు. మేకిన్‌ఇండియా కిందకు తీసుకురావడానికి అమెరికా కంపెనీ నిరాకరించింది. దీనితో నేరుగా అమెరికానుంచే కొనుగోలుచేయాల్సి వస్తోంది. అంతేకాకుండా ఈడ్రోన్ల అత్యంత వ్యయంతోకూడుకున్నవి. 2017లోనే భారత నౌకాదళం రెండు ఎంక్యూలను కొనుగోలుచేసింది. హిందూ మహాసముద్రంలో గస్తీకోసం వీటిని వినియోగిస్తున్నారు. వీటి పనితీరు అద్భుతంగా ఉండటంతో భారత నౌకాదళం వీటిని పెద్ద సంఖ్యలో కొనుగోలుకు ప్రతిపాదించింది.



## భద్రతా మండలిలో సంస్కరణలు రావాల్సిందే

### సమితి శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్

**న్యూయార్క్, డిసెంబరు 21:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని ప్రక్షాళన చేయనిపక్షంలో ఇతర సంస్థలు ఓవర్‌టేక్‌చేసే ప్రమాదం ఉందని,భద్రతా మండలిని తమ గుప్పెట్లోకి ఇతర సంస్థలు తీసుకునే ముప్పు ఉందని సమితి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ వెల్లడించారు. సంక్లిష్టమైన సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉందని చెపుతూ అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాలు అంటే జి20 కూటమి లాంటి దేశాలు మరింత కీలక పాత్రపోషించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఉగ్రవాదం అరికట్టడంతోపాటు అంతర్జాతీయ వ్యవస్థను పూర్తిగా సంస్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. డిసెంబరునెలలో భద్రతా మండలికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. అయితే ఐక్యరాజ్యసమితి సంస్కరణలు అనేవి పూర్తిగా అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని సమితిలో ఇదే కష్టమైన సంస్కరణల పర్వమని ఆమె అన్నారు. సమితి భద్రతా మండలిలోని ఐదుగురు శాశ్వత సభ్యులను ఒకేవేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అలాగే శాశ్వత సభ్యులు ఎవ్వరూ కూడా వీటోచేయకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. భారత్, జపాన్, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ వంటి దేశాలు తమను భద్రతా మండలిలో శాశ్వత సభ్యులుగా నియమించాలని ఎప్పటినుంచో డిమాండ్‌చేస్తున్నాయి. వీటో అధికారాలున్న దేశాల వైఖరివల్లనే శాశ్వతసభ్యుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వస్తోంది. భద్రతా మండలిని వెంటనే ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, శాశ్వతసభ్యుల సంఖ్యను కూడాపెంచాలని, ఇది వెంటనే చేపట్టకపోతే ఐక్యరాజ్యసమితి అప్రదిష్టపాలవుతుందని, జి20 లాంటి దేశాలు కీలకపాత్ర పోషించి సమితి సంస్కరణలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. సమితిభద్రతా మండలిలో ఉన్న కొన్ని దేశాలు తాము తప్ప మరెవ్వరికీ వీటో అధికారాలు ఉండకూడదన్న లక్ష్యంతోపనిచేస్తున్నాయని, అందువల్ల వారికి భద్రతా మండలిని సంస్కరణలు చేయాలంటే ఇష్టం ఉండదని సంస్కరణలను వారు వ్యతిరేకిస్తారని అమె అన్నారు. అందువల్లనే భద్రతా మండలి సంస్కరణల ప్రక్రియ అనేది మరింత సమస్యాత్మకంగా మారుతున్నట్లు ఆమె చెప్పారు.

## మహిళలు యూనివర్సిటీల్లో చదవడంపై నిషేధం

### తాలిబన్ల మరో సంచలన నిర్ణయం





**కాబూల్, డిసెంబరు 21:** అఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వంలో మహిళా లోకంపై అణచివేత నానాటికీ పెరుగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకునే ముందు మహిళ హక్కుల కోసం పోరాడుతామని, ప్రజలకు స్వేచ్ఛాయుతమైన అరాచక పాలనతో దేశంలోని పౌరుల నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. బాలికల స్వేచ్ఛను హరిస్తూ, వారిని ఇప్పటికే ఉన్నత విద్యకు దూరం చేశారు. అనేక ఉద్యోగాల్లో మహిళలపై ఆంక్షలు విధించారు. దేశ మహిళలు బహిరంగ ప్రదేశాల్లో హిజాబ్ ధరించాల్సిందేనని ఆదేశించారు. ఈ క్రమంలో తాజాగా తాలిబన్లు మరో సంచలన నిబంధన తీసుకొచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలకు యూనివర్సిటీ విద్యను నిషేధిస్తూ తాలిబన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాలిబన్ ఉన్నత విద్యామంత్రిత్వ శాక ఆదేశాలు జారీచేసింది. మహిళా విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో చదురుకోవడాన్ని నిషేధిస్తున్నట్లు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీలకు ఉన్నత విద్యాశాఖ మంత్రి నేడా మహ్మద్ నదీమ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని తెలుపుతూ ఈ మేరకు ట్వీట్ చేశారు. న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశమై, తాలిబన్లు నిర్బంధించిన ఇద్దరు అమెరికన్లు విడుదల చేస్తున్నట్లు యుఎస్ విదేశాంగ శాఖ వెల్లడించిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. అయితే తాలిబన్ల నిర్ణయంపై అమెరికాతో పాటు ప్రపంచ దేశాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. మహిళలను ఆంక్షలకు గురిచేస్తున్న తాలిబన్లను, ఆఫ్ఘనిస్థాన్‌లోని అందరి హక్కులను గౌరవించే వరకు అంతర్జాతీయ సమాజంలో చట్టబద్ధమైన సభ్యులుగా ఉండేందుకు ఆశించలేమని విదేశ్యాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అమెరికాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

### రష్యా దాడుల తర్వాత ఆయన తొలి విదేశీ పర్యటన

**కీవ్, డిసెంబరు 21:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా బయల్దేరాడు. రష్యా దాడులు మొదలుపెట్టిన తర్వాత ఆయన తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్లారు. తన పర్యటనలో భాగంగా ఆయన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో భేటీ కానున్నారు.



అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు అక్కడి కీలక సభ్యులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ విషయాలను స్వయంగా ఆయనే వెల్లడించారు. ఇటీవలే శ్వేతసౌధం దాదాపు 2 బిలియన్ డాలర్ల విలువైన ప్యాకేజీని ధృవీకరించింది. అమెరికా ప్రకటించిన ప్యాకేజీలో పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలు కూడా ఉన్నాయి. రష్యా దాడుల నుంచి ఉక్రెయిన్ మౌలిక వసతులను కాపాడుకొనేందుకు దీనిని వినియోగించనున్నారు. దీనిపై శ్వేతసౌధం స్పందిస్తూ ఉక్రెయిన్ దళాలకు వేరే దేశంలో పేట్రియాట్ క్షిపణుల వినియోగంపై శిక్షణ ఇస్తామని పేర్కొంది. 2023 నాటికి దాదాపు 40 బిలియన్ డాలర్లకు పైగా ఉక్రెయిన్‌కు అందించే బిల్లులను అమెరికా సిద్ధం చేస్తోంది. యుద్ధం మొదలైన నాటి నుంచి మరేదేశం అందించని స్థాయిలో ఉక్రెయిన్‌కు అమెరికా సాయం చేసింది. జూన్ నుంచి నవంబర్ వరకు ఒక్క అమెరికానే 18.51 బిలియన్ డాలర్లు అందించింది. ఈసారి పేట్రియాట్ క్షిపణులతోపాటుడంబ్ బాంబ్‌లను స్మార్ట్ బాంబులుగా మార్చే కిట్‌లను కూడా ఉక్రెయిన్‌కు అందించనున్నట్లు అమెరికా అధికారులు పేర్కొన్నారు.

# విజ్ఞానవంతులు కావడానికి సాధనం పుస్తకం

## నేటి నుండి 35వ జాతీయ పుస్తక మహోత్సవం:తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 21 ప్రభాతవార్త :** విజ్ఞానవంతులు కావడానికి ఏకైక సాధనం పుస్తకం-పుస్తక పఠనమేనని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూ లూరు గౌరీశంకర్ అన్నారు. పుస్తకం ఒక ప్రశస్తిగా నిలబడడానికి కారణం, మొత్తం సాంకేతిక విప్లవాలకు జ్ఞా నకేంద్ర పుస్తకమన్నారు. పాతతరం కంటే నేటి తరం పుస్తకాలు చదవడం లేదన్నది వాస్తవం కాదని, వివిధ పుస్తక ప్రదర్శనల్లో పుస్తకాల అమ్మకాలు చూస్తే ఈ విష యం ప్రస్ఫుటం అవుతుందన్నారు. ఇందిరాపార్కు వద్ద నున్న ఎన్.టి.ఆర్ స్టేడియంలో గురువారం నుండి 2023 జనవరి 1వ తేదీవరకు సర్వమత సామర స్యం-మనుషులంతా ఒక్కటే నినాదంతో మూడువందల పుస్తక దుకాణాలు, రెండున్నర లక్షల పుస్తకాలతో హైదరాబాద్ బుక్ ఫెయిర్ పేరున 35వ జాతీయ పుస్తక మహోత్సవం ప్రతీరోజూ మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 8గంటల వరకు వివిధ సాహిత్య కార్యక్రమాలతో వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు జూలూరు గౌరీశంకర్ బుధవారం ఉదయం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని తెలం గాణ సాహిత్య అకాడమీలోని కార్యాలయం ఛాంబర్‌లో అంబేద్కర్ స్టడీ సెంటర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ప్రముఖ సాహితీవేత్త కోట్ల వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి ఏర్పాటు మీడియా సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడిం చారు. ఈ జాతీయ పుస్తక మహోత్సవం ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, డా. వి.శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డిలతోపాటు నిరంతరం చరిత్రను వ్రాసే వర్తమాన చరిత్రకారులైన రాష్ట్రంలోని అన్ని దినపత్రికల సంపాదకులు, రథసారధులు విచ్చేయనున్నట్లు గౌరీశంకర్ తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు 10లక్షలకుపైగా పుస్తకప్రియులు వచ్చే కేంద్రంగా శ్రీకారం చుట్టడానికి మ లుపు తేవడం జరిగిందన్నారు. మనం పుట్టిన, వివాహ ది నోత్సవ, వివిధ కార్యక్రమాలు తదితర వేడుకలను ఘనంగా జరుపుకొంటున్న వేళతోపాటు రాజకీయ నాయ కులకు పుస్తకాలను బహుమానంగా ఇవ్వాలని జూలూరు సూచించారు. ఇక ఈ జాతీయ పుస్తక ప్రదర్శనలో వివిధ సాహిత్య కార్యక్రమాలు ప్రతీరోజు రాత్రి 6గంటల నుండి నిర్వహించనున్నట్లు, అందులో ప్రధానంగా మతసామ రస్యంపై పాట-మానవ సంబంధాలు; కథకుల సదస్సులు; నాలుగుదశాబ్దాల హైదరాబాద్ చారిత్రక వైభ వంలో ప్రముఖ కవులు, రచయితలు, విమర్శకులతో సంభాషణ; హిందూ ముస్లిం రచయితలు వ్రాసిన మతసామరస్య జీవన సాహిత్యంపై కవిత్వం, ప్రసం గాలు-చర్చ; బహుభాషా విద్యార్థి సమ్మేళనం, కథకుల సదస్సు, జాతీయోద్యమంలో భిన్నమతాల దేశభక్తుల వీరోచిత గాథలు, సాహిత్యం; తెలంగాణ నవల కథల్లో కవిత్వంలో మతసామరస్య భావనలు తదితర కార్యక్రమా లుంటాయని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూ లూరు గౌరీశంకర్ తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ 23నుండి 31వ తేదీవరకు నిర్వహించే సాహి త్య కార్యక్రమాలను గురించి సవివరంగా తెలియజేశారు.



బుధవారం మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న జూలూరు గౌరీశంకర్, కొండా నాగేశ్వర్, కోట్ల వెంకటేశ్వర్లరెడ్డిలు



## సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్వయ పర్యవేక్షణలో కార్మికుల సంక్షేమ కార్యాచరణకు శ్రీకారం చుట్టారని తెలంగాణ సమాచార శాఖ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందువల్ల అనేక విధాలుగా కార్మికులు ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఇందులో భాగంగా సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 సంవత్సరాలు పెంపుదల, ప్రమాదవశాత్తూ మృతి చెందిన కార్మికునికి సంస్థ ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంపుదల, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌కు బదులు 25 లక్షల రూపాయలకు పెంచడం, స్వంత ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల రుణం వరకూ సంస్థ వడ్డీ చెల్లించడం, కార్మికులు, వారి తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీలో వైద్య సేవలు, కాలనీల్లోని కార్వర్టర్లకు ఎసి సౌకర్యం, ఐఐటి, ఐఐఎం చదివే వారి పిల్లల ఫీజులను సంస్థ భరించడం, మెడికల్ అన్ ఫిట్ వారికి 25 లక్షలు చెల్లింపు లేదా నెలకు 26,239 రూపాయలు చెల్లించడం, ఉద్యోగినులకు 26 వారాల ప్రసూతి సెలవులు, చైల్డ్ లీవ్, విద్యుత్ బిల్లు రద్దు, రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సదుపాయాలు, 9,444 మంది బదిలీ వర్కర్లను రెగ్యులరైజ్ చేయడం, అంబేద్కర్ జయంతి రోజు సెలవు ప్రకటించ డం, ఇంక్రిమెంట్లు ఇవ్వడం వంటి వాటిని అమలు చేస్తోందని వివరించారు. ఇక సంసథ లాభాల్లో కార్మికులకు వాటాను భారీగా పెంచిందిందని చెప్పారు. 2014లో 18 శాతం ఉండగా, ఈ ఏడాది దాన్ని 30 శాతం పెంచిందన్నారు.

## లాభాల్లో నడుస్తున్న ఆర్టీసీ: సంస్థ చైర్మన్ గోవర్ధన్



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) ప్రస్తుతం లాభాల్లో నడుస్తోందని సంస్థ చైర్మన్ బి గోవర్ధన్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 నుండి 50 డిపోలు లాభాల్లోకి వచ్చా యని చెప్పారు. హైదరాబాద్ మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో బుధవారం తెలంగాణ ఆన్ ట్రాక్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆర్టీసీపై మిరి యాల రాము పాడిన పాటలు చైర్మన్ పాటు, సంస్థ ఎండి సజ్జనార్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుకు 14 నుండి 15 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తోందన్నారు. గతంలో రోజుకు 6 కోట్ల రూపా యలు మాత్రమే వచ్చేవని, తాము తీసుకున్న చర్యల కారణంగా ఇప్పుడు ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. పండుగ సమయాల్లో అయితే 21 కోట్ల రూపాయల వరకూ భారీగా ఆదాయం సమకూరుతున్నట్లు వివరించారు. కాగా కొన్ని పాత బస్సులకు ఉన్న కలర్ పోయినా ప్రయాణికులు వాటిలోకి ఎక్కి ఆదరణ చూపుతున్నారని వెల్లడించారు. కరోనా సమయంలో ఆర్టీసీ చాలా ఇబ్బంది పడిందని చెప్పారు. కొంత మంది ఆర్టీసీలో ఏముందని హేళనగా మాట్లాడారని కాని ఇది ప్రజా రవాణా అని తెలిపారు. దీన్ని ఎంత మెరుగుపరిస్తే అంతఉపయోగపడుతుందన్నారు.తార్నక ఆసుపత్రి అధ్వా న్నంగాఉండేదని,ఇప్పుడు దాన్ని కార్పొరేట్ తరహాలో చేశామని వెల్లడించారు.

## బొగ్గు గనుల వేలం బిడ్డింగ్ గడువు పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బొగ్గు గనుల వేలం కింద ఆరవ రౌండ్‌లో 133 బొగ్గు గనుల వేలం ప్రక్రియలో భాగంగా బ్లాక్‌ల కోసం బిడ్‌లను సమర్పించేందుకు గడువును జనవరి 13వ తేదీ వరకూ పొడిగిస్తూ కేం ద్రం నిర్ణయం తీసుకుంది. బిడ్డర్ల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు కేంద్ర బొగ్గుగనుల మంత్రిత్వ శాఖ బిడ్డింగ్ గడువును పెంచినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. తొలుత బొగ్గుగనుల వేలానికి సంబంధించి బ్లాక్‌ల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో బిడ్డింగ్ దాఖలు చేసే గడువు ఈ నెల 30వ తేదీతో ముగియ నుంది. బిడ్ గడువు తేదీని పొడిగించడం కోసం అనేక విజ్ఞప్తులు బొగ్గు మంత్రిత్వ శాఖకు నామినేటెడ్ అథారిటీ కార్యాలయంలో రాత పూర్వకంగా స్వీకరించారు. కాగా ఆరవ రౌండులో బొగ్గు గనుల వేలం కింద 133 గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈ ప్రక్రియను చేపట్టింది.

## టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌పై ఉపాధ్యాయులకు అవగాహన

### టెలీకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన పాఠశాల విద్య శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 5వ తరగతి లోపు విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాల సాధనకు కోసం ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్రంలోని ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) మేళాలను నిర్వహించడంపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల విద్య శాఖ బుధవారం నిర్వహించింది. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో టీఎల్ఎం మేళా లను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యా యులకు అవగాహన కల్పించడానికి బుధవారం టీ-శాట్ విద్య ఛానల్ ద్వారా టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్ రాధారెడ్డి బుధవారం నిర్వహించారు. అవగాహన కార్యక్రమాన్ని మొదటగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని భావించినప్పటికీ ఉపాధ్యాయులందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులంతా ఇదే కార్యక్ర మంలో ఉంటే విద్యార్థులు ఇబ్బందులు పడతారని విద్యాశాఖ కార్యదర్శి పాఠశాల విద్య అధికారులకు సూచించడంతో.. కార్యక్రమాన్ని మధ్యాహ్నం వరకు కొనసాగించారు. మధ్యాహ్నం తరువాత ఉపాధ్యాయులు పాఠశాల లోని విద్యార్థులకు పాఠాలు బోధించారు.

## తల్లి బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది: ప్రభుత్వ విప్ బాల్క సుమన్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త:** తల్లి బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించిన కేసిఆర్ న్యూట్రిషన్ కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తక్కువగా ఉం డడంతో ప్రసవ సమయంలో ఆడబిడ్డలు మృతి చెందుతున్నారని దీనికి కలత చెందిన సీఎం కేసిఆర్ ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మం త్రి హరీష్‌రావు ప్రతిష్టాత్మకంగా ఈ న్యూట్రిషన్ కిట్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యా ప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఏకకాలంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కిట్ విలువ రూ. 2 వేల వరకు ఉంటుందని, ఇందులో పౌష్టికాహారాన్ని అందించే 7వస్తువులు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన వసతులను, అత్యాధునిక వైద్య పరికాలను సంక్షేమ పథకాలను పొందుపర్చడంతో ప్రసవాల రేటు పెరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే విధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ల కొతర లేకుండా నూతన వైద్యులనునియమించేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్య ఆరోగ్య వ్యవస్థ పటిష్టంగా తయారైందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని వెల్లడించారు. కుమ్రం భీం జిల్లాలోని మారుమూల ప్రాం తాల అభివృద్ధికి ప్రతీఒక్కరు కృషిచేయాలని ఈ సందర్భంగా వివరించారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలో రక్తహీనత తగ్గిటంతో పాటు పట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం కేసిఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నూతన పథకం జిల్లా వ్యాప్తంగా 4018 గర్భిణీలు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికి కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రం లోని మహిళలకు సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వీటిని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్‌ను కోరారు. ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండే విఠల్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆడబి డ్డలకు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఒక వరం లాంటిదని తెలిపారు. ఈకార్యక్ర మంపై మారుమూల ప్రాంతాల్లో గిరిజనులకు అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కర్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, ఎంపీపీ మల్లికార్జున్ యాదవన; జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మార్కెట్ కమిటి చైర్మన్ గాధవేణి మల్లేష్, నిసార్, జడ్పీటిసి అజయ్, డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, మహ్మద్, పార్టీ కార్యకర్తలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



న్యూట్రిషన్ కిట్‌ను బాలింతలకు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

## ఎపి ఉద్యోగులు మా కొద్దు

### స్పష్టం చేసిన టిఎస్ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉద్యోగులను తెలంగాణలో చేర్చుకోవద్దని తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. వీరిని చేర్చుకుంటే పదోన్నతుల వంటివి తమకు దక్కవని ఫెడరేషన్ చైర్మన్ బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరా బాద్ ఫెడరేషన్ నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 1,800 మంది ఉద్యోగులను శాశ్వతంగా తెలంగాణకు బదిలీ చేయడానికి సంబంధించిన జాబితాను ఏపి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వానికి పంపించారన్నారు. అయితే దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉద్యోగులు 1,800 మందిని శాశ్వతంగా తెలంగాణ తీసుకుంటే రాష్ట్రానికి చెందిన ఉద్యోగులకు పదోన్నతులు రావని చెప్పారు.ఇందువల్ల ఇక్కడి యువత నష్టపోతారని తెలియజేశారు. ఏపీ ఉద్యో గులవద్దని,స్థానికయువతకే ఉద్యోగావకాశాలుకల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగాడిప్యూటేషన్‌పై తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రప్రాంత ఉద్యోగు లను వారి ప్రాంతానికి పంపించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 24గంటల్లో 4కిడ్నీ సర్జరీలు

### నిమ్స్ వైద్యులకు హరీష్‌రావు అభినందనలు

**హైదరాబాద్, డిసెంబరు 21,ప్రభాతవార్త:** కేవలం 24గంటల్లోనే నలుగురికి మూత్రపిండాల శస్త్రచికిత్సలను విజయవంతం చేసిన నిమ్స్ వైద్యులను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అభినందించారు. ఈమేరకు హరీష్‌రావు ట్వీట్ చేశారు. చివరిదశలో ప్రాణాలతో పోరాడుతున్న రోగులకు కిడ్నీ సర్జరీలు చేసి ప్రాణాలుకాపాడిన వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రు ల్లో ఒక్కో సర్జరీకి రూ.10లక్షల నుంచి 15లక్షలు అయ్యే ఖర్చును నిమ్స్‌లో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చేసిందని హరీష్‌రావు పేర్కొన్నారు.

## బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యంపై దాడి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి



**హైదరాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్యంపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిపి సిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే స్వాతంత్ర్య ఉద్యమంలో బిజెపి లేదనే పచ్చి నిజం చెబితే బిజెపి వాళ్లు జీర్ణించుకోలే కపోతున్నారని అన్నారు. ఎందుకు క్షమాపణ చెప్పాలి అనేది బిజెపి వాళ్లు చెప్పాలన్నారు స్వాతంత్ర్య పోరాటంలో బిజెపి వాళ్లు లేదు అనేది వాస్తవం కాదా అన్నారు. అందువల్ల మల్లిఖార్జున ఖర్గే క్షమాపణ చెప్పాల్సిన అవసరం కంటే బిజెపి వాళ్లే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లిఖార్జున ఖర్గేను రబ్బరు స్టాంప్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఒక దళిత నేతగా ఖర్గే ఓటమని ఎరగని నాయకులు అన్నారు. మల్లిఖార్జున ఖర్గే ఎనిమిది సార్లు ఎమ్మెల్యే, మూడు సార్లు ఎంపిగా గెలవడమే కాకుండా కర్నాటకలో హోం, పరిశ్రమలు, నీటిపారుదల మంత్రి గా, సిఎల్‌పి నేతల కేంద్రంలో రైల్వే, లేబర్ మంత్రిగా, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకురాలుగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఆయన ఎన్నికల ద్వారా అత్యధిక మెజారిటీతో గెలిచి ఏఐసిసి అధ్యక్షులు, ఆయన అధ్యక్షపదవి చేపట్టిన తరువాత రెండు రాష్ట్రాల లో ఎన్నికలు జరిగితే ఒక కాంగ్రెస్, ఒకటి బిజెపి గెలిచిందన్నారు. అలాంటి వ్యక్తిని రబ్బర్ స్టాంప్ అంటారా అంటూ ప్రశ్నించారు. బిజెపిలో అమిత్ షా, మోడి తప్ప మిగిలిన వారు రబ్బర్ స్టాంప్‌లే అన్నారు. బిజెపి జాతీయ అధ్య క్షులు నడ్డా సొంత రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించిన ఘనత ఖర్గేది అన్నారు. దళితులను అవమాన పరిచే విధంగా బిజెపి వాళ్లు మాట్లాడుతున్నారన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ సిద్ధాంతాలే నేటికి కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ అంటే వ్యక్తులు కాదు సిద్దాతం అన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** బిజెపి శ్రేణులు పార్టీ సంస్థాగత నిర్మాణానికి, బలోపేతానికి మరింత కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపెల్లి మం డలం రేకుర్తి గ్రామంలోని శ్రీ సాయిమహలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా, మండల పదాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



బుధవారం బిజెపి పదాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి శ్రేణులు నిరంతరం పోరాడాలని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గల్లో ప్రతి పోలింగ్ బూత్ కమిటీలను,శక్తి కేంద్రా లను మరింత పటిష్టం చేయాలన్నారు. కేసిఆర్ పాలనతో విసిగిపోయిన ప్రజలు,మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కుటుంబ పాలనలో బంధి అయిన తెలంగాణ రాష్ట్ర విముక్తికై, బిజెపి శ్రేణులు నడుము బిగించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయా లని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాషాయా జెండా ఎగరవేయాడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ విజయవంతం కోసం కృషి చేసిన జిల్లా బిజెపి శ్రేణులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా ఇంచార్జీ పాపరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరామ కృష్ణ, కట్టంగూరి అనిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, వాసు దేవారెడ్డి, లక్ష్మీనారాయణ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెగుళ్ల బారిన మిర్చి

### దెబ్బతీస్తున్న ప్రతికూల వాతావరణం భారీగా నష్టపోతున్న రైతులు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెంలగాణలోని గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మిర్చి పంటను తెగుళ్ల దెబ్బతీ స్తున్నాయి. పంట చేతికొచ్చే సమయానికి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో రైతులు భారీగా నష్టపోతున్నారు. పంట ప్రారంభంలో బాగానే ఉన్నా పలు చోట్ల కంకర తెగులు వస్తోంది. పూత దశలో నల్లతామర, గులాబీ రంగు పురు గు, వేరుకుళ్ల తెగులు, ఎండు తెగులు వంటి వ్యాధులు విజృంభి స్తున్నాయి. అయితే తెగులుళ్ల ఎక్కువగా హైబ్రిడ్ రకాలకే వ్యాపించినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. నార్మల్ సీడ్స్, సెమీ హైబ్రిడ్‌ను వదలి కొత్తవాటినే రైతులు ఎంచుకుంటున్నారు. ఈ కొత్తవాటిలో చాలా రకాలు తెగుళ్లను తట్టుకో లేనివే ఉండడంతో నష్టం జరుగుతోంది. ప్రధానంగా కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్, జూలూరుపాడుతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని మండలాల్లోనకంకర తెగులు, నల్లతామర తెగులు ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వేరుకుళ్ల తెగులుతో మిరప మొక్క నిలువునా ఎండిపోతుంది. దీంతో పాటు ఎండు తెగులు కూడా సోకుతుందని రైతులు వాపోతున్నారు. అలాగే వేరుకుళ్ల తెగులుతో మిరప మొక్క నిలువునా ఎండిపోతుంది. టేకులపల్లి, ఇల్లందు మండలాల్లో ఈ తెగుళ్ల ఎక్కువగా కనిపిస్తోంది. పురుగు మందులు స్ప్రే చేస్తునాన తెగుళ్ల ఉధృతి ఏ మాత్రం తగ్గడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చ్లో మొక్కల ఎదుగుదలలో తేడా కన్పిస్తోందని అంటున్నారు. సుజాతనగర్ మండలం కోమిటిపల్లి గ్రామంలో ఒక రైతు తన 3 ఎకరాల్లో మిరప సాగు చేశారు. అయితే 70 రోజులు అయినా ఎదుగుదల లేకపోవడంతో తోట మొత్తం పీకేశారు. దీంతో 1.70 లక్షల రూపాయల పెట్టుబడని నష్టపోయినట్లు వాపో యారు. ఇదే విధంగా చుట్టు పక్కల గ్రామాల్లో కూడా తెగుళ్లతో 50లక్షల వరకూ పెట్టిన పెట్టుబడిని వదులుకోవాల్సి వచ్చిందని వాపోతూన్నారు. చర్ల మండలం మొగళ్లపల్లి, లింగాపురం, వీరాపురం, కొత్తపల్లి, చర్ల, సుబ్బంపేట్, కొయ్యూరు, మిడిసి లేరు, కొత్తగూడెం, సత్యన్నారాయణపురం, చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం, రావికంపాడు, తుంగారం, గానుగుల పాడు, బాలికుంట తదితర గ్రామాల్లో మిరప తోటలకు తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉంది. అలాగు నాగర్‌కర్నూలు జిల్లాలో మిర్చి రైతులు తెగుళ్లతో ఆగమాగం అవుతున్నారు. ఈ ఏడు కురిసిన భారీవర్షాలకు ఎండు తెగులు, నల్లతామర తెగుళ్ల సోకాయి. జిల్లాల్లో 6,277ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేయగా, ఇందులో తాం డూరు, తెల్కపల్లి, తిమ్మాజీపేట్, అచ్రాబాద్ మండలాల్లోనే 5,033 ఎకరాలు ఉండగా పంట నాటు వేసినప్పటి నుండి పూత దశ వరకూ బాగానే ఉన్నా కాయులు పట్టే సమయంలో తెగుళ్ల సోకాయి. దీంతో రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో భారీగా పంట నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఎండు తెగులు, నల్లతామర తెగులు సోకడంతో పురుగు మందుతు పిచికారీ చేసినా ఫలితం కనిపించడం లేదని చెబుతున్నారు.

## 24, 25న ఎస్‌టియు వజ్రోత్సవాలు

**విద్యారంగ సేవకు పునరంకితం**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం**

**ఎస్‌టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు**

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టీయూ) ఏర్పడి 75 సం వత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ నెల 24,25 తేదీల్లో హైదరాబాద్‌లో వజ్రోత్సవ వేడుక సభలను నిర్వహిస్తున్నట్టు ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్ తెలిపారు. విద్యారంగ సేవకు పునరంకితం కావా లని వజ్రోత్సవ సభల్లో తీర్మానం చేయనున్నట్టు తెలిపారు. మార్చిలో జరగబోయే హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ నియో జకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్టు తెలిపారు. వజ్రోత్సవ సభలకు సంబంధించిన వివరాలను ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వతరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం భుజంగరావు, సంఘం కార్యదర్శి పోల్‌రెడ్డితో కలిసి బుధవారం మీడి యాకు తెలిపారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్, భుజంగ రావు మాట్లాడుతూ ఎస్‌టీయూ సంఘం 1946లో ఏర్పడిందని స్పష్టం చేశారు. తమ సంఘానికి స్వాతంత్ర్యం రాకముందే నిజాం నవాబుల కాలంలోనే 1947 జూన్ 9 నుంచి అధి కారిక గుర్తింపు కొనసాగుతోందన్నారు. ఎస్‌టీయూ మహాసభలకు ముఖ్యమంత్రులు ఎంతోమంది హాజరైన చరిత్ర ఉందన్నారు. తమ సమావేశాల్లో రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణన్ కూడాపాల్గొన్నారని గుర్తు చేశారు. సంఘం ఏర్పడి 75 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 24, 25 తేదిల్లో వనస్థలిపురంలో వజ్రోత్సవ సభలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వజ్రోత్సవ వేడుకల్లో మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎస్ నిరంజన్‌రెడ్డి, మహమూద్ అలీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపా ధ్యక్షులు బి వినోద్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏపీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యరంగ సేవకు ఉపాధ్యాయుల శ్రేయస్సుకు తమ సంఘం చిత్తశుద్ధితో పునరంకితం అవుతుందని తెలి పారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్రం లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా భుజంగరావును ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచే యనున్నట్టు తెలిపారు. ఇప్పటికే మూడు ఉమ్మడి జిల్లాల్లోని అన్ని విద్యా సంస్థల్లోని ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించి నట్టు తెలిపారు. తాము తప్పకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తమ సంఘం తరపున 1958లోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కాళోజీ నారాయణరావు ఎన్నికయ్యారని గుర్తు చేశారు.




## ఎంపికైన సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌కు 27 నుంచి 29 వరకు కౌన్సెలింగ్

### వెంగళరావ్‌నగర్‌లోని ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యు కార్యాలయంలో నిర్వహణ: పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టు లకు సంబంధించిన సెలక్షన్ లిస్టు విడుదలయిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఎంపికైన వైద్యులకు ఈ నెల 27 నుంచి 29 వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ డాక్టర్ జి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీజోన్-1ను ఆప్షన్‌గా ఇచ్చిన అభ్యర్థులు ఈ నెల 27, 28 తేదిల్లో వెంగళరావ్ నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాల యంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు తెలి పారు.మల్టీజోన్-2లో 29న కౌన్సెలింగ్ నిర్వహిం చనున్నట్టు ప్రకటించారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఈ ఏడాది జూన్‌లో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ప్రకటించిన పోస్టుల కోసం 4,803 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో నవంబర్‌లో మెరిట్‌లిస్టును ప్రకటించింది. అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసిన అనంతరం అందులో 969 పోస్టులకు గానూ.. 950 మంది సెలక్షన్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. ఈ పోస్టులు డైరక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌తోపాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్(ఐపీఎం)లో ఉన్నాయి. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో 734 పోస్టులు, వైద్య విధాన పరిషత్‌లో 209.. అలాగే ఐపీఎంలో 7 పోస్టులు మొత్తం 950 పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్టును రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అందులో పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబం ధించిన 734 మందికి ఈ నెల 27 నుంచి 29 వరకు కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్టు పబ్లిక్ హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు.

# హైదరాబాద్‌లో శాంతిభద్రతలు భేష్



మాదకద్రవ్యాల నివారణలో మెరుగైన ఫలితాలు

మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం

సైబర్ నేరాల నివారణకు ప్రతీ పోలీసు స్టేషన్‌లో ఒక విభాగం

నేరగాళ్లకు శిక్షల శాతం 70కి పెరుగుదల, సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉక్కుపాదం

వార్షిక మీడియా సమావేశంలో కొత్వాల్ ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు21, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరంలో ఈ ఏడాది శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, అన్ని రకాల ఉత్సవాలు, వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని సిటీ కొత్వాల్ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చడంలో చాలావరకు సఫలమయ్యామని, ఈ క్రమంలో నలుగురు కరుడుగట్టిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల స్మగ్లర్లు పిడి కింద జైల్లో మగ్గుతున్నారని ఆయన వెల్లడించారు. జంట నగరాలలో మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తామని, సైబర్ నేరాల నివారణకు ప్రతీ పోలీసు స్టేషన్‌లో ఒక ప్రత్యేక విభాగం వుండేలా చూస్తామని బుధవారం జరిగిన సిటీ పోలీసు విభాగం వార్షిక మీడియా సమావేశంలో ఆయన చెప్పారు. నగర పోలీసు విభాగం చరిత్రలో తొలిసారిగా 70 శాతం కేసుల్లో నేరగాళ్లకు శిక్షలు పడ్డాయని, సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని ఆనంద్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇదే తరహాలో పోలీసింగ్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

జంట నగరాలలో ఈ ఏడాది పోలీసు శాఖకు అన్ని కలిసి వచ్చాయని కమిషనర్ ఆనంద్ తెలిపారు. అంతకు ముందు రెండేళ్ల పాటు కరోనా కారణంగా పండగలు, ఉత్సవాలు కళావిహీనంగా వుండగా ఈ ఏడాది దీనికి విరుద్ధంగా కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో అన్ని వేడుకల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. శాంతి భద్రతల పరంగా ఎక్కడా ఎలాంటి ఘటనలు జరగలేదని, అంతర్జాతీయ, జాతీయస్థాయి ప్రముఖులు పాల్గొన్న కీలకమైన కార్యక్రమాలకు బందోబస్తు సవ్యంగా సాగాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో మాదకద్రవ్యాలను పూర్తిగా ఏరిపారేయాలని సర్కారు నిర్ణయించిన మీదట డ్రగ్స్ స్మగ్లర్లతో పాటు వారి వినియోగదారులు, స్థానికంగా వుండే చోటా నేరగాళ్ల భరతం పడుతున్నామని, ఈ విషయంలో ఇప్పటికే మెరుగైన ఫలితాలు సాధించామని ఆయన అన్నారు. గోవాకు చెందిన పేరుమోసిన స్మగ్లర్ ఎడ్విన్, తమిళనాడుకు చెందిన బాల మురుగన్ సహా నలుగురు స్మగ్లర్లను అనేక కష్టాలకు ఓర్చి అరెస్టు చేయడంతో పాటు వారిపై పిడి యాక్టు నమోదు చేసి ఏడాది పాటు జైల్లో వుండేలా చేశామని ఆయన అన్నారు. నగరంలో మాదకద్రవ్యాలు కట్టడికి మరింత కఠినంగా వుంటామని, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారికి పునరావాస కేంద్రాలకు తరలించి మామూలు వ్యక్తులుగా మారుస్తున్నామని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయాలకు సంబంధించి దేశ, విదేశాలకు చెందిన వెబ్‌సైట్లు నెట్ వర్కును ఛేదించామని కమిషనర్ తెలిపారు. మాదకద్రవ్యాల కట్టడికి ఏర్పాటు చేసిన నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ భేషుగ్గా పనిచేస్తోందని ఆయన కితాబునిచ్చారు. ఈ ఏడాది హత్యలు, బందిపోటు దొంగతనాలు, స్నాచింగ్ వంటి తీవ్రమైన నేరాలు తగ్గాయని, ఈ తరహా నేరాలకు పాల్పడిన వారు ఎక్కడదాక్కున్నా వదలకుండా వేటాడి పట్టుకోవడంతో పాటు వారికి శిక్షలు పడేలా చూస్తున్నామని ఆయన చెప్పారు. ఈ క్రమంలో నేరగాళ్లకు శిక్షలు పడే శాతం తొలిసారిగా 70కు పెరిగిందని, ఇది ఒక రికార్డుగా వుందని ఆనంద్ తెలిపారు. ఇక చోరీ సొత్తుల రికవరీ శాతం 62 శాతానికి పెరిగిందని, ఇది కూడా ఒక రికార్డుగా ఆయన తెలిపారు. సైబర్ నేరాల గురించి కమిషనర్ మాట్లాడుతూ ఇవి ఇప్పుడు దేశ వ్యాప్తంగా సవాల్‌గా మారిందని అన్నారు. సైబర్ నేరాలు పెరిగాయని ఆయన అంగీకరిస్తూనే ఈ తరహా కేసుల్లో డిటెక్షన్ కేవలం పది శాతం మాత్రమే వుందని తెలిపారు. గత ఏడాది ఇది నాలుగు శాతంగా వుందని, భవిష్యత్తులో ఇది మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నివారణకు ప్రజలు మరింత చైతన్యం కావాల్సిన అవసరం వుందని ఆయన అన్నారు. సైబర్ నేరాల నివారణకు ప్రతీ పోలీసు స్టేషన్‌లో తప్పనిసరిగా ఒక విభాగం వుండేలా చూస్తామని, ఇదే సమయంలో ఈ తరహా నేరాల విచారణకు పోలీసులకు మరింత శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. నగరంలో నిత్యం వంద ఎఫ్ఐఆర్‌లు నమోదవుతుంటే ఇందులో పది ఎఫ్ఐఆర్‌లు సైబర్ నేరాలకు సంబంధించినవే వుంటున్నాయని ఆయన అన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థల నిర్వాహకులు అప్రమత్తంగా వుండాలని, ఏ మాత్రం ఏమరపాటుగా వున్నా మహేష్ బ్యాంకు తరహాలో మోసపోవడం ఖాయమని ఆయన తెలిపారు. సోషల్ మీడియా ద్వారా రాజకీయ నాయకులపై వస్తున్న పోస్టింగులపై తమకు అనేక ఫిర్యాదులు అందాయని, ఈ తరహా వ్యవహారాలను ఎంతమాత్రం సహించేది లేదని ఆయన అన్నారు. ఈ విషయంలో పోలీసులు కఠినంగా వుంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ తరహా నేరాలపై ఇప్పటి వరకు 94 కేసులు నమోదు చేశామని ఆయన చెప్పారు. ఇందు కోసం స్మాష్ అనే ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు కమిషనర్ తెలిపారు. ఆర్థిక నేరాలు పెరిగాయని, ఈ విషయంలో అందరు అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. మహిళలపై నేరాల నివారణకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు. షీబృందాలను మరింత పటిష్టం చేయడంతో పాటు మహిళల రక్షణ కోసం వున్న భరోసా కేంద్రాలను మరిన్ని పెంచేలా చూస్తామని ఆయన అన్నారు. ట్రాఫిక్ విభాగం ఇదివరకటిలా కాకుండా ప్రజలకు మరింత మేలు చేకూర్చేలా పనిచేస్తోందని కమిషనర్ తెలిపారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది చలాన్ల విధింపు 40 శాతానికి తగ్గాయని ఆయన తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ఎక్కడా ఎలాంటి సమస్యలు వుండవని ఆయన స్పష్టం చేశారు. నగరంలో ఈ ఏడాది కొత్తగా 50 వేల సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, ఇప్పటికే వున్న వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవి సక్రమంగా పనిచేసేలా చూస్తున్నామని ఆనంద్ తెలిపారు. సిటీ టాస్క్‌ఫోర్స్ నేరగాళ్ల పీచమ ణచడంలో మంచి ఫలితాలను సాధించిందని ఆయన అన్నారు. నగర పోలీసు విభాగంలో క్రమశిక్షణను మీరిన 61 మందిని డిస్మిస్ చేశాయని, ఈ విషయంలో ఎవరికి మిన హాయింపు లేదని ఆయన చెప్పారు. సిటీ పోలీసు విభాగం మొత్తం మీద ఈ ఏడాది మెరుగైన ఫలితాలనే అందుకుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), జాయింట్ సిపిలు కార్తికేయ (సాయుధ బలగం), గజారావు భూపాల్ (సిసిఎస్), ఎం. రమేష్ (పరిపాలన) శాంతి భద్రతల డిసిపిలు జోయల్ డేవిస్, సాయి చైతన్య, చందనదీప్తి, సునీల్ దత్, ట్రాఫిక్ డిసిపిలు ప్రకాశ్‌రెడ్డి, కరుణాకర్, టాస్క్‌ఫోర్స్ డిసిపిలు రాధా కిషన్‌రావు, వక్కలగిత్తదితరులు పాల్గొన్నారు.

**ఎండలోనే గంటన్నర పాటు మీడియా సమావేశం: ఇబ్బంది పడ్డ అధికారులు, మీడియా సిబ్బంది**

కాగా ఈ మీడియా సమావేశం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగింది. ఉదయం 11.45 గంటలకు మొదలైన మీడియా సమావేశం గంటన్నరకు పైగా సాగింది. ఆ సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా వుండడంతో పలువురు అధికారులతో పాటు మీడియా సిబ్బంది కొంత ఇబ్బందులకు గురయ్యారు. లాన్‌లో కనీసం టెంట్ కూడా వేయకుండా సహజ సిద్ధంగా వుండేలా సమావేశం నిర్వహించగా ఆ సమయంలో ఎండ వేడి ఎక్కువగా వుండడంతో పలువురు ఇబ్బందులకు గురయ్యారు. కాగా గత ఏడాది మీడియా సమావేశం ట్యాంక్‌బండ్‌లోని బుద్ధ విగ్రహం వద్ద అప్పటి కొత్వాల్ అంజని కుమార్ నిర్వహించగా అప్పుడు కూడా చిక్కటి ఎండ కాయడం గమనార్హం.

# బిఆర్ఎస్ ఏర్పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు గొడ్డలిపెట్టు

## రాష్ట్ర ప్రయోజనాలకు ప్రమాదం

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ కుటుంబం తమ రాజకీయ ప్రయోజనాలకు రాష్ట్ర ప్రయోజనాలకు పణంగా పెట్టి ఎంతకైనా తెగిస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ కేవలం తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉండదన్నారు. కొత్తగా ఏర్పడే ఆంధ్రారాష్ట్రవైపు మొగ్గ చూపే అవకాశముటుందన్నారు. టిఆర్ఎస్ అయితే కేవలం తెలంగాణ ప్రయోజనాలకే కట్టుబడి ఉంటుందని తెలంగాణ ప్రజల భావించినందుకునే, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన 2014 ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ కంటే టిఆర్ఎస్ వైపు ప్రజలు మొగ్గ చూపారన్నారు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయ విస్తరణ ఆకాంక్షలతో బిఆర్ఎస్ ఏర్పాటుతో తెలంగాణ ప్రజల నమ్మకాన్ని నమ్ముచేయడాకి సిద్ధమయ్యారు. ప్రజల శ్రేయస్సుకు గండి కొట్ట బోతున్నారన్నారు. గతంలో ఆంద్రోళ్ల పార్టీలకు ఇక్కడేమి పని అన్న కెసిఆర్ ఇప్పుడు రాష్ట్రంలో బిఆర్ఎస్ శాఖకు ఎలా ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటికే ఇరు రాష్ట్రాలమధ్య అనేక సమస్యలున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రములో తమ ఉనికి కోసం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కెసిఆర్ తాకట్టు పెట్టారని నమ్మకమేముందన్నారు. తెలంగాణ జాగృతి పేరుపెట్టుకుని కెసిఆర్ కూతురు చేస్తున్న లిక్కర్ దందాలు ఇప్పటికే బయటపడి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ లిక్కర్ దందాను దేశ వ్యాప్తము చేయడానికి బిఆర్ఎస్ ఏర్పాటుచేశారా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ జాగృతి ముసుగులో జరుగు తున్నా దందా లివ్వేనా? అన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ ఏర్పాటు చేసి చంద్రబాబు దింపుడు కళ్లెం ఆశలు రేపారన్నారు. తెలంగాణా ప్రజల కెసిఆర్, చంద్రబాబు, కుతంత్రాలను తిప్పికొట్టి రాబోయే ఎన్నికలలో తగు గుణపాటం చెప్తామన్నారు.

# మళ్లీ కరోనా ముప్పు?

≫ యూరోపియన్ దేశాలు బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, డెన్మార్క్ వంటి దేశాల్లోకూడా వీటిని గుర్తించినట్లు వెల్లడి అయింది. చైనాలో కేసులు ఆకస్మికంగా పెరగడంతో ఇతర దేశాల్లోకూడా వైరస్ వ్యాప్తిపెరిగింది. కొరియా, బ్రెజిల్, అమెరికాల్లో కూడా భారీగాపెరుగుతున్నట్లు గుర్తించిన దేశాలు జన్యు విశ్లేషణలకు ఆదేశించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అధ్యక్షతన ఉన్నత స్థాయి కొవిడ్ సమీక్ష జరిగింది. సమీక్షలో నీతిఆయోగ్ సభ్యుడుడా.పాల్, ఐసిఎంఆర్ చీఫ్, ఇన్సాకాగ్ ఛైర్మన్, ఇతర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొవిడ్ వైరస్ పూర్తిగా అంతరించిందని భావించవద్దని రాష్ట్రాల్లో మాస్కులు, శానిటైజర్ల వినియోగంపెంచాలని ఆదేశించారు. జనసమూహాలను అనుమతించవద్దని కోరారు. రాష్ట్రాలు అనుమానిత కేసుల నమూనాలనను జన్యువిశ్లేషణలకు ఇన్సాకాగ్‌కు పంపించాలని మంత్రి ఆదేశించారు. దేశం మొత్తంగా కేసులు పెరుగుతున్నాయని, నిరంతర నిఘా కొనసాగించాల్సిన అవసరం ఉందని, కొత్తకొత్త వేరియంట్లు వస్తున్న సందర్భంగా నిరంతర పర్యవేక్షణ తప్పదని నిపుణులు మంత్రికి సూచించారు. బిఎఫ్7 అనే ఉపవేరియంట్ ఒమిక్రాన్ వేరియంట్ బిఎ5లో ఉపవేరియంట్‌గా వస్తోంది. అయితే అత్యంతశక్తివంతమైన ఉపవేరియంట్ అని సత్వరమే వ్యాప్తిచెందుతుందన్నారు. మరోసారి కొవిడ్‌సోకే ప్రమాదం కూడా ఉందని, డబుల్‌డోసులు, బూస్టర్‌డోసులు వేసుకున్నా మళ్లీ సంక్రమించే ప్రమాదం ఉందని కేంద్రం హెచ్చరించింది. ఆరోగ్యనిపుణులు డా.రాజీవ్‌జయదేవన్ మాట్లాడుతూ ఒమిక్రాన్ దేశంలోప్రవేశించిన తర్వాత చిన్నచిన్న వేరియంట్లుకూడా సోకుతున్నాయి. బిఎ2,బిఎ5వేరియంట్లు అన్నింటికంటేశక్తివంతమైనవిగా గుర్తించారని, బిఎ5.1.7, బిఎఫ్7 వేరియంట్లు బిఎ5లో ఉపవేరియంట్లుగా వచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఎయిర్‌పోర్టుల్లో స్క్రీనింగ్ పెంచాలని, దేశవ్యాప్తంగా కరోనా పరీక్షలు కూడా పెంచాలని కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ ఆదేశాలు జారీచేసారు. భారత్‌లో కొత్తగా 129 కొత్తకేసులు నమోదయ్యాయి. కొత్తగా క్రియాశీలకేసులు 3408గా ఉన్నాయి. దేశంమొత్తం మీద ఇప్పటివరకూ గడచిన 24 గంటల్లో కేవలం ఒక్కరు మాత్రమే చనిపోయినట్లు కేంద్రం ప్రకటించింది.

**రాహుల్ జోడోయాత్రకు కేంద్రం హెచ్చరిక**

దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జనసమూహం అత్యధికంగా వస్తున్న రాహుల్ జోడోయాత్రను నిలిపివేయాలని లేదా వాయిదా వేసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ నోటీసులు జారీచేసింది. భారత్‌జోడోయాత్రపరంగా రాహుల్‌కు ప్రజలనుంచి ఆదరణ కూడా పెరుగుతున్న మాట నిజమే. అయితే ఆరోగ్యభద్రత ప్రమాణాల దృష్ట్యా కేంద్ర మంత్రి సమీక్షలోకూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. వాయిదా వేసుకోవడమే మేలని పార్టీ కార్యాలయానికి నోటీసును పంపించడంతో కాంగ్రెస్‌నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ముందు దేశంలోని ఎయిర్‌పోర్టుల్లో నెలకొన్న పరిస్థితిని సమీక్షించాలని, అక్కడి రద్దీతోనే కేసులు ఎక్కువవుతున్నట్లు హితవుపలికారు. మూల హేతువయిన కేంద్రాలను వదిలేసి కావాలనే రాజకీయం చేస్తూ జోడోయాత్రపై వివక్ష చూపిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

# టిడిపికి పూర్వవైభవం

≫ కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోశారు. రాబోయే 40 ఏళ్లకు సరిపడా నాలెడ్జిని నేటి యువతకు అందిస్తున్నానని, ఇదే స్ఫూర్తి విజన్ 2020లో ఐటీ నిర్మాణానికి పునాదులు వేసిన ఘనత టీడీపీ హయంలోనే జరిగిందన్నారు. తెలంగాణలో ఎస్ఆర్ఎస్‌పి, దేవాదుల, నాగార్జునసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి పునాదులు వేసింది నేనేనని అన్నారు. భద్రాచలం కరకట్ట నిర్మాణానికి ఆనాడు 50కోట్లను కేటాయించడం వల్ల గోదావరి వరదలకు భద్రాచలం నేడు సురక్షితంగా ఉందని ఆయన గుర్తుచేశారు. ఔటర్ రింగ్‌రోడ్డు, సూర్యాపేట హైవే నిర్మాణాలు, సైబరాబాద్, హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వంటివి నా హయంలోనే పూర్తి చేశానని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు ఏం కావాలో వాటిని ఆచరణలో చేసి చూపించానని, అయితే ఐటీ రంగాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బిల్‌గేట్స్ వంటి వారిని కూడా మెప్పించి విప్లవాత్మకమైన టెక్నాలజీని ప్రవేశపెట్టానని అన్నారు. బిల్‌గేట్స్ కనీసం నాకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని, మందు పార్టీకి ఆహ్వానిస్తే తనను తాగుబోతు అంటారని కనీసం ఆ పార్టీకి కూడా వెళ్లలేదని, టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు పది నిమిషాల గడువు కావాలని ఆనాడు బిల్‌గేట్స్‌తో అడిగితే దానికి అంగీకరించి తనతో సంభాషించి బిల్‌గేట్స్ చేత శభాష్ అనిపించుకున్నానని పేర్కొన్నారు. కానీ కొందరు నాకంటే వయసులో చిన్నవారు ముఖ్యమంత్రి అయ్యారని, నేను ముఖ్యమంత్రి అయ్యాక పుట్టిన వారు నేడు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని వారికి కనీసం ఐటీ రంగంపై అవగాహన లేదని పరోక్షంగా ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి ఆరోపించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని అవహేళన చేస్తున్నారని అటువంటి వారికి ఖమ్మం బహిరంగ సభతో వారికి సమాధానం దొరుకుతుందని అన్నారు ఖమ్మంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తల బలం చూసి ఎప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిపోయినవారు తిరిగి రావాలని, టీడీపీని బలోపేతం చేయటంలో ముందు ఉండాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్న గర్వంగా ఉండాలని టీడీపీ ఆశిస్తుందని, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలని ఆనాడు నందమూరి తారక రామారావు కోరారని, అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. శక్తివంతమైన యువత భారతదేశంలో ఎక్కువగా ఉందని, సంపద సృష్టించడంలో వారు కీలకపాత్ర పోషిస్తారని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసి రెండు తెలుగు రాష్ట్రాలను ఒకటి రెండు స్థానాల్లో నిలబెట్టేందుకు నా వంతు ప్రయత్నాలు చేస్తున్నానని వివరించారు. సెల్‌ఫోన్ వాడకం ఎక్కువగా చేసేందుకు ఆనాడు నా హయంలోనే జరిగిందని, దానిని ఎవరు మర్చిపోవద్దని, భార్యను విడిచి భర్త, భర్తను విడిచి భార్య ఉంటుందేమో గాని, వారు ఇద్దరు మాత్రం సెల్‌ఫోన్ వదలడం లేదని అన్నారు. టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పట్టిష్టం చేయటంలో ఆ నాడు విజన్ 2020లో భాగంగా ముందుచూపుగా అభివృద్ధికిబాటలు వేశానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టిడిపికార్యర్తలు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యేలు లేకపోయిన, ఎంపీలు లేకపోయినా మిమ్మల్ని నాయకులుగా తయారు చేస్తానని అందుకు మీరు సిద్ధమా అని కార్యకర్తల్లో జోష్ నింపారు. తెలంగాణ ప్రభుత్వం పైనా, అటు మోడీ, ఇటు జగన్‌మోహన్‌రెడ్డిపైన ఎటువంటి వంటి విమర్శలు చేయకుండానే చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్ బ్యూరో సభ్యులు రాయల చంద్రశేఖర్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, టీడీపీ నేతలు ప్రసన్న, భూపాల్‌రెడ్డి, వాసిరెడ్డి రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు గర్భిణులకు పంపిణీ

## 9 జిల్లాల్లో కిట్స్ పంపిణీ

## కామారెడ్డి నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం ప్రారంభించారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి హరీష్ రావు వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిలాల్లోన్ల కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్ పంపిణీని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి హరీష్ రావు కామారెడ్డి నుంచి వర్చువల్‌గా ప్రారంభించగా.. మిగిలిన 8 జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మతాశిశు సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కేసీఆర్ కిట్స్‌ను అందిస్తున్న రాష్ట్ర సర్కార్.. ఇప్పుడు కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లకు రూపకల్పన చేసి..ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు 9 జిల్లాల్లో కిట్లు పంపిణీ చేశారు. అత్యధికంగా ఎనీమియా(రక్త హీనత) ప్రభావం ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రికొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రురంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్, వికాకారాబాద్ జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌న పంపిణీ చేశారు. రాష్ట్రంలోని 9 జిల్లాల్లో 1.25 లక్షల మంది గర్భిణీలకు ఈ కిట్స్‌ను పంపిణీ చేయనున్నారు. గర్భిణీలకు రెండు విడతల్లో 2.50 లక్షల కిట్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇందు కోసం రూ. 50 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్‌ల పోషకాహారం ద్వారా అందించి రక్తహీనత తగ్గించడం, హీమోగ్లోబిన్ శాతం పెంచడం నూట్రీషన్ కిట్ల లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో కిట్‌ను రూ. 1962తో రూపొందించి, కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. గర్భిణీలకు 13 నుంచి 27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఒకసారి.. 28 నుంచి 34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో రెండోసారి ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుంది. 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌ను పంపిణీ చేయనుంది.



బుధవారం కామారెడ్డిలో కెసిఆర్ కిట్స్‌ను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

ఎనీమయా నివారించడం వల్ల మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. ఈ నెలలో కేంద్ర ప్రభుత్వ శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేన ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో మాతృ మరణాల రేటు 2014లో 92 ఉండగా.. ప్రస్తుతం 43కి తగ్గింది. మాతృ మరణాలను తగ్గించడంతో దేశంలో 3వ స్థానంలో నిలిచింది. ఈ సంఖ్యను మరింత తగ్గించేందుకు గానూ కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్ పథకాన్ని అమలు చేస్తుంది. తొలిదశలో భాగంగా గర్భిణుల్లో ఎనీమియా ప్రభావం ఎక్కువగా ఉన్న 9 జిల్లాల్లో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుంది. 9 జిల్లాల్లో ఎనీమియా శాతం.. ఆదిలాబాద్-72, భద్రాద్రి కొత్తగూడెం- 75, జయశంకర్ భూపాలపల్లి- 66, జోగులాంబ గద్వాల్- 82, కుమ్రుంభీం అసిఫాబాద్- 83, ములుగు- 73, నాగర్‌కర్నూల్- 73, కామారెడ్డి-76, వికారాబాద్- 79 శాతంగా ఉంది. ప్రభుత్వం పంపిణీ చేయనున్న కేసీఆర్ నూట్రీషన్ కిట్స్‌లో.. కిలో నూట్రీషన్ మిక్స్ ఫొడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, ఒక కప్పు, ఒక ప్లాస్టిక్ బాస్కెట్ ఉంటాయి.

# అన్నా! మాట జారకు

≫ బదులిచ్చారు. తొలుత రాజగోపాల్‌రెడ్డి ట్విట్టర్‌లో...' కవిత పేరును చార్జ్‌షీట్‌లో 28 సార్లు ప్రస్తావించారు' అని ఆమెను ఉద్దేశించి ట్వీట్ చేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ...' రాజగోపాల్ అన్నా... తొందర పడకు... మాట జారకు. 28 సార్లు నా పేరు చెప్పించినా... 28వేల సార్లు చెప్పించినా... అబద్ధం నిజం కాదు. ట్రూత్ విల్ ప్రివెయిల్' అని కవిత కౌంటర్ ఇచ్చారు. కవిత ట్వీట్ చేశారు. కవిత ట్వీట్‌పై మళ్లీ రాజగోపాల్‌రెడ్డికూడా గట్టిగానే బదులిచ్చారు.' నిజం నిప్పులాంటిది చెల్లెమ్మా... నువ్వు లిక్కర్‌స్కామ్ ఉన్నది నిజం. మునుగోడు ఉప ఎన్నికలో నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక పారదర్శకంగా టెండర్ ద్వారా వచ్చిన రూ.18వేల కోట్ల విషయంలో నాపై విషప్రచారంచేసి నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీశారు. రాబోయే రోజుల్లో అవినీతిమయమైన కల్వకుంట్ల కుటుంబం అంతా జైలుకి వెళ్లడం ఖాయం' అని పేర్కొనా న్నరు.

**మాణికం ఠాగూర్‌కు కవిత కౌంటర్**

మరోవైపు కాంగ్రెస్ రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాగూర్ చేసిన విమర్శలపైనా కవిత స్పందించారు. తనపై వచ్చిన నిందలన్నీ బోగస్, తప్పు అని ట్విట్టర్‌లో ఆమె పేర్కొన్నారు. బిజెపి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడు తోందని... తన నిబద్ధతను కాలమే నిరూపిస్తుందని వ్యాఖ్యానించారు. బిజెపి రైతు వ్యతిరేక, పెట్టుబడిదారుల అనుకూల విధానాలను బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎండగడుతున్నందునే భయపడుతున్నారన్నారు.

# రుషికొండ తవ్వకాలపై కమిటీ వేస్తాం

## ప్రకటించిన ఎపి హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రుషికొండపై జరుగుతున్న పనులను పరిశీలించేం దుకు తామే ఒక కమిటీని నియమిస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అనుమతికి మించి తవ్వకాలను రుషికొండలో జరుపుతున్నారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన కార్పోరేటర్ మర్తి యాదవ్‌లు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. కమిటీపై ఉన్న అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్లును హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు, నిర్మాణ భవనాలపై ఫిల్డ్ లెవల్‌లో పరిశీలనకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పనులను పరిశీ లించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంప పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలానియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. తాజాగా కమిటీ సభ్యుల నియామ కాన్ని సమర్థిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ధర్మా సనం పిటిషన్‌పై విచారణ జరిపింది. రుషికొండ తవ్వకాలపై కమిటీని నియమిస్తున్నట్లు తెలిపింది.

# వడ్డీకాసులవాడి ఖజానాలో విదేశీ కరెన్సీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఖజానాలో విదేశీ కరెన్సీ భారీగా చేరుతోంది. వడ్డీకాసులవాడుగా ఖ్యాతిచెందిన శ్రీనివాసుడిదర్శనం కోసం ప్రతిరోజూ లక్షమంది వరకు దేశవిదేశాల నుంచి భక్తులు తిరు మలకు వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలను హుండీలో సమర్పించుకుంటారు. ఇలా సమర్పించిన వాటిలో విదేశీ కరెన్సీ కూడా భారీగా ఉంది. ఈ హుండీ ఆదాయాన్ని ఏరోజుకారోజు పరకామణికి తరలించి మరుసటి రోజు లెక్కిస్తారు. లెక్కించి నాణేలు, కరెన్సీనోట్లను ఒకవైపు, విదేశీ కరెన్సీ మరోవైపు నిల్వఉంచుతారు. చిల్లర నాణేలను నిల్వఉంచే గోదాముకు తరలిస్తారు. నోట్లను ప్రతిరోజూ బ్యాంకుల్లో జమచేస్తారు. ప్రతి ఏడాది టిటిడి వార్షిక బడ్జెట్ 3,200 కోట్ల రూపా యలు పైమాటే అయినా ఇందులో భక్తుల కానుకల రూపంలో హుండీ ద్వారానే సుమారు 1200 కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో విదేశీ కరెన్సీ కూడా ఉంది.

# జనవరి 26 నుంచి ఎపిలో ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జనవరి 26 నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేదం అమలు చేస్తామని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ సమీర్‌శర్మ స్పష్టం చసారు. ఫ్లెక్సీల విషయంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించే ఈ నిషేదం అమలులో ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అవగాహనకోసంబ్యానర్లు ప్రింటింగ్, తయారీ దారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తాము నిర్వహించ వర్క్‌షాపులో అభ్యంతరాలను ఫ్లెక్సీదారులు నివృర్తి చేసుకోవచ్చు నన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫ్లెక్సీదారులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నయ మార్గం చూపిస్తా మన్నారు. ప్రభుత్వం కేంద్ర నిబంధనలను అనుసరిస్తున్నామని చెబుతున్నా, అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఫ్లెక్సీ తయారీలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో సిఎం జగన్ జోక్యం చేసుకోవాల న్నారు. నూతన విధానం తమ జీవితాలపైన పిడుగులాంటిదని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఎముకలు కొరికేస్తున్న చలి

## మన్యంలో మరింత పడిపోయిన ఉష్ణోగ్రత

**పాడేరు, డిసెంబరు 21,ప్రభాతవార్త :** అల్లూరి మన్యంలో గత వారంరోజులుగా ఉష్ణోగ్రత తగ్గుతూ చలితీవ్రగా ఎక్కువయింది. దీంతో మన్య ప్రజలు చలికి తట్టుకోలేకపోతున్నారు. గత వారం రోజు లుగా ప్రతీ రోజూ మధ్యాహ్నం నుంచే చలి గాలులు వీయడంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతు న్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనచోదకుల చేతులు చలి తీవ్రతకు తిమ్మెర్లు ఎక్కుతున్నాయి. మన్యంలో ఉష్ణోగ్రత పడిపోతూ చలి తీవ్రంగా ఉండటంతో ప్రతీ ఒక్కరూ స్వెట్టర్లు, మంకీ టోపీలు, జర్కీనీలు, గ్లౌజ్‌లు, శాలువాలు కప్పుకుంటూ చలికి దొరక్కుండా జాగ్ర త్తలు పాటిస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నా ఏజెన్సీలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అరకులోయ, తాజంగి, కొత్తపల్లి జలపాతం ఇతర పర్యాటక ప్రతేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలి తీవ్రతగా ఉన్నా చలికి ఎంజాయ్ చేస్తున్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రంగా వృద్ధి చెంతున్న వంజంగి హిల్స్ అందాలను తిలకించడానికి వేలాదిగా పర్యాటకులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు బారులు తీరుతున్నారు. ప్రతీరోజూ రాత్రి వంజంగి హిల్స్ పర్యాటకులు వెళ్లి వేకువజామున కొండల మధ్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుని అందాలను తిలకించడానికి వస్తున్నారు. దీంతో వంజంగి పర్యాటక కేంద్రం పర్యాటకులతో కిక్కిరిసిపోతూ ఉంది. ఏజెన్సీలో గత కొన్ని రోజులుగా ఎముకలు కొరికే చలితో ఇక్కడ జీవిస్తున్న ప్రజలు మాత్రం ఇళ్లల్లోనుంచి బయటకు రాకుండా ఇంట్లో ఉంటూ లేదా చలికి తట్టుకోవడానికి ఇంట్లో బొగ్గులు పొయ్యనో లేదా హీటర్‌నో వినియోగిస్తూ చలికి ఉపసమనం పొందుతున్నారు. చలికాలం కావడంతో మంచుకురుస్తుండటంతో రోడ్లు క్లియరెన్స్ లేక వాహనచోదకులు ఎల్లోలైట్స్ వినియోగిస్తూ వాహనాలను అప్రమత్తంగా నడుపుతున్నారు. ఉదయం 9 గంటల వరకూ మంచు కురుస్తునే ఉండటంతో వాహనాలన్నీ ఎల్లోలైట్లు వేసుకుంటూ వాహనాలను నడుపుతున్నారు.

వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మీడియాతో మాట్లాడారు.ఆమె మాటల్లోనే..



## నేను చేసిన లవ్‌స్టోరీస్‌లో ఇది నా ఫేవరేట్ మూవీ..

2020 లాక్‌డౌన్ టైంలో డైరెక్టర్ సూర్య ప్రతాప్‌గారు ఈ స్టోరీ చెప్పారు. ఈ కథ విన్నపుడే కూడ ఎగ్జయిటింగ్ అన్పించింది. వెంటనే సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. 18పేజెస్ సినిమాకు కార్తికేయ సినిమా చేయకముందే సైన్ చేశాను.. నిఖిల్‌తో ఈ రెండు సినిమాలతో జర్నీచాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాతోపాటు కార్తికేయ సినిమా కూడ ప్యార్లల్ గా చేశాం.. అది అడ్వెంచర్ మూవీ అయితే. ఈ మూవీ క్రేజీ లవ్‌స్టోరీ.. కార్తికేయ బిగ్ హిట్ అవ్వటంతో మా పెయిర్‌కు జనాల్లో మంచి పేరొచ్చింది. ఈ చిత్రం కూడ కార్తికేయ సినిమా లాగే అందరికీ నచ్చుతుందని అనుకుంటు న్నాను. నేను ఇప్పటి వరకు చేసిన లవ్‌స్టోరీస్ లో ఇది మా ఫేవరేట్ మూవీ.. ఈచిత్రంలో నందిని క్యారెక్టర్ చాలా టిపికల్‌గా ఉంటుంది.. ప్రస్తుతం అందరూ ఈ క్యారెక్టర్ మీద ఇంట్రెస్ట్‌చూపిస్తున్నారు. ఈ క్యారెక్టర్ మోస్ట్ ఫేవరేట్ క్యారెక్టర్. దీని గురించి ఎక్కువ చెప్పలేను.. అది సినిమా చూస్తే మీకు తెలుస్తుంది.. ప్రేమ లేకుండా ప్రపంచమే లేదు. అలాగే ఎమోషన్స్ లేకుండా లైఫ్ ఉండదు.. కాబట్టి ప్రేమ కథలు కచ్చితంగా ఉండాలి.. ఉంటాయి.. ఈ సినిమా కూడ ప్యూర్లీ 100శాతం లవ్ స్టోరీ కాబట్టి అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అనుకుంటు న్నాను. ప్రస్తుతం ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ట్రెండ్ నడుస్తున్న ఇలాంటి టైంలో మొబైల్ లేకుండా చాలా మంది ఉండలేరు. అయితే సోషల్‌మీడియాలో లేకుండా అసలు మొబైల్ లేకుండా ఉండే ఒక ఇన్నోసెంట్ గర్ల్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ క్యారెక్టర్ నా మనసుకు చాలా దగ్గర నిపించింది. ఇలాంటి క్యారెక్టర్‌ను డిజైన్ చేసిన ప్రతాప్‌గారికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. సుకుమార్‌గారి రంగస్థలం సినిమాలో క్యారెక్టర్ మిస్ అయినపుడు చాలా బాధపడ్డాను. మళ్లీ ఇపుడు సుకుమార్ రైటింగ్స్‌లో నా క్యారెక్టర్‌ను డిజైన్ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. ఆయన రైటింగ్స్‌లో ఇది నాకు సిగ్నేచర్ క్యారెక్టర్ అవుతుంది.. ఇప్పటి వరకు విడుదలైన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా రిలీజ్ అయిన తర్వాత ఇంకా చాలా మందికి ఈ పాటలు రీచ్ అవుతాయి. అలాగే ఆ పాటలలోనే కథ ఉంది. అందరూ నన్ను డైరెక్షన్ గురించి అడుగుతున్నారు. ఈసినిమాల కమిట్‌మెంట్స్ అయిపోవాలి.. ఆ తర్వాత ఇంకా చాలా మంది దర్శకుల దగ్గర నేను టెక్నికల్‌గా ట్రైన్ అయిన తర్వాత కచ్చితంగా డైరెక్షన్ చేస్తాను. అందులోమాత్రం యాక్ట్ చేయను.

## సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్

గాడ్ ఆఫ్ మాసస్ 'నటసింహ' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వీరసింహారెడ్డి'.. గతంలో ఎన్నడూ చూడని మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆయన కన్పించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య , సెకండ్ సింగిల్ సుగుణ సుందరి.. స్మాషింగ్ హిట్స్‌గా నిలిచాయి.. ముఖ్యంగా సుగుణ సుందరి పాట బాలకృష్ణ డాన్స్‌లతో అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇపుడు, ఆల్బమ్‌లోని ప్రత్యేక పాట కోసం సమయం వచ్చింది.. మేకర్స్ ఇప్పటికే దీన్ని ది సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ అని పిలవటం ద్వారా థమన్ మన కోసం ఎలాంటి పాటని లోడ్ చేశాడనే క్యూరియాసిటీ పెంచేసింది.. ఈ పాటను డిసెంబర్ 24న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ బ్లాక్ బ్లేడజర్, కూల్ సన్ గ్లాసెస్‌లో అద్భుతంగా కన్పిస్తున్నారు. ఈపాటకు మా బావ మనోభావాలు. అనే క్యాచీ పేరు పెట్టారు. బాలయ్య రాకింగ్ చేయటం ఖాయంగా కన్పిస్తోంది. పోస్టర్ అంచనాలను మరో



స్థాయికి పెంచింది.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

## బెదురులంక 2012

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడు.. ఇందులో కార్తికేయ సరసన నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం చిత్రీకరణ పూర్తయింది.. ఈసందర్భంగా ది వరల్డ్ ఆఫ్ బెదురులంక అనే ఓ వీడియోను విడుదల చేశారు. ఓ పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో బెదురులంక 2012 చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో ఆ ఊరిని, అందులో మనుషులను పరిచయం చేశారు.. అంతేకాదు ఈ వీడియోలో కార్తికేయ, నేహాశెట్టి మధ్య ప్రేమతో పాటు అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ బసిరెడ్డి, గోపరాజు రమణ క్యారెక్టర్లను కూడ పరిచయం చేశారు.. యగాంతం వస్తుందని ఊరిలో ప్రజలు అందరూ ఎంజాయ్ చేసే విధానం నవ్వులు పూయించేలా ఉంది. నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, చిత్రీకరణ పూర్తయింది, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. సినిమా బాగా వస్తోందన్నారు. ప్రేక్షకులను అందరినీ నవ్వించే కొత్త తరహా చిత్రంగా ఉంటుందన్నారు. జనవరి తొలివారంలో టీజర్‌ను విడుదల చేయాలనుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్ తదితరులు మాట్లాడారు.



మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా... ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానున్న సందర్భంగా హీరోయిన్ శ్రీలీల మీడియాతో మాట్లాడారు.



## దేవుడికి డైలీ థాంక్స్ చెప్పుకుంటా

**ధమాకా ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు త్రినాధరావుగారు తన గత చ్త్రిరం హాలో గురు ప్రేమకోసమే .. చిత్రంలో ఓ పాత్ర కోసం నన్ను సంప్రదించారు. అపుడే రచయిత ప్రసన్నకూడ పరిచయం అయ్యారు. కానీ కొన్ని కారణాల వల్ల అది కుదరలేదు.. పెళ్లి సందడి విడుదల కాకముందే ధమాకా కథ చెప్పారు.. కథ చెప్పిన పది నిముషాలకే ప్రాజెక్టుచేస్తానని చెప్పాను.

**తక్కువ టైంలోనే రవితేజ సరసన నటించే అవకాశం అందుకున్నారు కదా. ఎలా ఫీలవుతున్నారు?**

గ్రేట్ ఫీలింగ్.. రాఘవేంద్ర రావు గారి సినిమాతో లాంచ్ కావటం తర్వాత రవితేజగారితో ధమాకా లాంటి బ్యూటిఫుల్ ప్రాజెక్టు చేయటం చాలా లక్కీగా ఉంది.. రోజూ దేవుడికి థాంక్స్ చెప్పుకుం టాను.. మొదటి సినిమా అంతా కొత్తవారితో జరిగిపోయింది.. రెండో సినిమా రవితేజగారు లాంటి స్టార్ హీరో కావటంతో మొదట చాలా టెన్షన్ పడ్డా.. మొదట్లో మాట్లాడటానికి కూడ ఇబ్బంది పడేదాన్ని. అయితే ఆయనతో పనిచేస్తుంటే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఆయన చాలా మోటివేట్ చేస్తారు. ఆయనతో పనిచేయటం ఒక కంఫర్ట్ ఉంటుంది. సెట్‌లో చాలా సపోర్ట్‌చేస్తారు. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను.. విక్రమార్కుడు డ్యూయల్ రోల్ ఎంత అవుట్ స్టాండింగ్‌గా చేశారో. ధమాకాలోఅంతే అద్భుతంగా చేశారు.

**దర్శకుడు త్రినాధరావు గత చిత్రాలు చూశారా?**

చూశా.. నేను లోకల్, పాటలు బెంగళూరులో ఉన్నపుడు తెగ వినేదాన్ని. అందులో కీర్తిసురేష్ గారి పాత్ర నాకు చాలా ఇష్టం.. ఇపుడు ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. ఆయన చాలా పాజిటివ్ పర్సన్.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో ప్రణవి అనే పాత్రలో కన్పిస్తా.. డబుల్ రోల్‌తో ట్రావెల్ అయినపుడు ఒక కన్ఫ్యూజన్ ఉంటుంది.. ఇద్దరూ ఇష్టం అంటే. ముగింపు ఎలా ఉంటుందనేది ఇందులో ట్విస్ట్ ఫ్యాక్టర్..

**ఈచిత్రం షూటింగ్‌లో మీ స్వీట్ మెమోరీస్ గురించి?**

స్పెయిన్‌లో జింతాక్ పాట షూట్ చేసినపుడు రేపుషూటింగ్ అనగా నా కాస్ట్యూమ్స్ బ్యాగ్ పోయింది.. చాలా టెన్షన్ పడ్డాను. అయితే మేం ఉండే లొకేషన్ నుంచి మూడు గంటలు ప్రయాణించి మా డిఓపి , డైరెక్టర్ వేర్వేరు ప్రదేశాలకు వెళ్లి అక్కడ నా కోసం షాపింగ్ చేసి అక్కడ నుంచి ఫొటో పెట్టి ఒకే చేశారు. మా ఫ్యామిలీ మెంబర్స్ నా కోసం షాపింగ్ చేస్తున్నట్టు అన్పించింది.. అదొక మంచి క్యూట్ మూమెంట్.

**ధమాకా నిర్మాతల గురించి?**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. కొన్ని సందర్భాల్లో మోరల్ సపోర్ట్ ఇచ్చారు.. మన అమ్మాయి అనే వైబ్ ఇచ్చారు. వారి నిర్మాణంలో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.. ధమాకాకోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాఉ. అదే సమయం లో లోపల చిన్న నెర్వస్ నెస్ కూడ ఉంది. (నవ్వుతూ).

**కొత్త సినిమాలు?**

బాలకృష్ణగారు, అనిల్ రావిపూడి సినిమా ఇటీవలే షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే బోయపాటి , రామ్‌గారి సినిమా కూడ చేస్తున్నాను.. వైష్ణవ్‌తేజ్‌గారితో చేస్తున్న సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే వారాహి ప్రొడక్షన్‌లో ఒక సినిమా చేస్తున్నాను. నితిన్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను. ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి.. నిర్మాణ సంస్థలు ప్రకటిస్తాయి.

## 'రాజయోగం' ట్రైలర్ ఆకట్టుకుంటుంది: మారుతి



సాయి రోనక్, అంకిత సాహా, బిస్కినాస్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజ యోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్ , వైష్ణవి నటరాజన ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్ రావు నిర్మిస్తున్నారు.. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తున్నారు.. ఈసినిమా ఈ ఈనెల 30 విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుం దన్నారు. రాజయోగంలో రొమాన్స్, యాక్షన్ కామెడీ వంటి అన్ని కమర్షియల్ అంశాలున్నాయని అన్నారు. నిర్మాత మణిలక్ష్మణ్‌గారికి కంగ్రాట్స్ అని తెలిపారు. ఈసినిమా యూనిట్ అందరికీ రాజయోగం తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజరన, లిరికల్ సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్‌కు కూడ అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుని సినిమాపై అంచనాలు పెంచేసింది.

## ఆనంద్ దేవరకొండ 'బేబీ' సాంగ్

హీరో ఆనంద్ దేవరకొండ , నిరాజ్ అశ్విన్ , వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం బేబీ... ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్ , దర్శకు డు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషనల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరిచిత్రం కావటం సిని మాకు ప్లస్... రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. బ్యూటిఫుల్‌సాంగ్‌గా ఆకట్టుకుంటోంది.. ఈసినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ



అడివి శేష్ హీరోగా హిట్ 2 ఇటీవల థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంది.. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లో మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఇప్ప టికే ఈసినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం జవనరి మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అధికారికంగా త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించ నున్నారు. వాల్ పోస్టర్ పతాకంపై ఈచిత్రాన్ని రూపొందింది.. ఈచిత్రానికి ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించారు. రావు రమేష్, కోమలి ప్రసాద్, ఆదర్శ బాలకృష్ణ, సుహాస్ తదితరులు నటించారు.

జీఏ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది.ఈ సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ విశేషాలు..

## మూవీ ఎండింగ్ అలా గుర్తుండిపోతుంది:

**కుమారి 21 బ్లాక్ బస్టర్ తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?**

తొలి చిత్రం 'కరెంట్' అయ్యాక సుకుమారి గారి టీంలో రైటింగ్‌లో జాయిన్ అయ్యాను. ఈ ప్రాసెస్‌లో కుమారి 21 ఎఫ్ థాట్ వచ్చింది.. సుకుమార్ గారికి, నేను ఆ సినిమా చేసేసి బ్లాక్ బస్టర్ అయ్యాక 'రంగస్థలం' సినిమాచేస్తే నాకు ప్లస్ అవుతుందని రంగస్థలం, పుష్పసినిమాలు చేశాను. సుకుమార్‌గారితో ట్రావెల్ నేనుచాలా విషయాలు నేర్చుకోవటానికి ఉపయోగపడింది.

**కుమార్ 21 ఎఫ్ తర్వాత ఈ కథను ఎంచుకోవటానికి కారణం ఏంటి?**

ఈ కథ కేరెక్టర్స్ , జర్నీ అండి.. వాళ్ల ప్రపంచంలోకి వెళ్తాము.. అన్ని రకాల ఎమోషన్స్ దీనిలో కలిసి ఉంటాయి. అందుకు నేఏను ఈ కథను ఎంచుకున్నాను.

**ఇది ఎలాంటి లవ్‌స్టోరీ?**

ఇది ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. ఒకటే కాదండి... దీనిలో బోలెడన్ని ఎమోషన్స్ ఉన్నాయి. సినిమా చూస్తున్న రెండు గంటలు మాత్రం ఆడియెన్స్ వాళ్లని వాళ్లే క్వశ్చన్ చేసుకుంటారు. ఈసినిమాలో ఫీలింగ్ ఉంటుంది కనెక్టివిటీ ఉంటుంది.. ఫన్ ఉంటుంది. ఏమి జరుగుతుందా అన చిన్న థ్రిల్లింగ్ ఉంటుంది.. సినిమా ఎండింగ్ మాత్రం అలా గుర్తుండిపోతూ బయటకు వస్తారు.

**కార్తికేయ2 తర్వాత నిఖిల్ ఫేమ్ మారిపోయింది.. సో ఈ కథలో ఎలాంటి మార్పులు చేశారు.?**

కథని కథలానే ట్రీట్ చేస్తాం అండి.. మేం స్ట్రాంగ్ నమ్మేది కథను మాత్రమే.. నా గురువు సుకుమార్ అన్నయ్య నేర్పించింది ఏంటి అంటే ఇక్కడ కథే గొప్పది. నిఖిలన



ఇపుడు పాన్‌ఇండియా స్టార్ అయ్యాడు కాబట్టి నేను ఖచ్చితంగా కొన్ని మార్పులు చెయ్యాలి కానీ అవి కథా పరంగా చేయలేదు.. అలాగే నిఖిల్ కూడ నేను పాన్ ఇండియా స్టార్ అయినా కానీ, నాకు ఏ కథ చెప్పారో ఆ కథే తియ్యాలి ప్రతాప్.. అనేవాడు..

**మైత్రీ మూవీలో ప్రాజెక్టు అనౌన్స్ చేశారు కదా.. అది చెప్పండి?**

మైత్రీలో ఎప్పటి నుంచో సినిమా చేయాల్సి ఉంది.. నెక్స్ట్ మైత్రీలో ఉండొచ్చు. అలానే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కూడ ఒక సినిమా చేయాల్సి ఉంది. సుకుమార్‌గారు దగ్గర 5 కథలు తీసుకున్న వాటిలో రెండు అయ్యాయి. మిగతా మూడు కథలు ఇంకా చెయ్యాలి... అలానే నేను రాసిన ఒక కథ కూడ ఒకే అయ్యింది.

**ట్రైలర్‌లో కొంచెం కథ చెప్పేశారు. అలా ఊహించిన వాళ్లకు కూడ ఈసినిమా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుందా?**

మనం ఒక జిలేబీ తింటున్నపుడు అది మనకు తెలుసు.. జిలేబి తియ్యగుంటుందన కూడ తెలుసు.కానీ జిలేబి తిన్న తర్వాత దాన్ని ఆస్వాదిస్తాం.. స్వీట్‌నెస్ ఉంటుంది.. చూశావా అంటే .. సినిమా కథ వాళ్లు అనుకున్నది ఉండొచ్చు.. కానీ ఆ జర్నీ ఇంపార్టెంట్ .అదే నేను సినిమా ట్రైలర్‌లో చూపించాను.. క్లియర్‌గా

**గీతా ఆర్ట్స్ సంస్థ గురించి?**

గీతా ఆర్ట్స్‌లో చేయటం నిజంగా ఒక హానర్.మీరు ఎక్కడ చేస్తున్నారు. అని బయట అడిగినపుడు గీతా ఆర్ట్స్‌లో చేస్తున్నాం. అంటే మనకు ఒక గౌరవం వస్తుంది.. అలాగే గీతా ఆర్ట్స్‌కు ఒక కథ తీసుకొచ్చినపుడు కథకు సంబంధించి మీరు కాంప్రమైజ్ అయినా, వాళ్లు అవ్వనివ్వరు.. అరవింద్ గారు , వాసుగారు ప్రొడక్షన్ చాలా బాగా ప్లాన్ చేసు కుంటారు.

# గడ్డంతోనే అనుకున్నది సాధించింది !



**ముఖంపై చిన్న మచ్చ ఉంటేనే ఒర్చుకోలేని అమ్మాయిలు.. అవాంఛిత రోమాలుంటే అంగీకరిస్తారా? ఆత్మన్యూనతకు గురవుతారు. వాటిని నలుగురికీ కనిపించకుండా దాచేస్తారు. లేదంటే ఎప్పటికప్పుడు తొలగించుకుంటారు. అంతేనా..**

ఈ క్రమంలో తమ శరీరాన్ని తాము అసహ్యించుకునే వారూ లేకపోలేదు. లాస్ ఏంజెన్స్‌కు చెందిన డకోటా కూక్ కూడా ఇదే సమస్యతో బాధపడేది. టీనేజ్ వయసు నుంచే హిర్సుటిజం సమస్యతో బాధపడుతోన్న ఆమెను అవాంఛిత రోమాల సమస్య ఎక్కువగా వేధించేది. దీనికి తోడు అధిక బరువు తనను ఇబ్బంది పెట్టేది. అయినా ఈ ప్రతికూలతల్ని ఎదిరించి.. తాను కోరుకున్న మోడలింగ్‌లోకి అడుగుపెట్టిందామె. మనలో ఏ సమస్య ఉన్నా, ఏ లోపమున్నా స్వీయ ప్రేమతో ముందుకు సాగితే సాధించలేనిదంటూ ఏదీ లేదని నిరూపిస్తోన్న డకోటా స్ఫూర్తి తెలుసుకుందాం.

లాస్ ఎంజెల్స్‌కు చెందిన డకోటాకు టీనేజ్ వయసు నుంచే హిర్సుటిజం అనే సమస్య ఉంది. ఫలితంగా తన ముఖం, శరీరంపై అవాంఛిత రోమాలు ఎక్కువగా పెరిగేవి. 13 ఏళ్ల వయసులో ఈ సమస్యను గుర్తించిన ఆమె. ఎంతో ఆత్మన్యూనతకు, అభద్రతా భావానికి లోనైంది ఈ క్రమంలోనే తరచూ బ్యూటీ పార్లర్లో వ్యాక్సింగ్ చేయించుకునేది. మరోవైపు రోజూ రెండుమార్లు ఇంట్లోనే షేవింగ్ చేసుకునేది. ఒక దశలో ఇవీ తన చర్మంపై ప్రతికూల ప్రభావం చూపాయంటోంది డకోటా.

**'మోడల్‌ని కాలేనేమో' అనుకున్నా! ..** 'నాకు మోడలింగ్ అంటే చాలా ఇష్టం. అయితే నా శరీరాన్ని చూసుకున్న ప్రతిసారీ ఈ లక్ష్యాన్ని చేరుకోలేనేమో అనిపించేది. గడ్డంపై పెరిగే వెంట్రుకలు నన్ను ఒక రకమైన అభద్రతా భావంలోకి, తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేసేవి. వీటిని దాచడానికి తరచూ ఇంట్లోనే షేవింగ్ చేసుకోవడంతో పాటు వ్యాక్సింగ్ కోసం వారినికోసారి పార్లర్‌కి వెళ్లేదాన్ని. అయితే వీటి వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, ర్యాషెస్.. వంటివి వచ్చేవి. వీటిని మేకప్‌తో కవర్ చేయడానికి తాపత్రయపడేదాన్ని. ఇక మరోవైపు నాకున్న సమస్య కారణంగా సమాజం నుంచి కూడా వివక్ష ఎదుర్కొన్నా. ఈ ప్రతికూల పరిణామాలన్నీ ఒక దశలో నా శరీరాన్ని నేనే అసహ్యించుకునేలా చేశాయి. ఈ నెగెటివిటీలోనే సుమారు పదేళ్ల సమయం వృథాగా గడిచిపోయింది.' అంటూ చెప్పుకొచ్చింది డకోటా.

**ఫ్రెండ్ సలహా పనికొచ్చింది...** అయితే ఇలాంటి ప్రతికూల ఆలోచనల్లో మునిగిపోయిన డకోటా.. తన స్నేహితురాలిచ్చిన ఓ సలహాతో మనసు మార్చుకొని సానుకూలత దిశగా అడుగేశానంటోంది. 'అవాంఛిత రోమాల సమస్యకు తోడు అధిక బరువుతో నా జీవితం ప్రశ్నార్థకంగా మారిన సమయంలో నా కుటుంబం, స్నేహితులే నాకు అండగా నిలిచారు. తమ మాటలు, చేతలతో నాలో సానుకూల ఆలోచనలు నింపారు. ఈ క్రమంలోనే 'నువ్వు గడ్డంతోనే ఫ్యాషన్ షోలో ఎందుకు పాల్గొనకూడదు?' అని ఓసారి నా ఫ్రెండ్ ఒకరు అడిగారు. ఇదివరకు ఎప్పుడూ నాకు అలాంటి ఆలోచన రాలేదు. కానీ తన మాటలు నాలో ఆసక్తి రేకెత్తించాయి. ఇక అప్పట్నుంచి నా మనసు మార్చుకున్నా.. నా శరీరాన్ని నేను ప్రేమించడం మొదలుపెట్టా. రేజర్, వ్యాక్సింగ్ పక్కన పెట్టి.. పెరిగే గడ్డాన్ని, అవాంఛిత రోమాల్ని ప్రేమించడం నేర్చుకున్నా. ఈ ఆత్మవిశ్వాసంతోనే న్యూయార్క్ ఫ్యాషన్ వీక్‌తో పాటు పలు ఫ్యాషన్ షోలు, సర్కస్ షోస్, టివి కార్యక్రమాల్లో పాల్గొన్నా. ఈ జీవితం చాలా చిన్నది. అనవసరమైన ఆలోచనలతో సమయం వృథా చేసుకోకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్న విషయం తెలుసుకున్నా. అప్పుడే మన బాహ్య సౌందర్యంతో పని లేకుండా మనం అనుకున్నది సాధించగలం.. నా జీవితం నుంచి నేను నేర్చుకున్న పాఠమిదే' అంటూ తన మాటలతోనూ నేటి యువతలో స్ఫూర్తి నింపుతోంది డకోటా. ప్రస్తుతం గడ్డంతోనే బయట కనిపించడానికి, షోలో పాల్గొనడానికి, ఫొటోలకు పోజులివ్వడానికి తాను వెనకాడకపోవడం ఆమె ఆత్మవిశ్వాసానికి నిదర్శనం అని చెప్పొచ్చు.

ఇలా తనొక్కర్తే కాదు. బ్రిటిష్ సెలబ్రిటీ హర్నామ్ కౌర్, కేరళకు చెందిన శైజ. వంటి వారు కూడా తమ మీసాలు, గడ్డాలతో బాడీ పాజిటివిటీని చాటుతూ సోషల్ మీడియాలో పాపులారిటీ సంపాదించారు. ఇలాంటి హార్మోనల్ సమస్యలున్న ఎంతోమంది మహిళల్లో స్ఫూర్తి నింపుతున్నారు. ❑

## 7వ పాశురం



కీశుకీశెన్టెంగుమ్ ఆనై చ్చాత్తన్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయ్‌ప్పెణ్ణే !
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప కైపేర్తు,
వాశనఱుంగుళల్ అయ్‌చ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్త త్తయిరరవమ్ కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్! నారాయణన్ మూర్తి,
కేశవన్నైప్పాడవుమ్ నీకేట్టే కిడత్తియో,
తేశముడైయాయ్! తిఱవేలో రెమ్బావాయ్

## తిరుప్పావై

**భావం:** 'పేయ్‌ప్పెణ్ణే' అంటే పిచ్చి పిల్లా! అని అర్థం మిగిలిన భగవద్భక్తులతో కలువకుండా ఒంటరిగా భగవంతుని అనుభవించుటయే పిచ్చితనం. గోపిక అట్టి పరిస్థితిలో ఉన్నది. కనుక అది తగదు. అందరితో కలువుమని పిలుస్తుంది ఆండాళ్. చాలామందిని చూస్తుంటాం. భగవంతుని అనుగ్రహమంతా తమపైనే పడిపోవాలని తమకొక్కరికే బోలెడంత భక్తి ఉన్నట్లు, పక్కనున్న వారందరినీ తోసేస్తుంటారు. అది తప్పు. ఇంకా కొందరు ఆచార్యుల వద్ద అందరి గురించి ఏదో ఒక విధంగా చెడు మాటలు చెప్పి వారు మనకొక్కరికే సొంతం అయిపోవాలనీ ఆలోచిస్తుంటారు. ఇలా చేసే వాళ్లంతా పిచ్చివాళ్లే. ఇంకా పైగా బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే అండాళ్‌కు బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే ఆండాళ్‌కు ఇష్టముంటుందా!

**ఫలం:** జ్ఞానంతో కూడిన భక్తి ❑

# అందంగా క్రిస్మస్ అల్లం కేకులు







క్రిస్మస్ అంటే కేకుల పండగ అని తెలుసుకదా! అయితే అల్లంతో చేసిన జింజర్ బ్రెడ్‌హౌస్ కేకులు ఈ పండగ ప్రత్యేకం. విదేశాల్లో అయితే ప్రతి ఇంట్లోనూ ఈ జింజర్ బ్రెడ్‌హౌసులనీ, జింజర్ బ్రెడ్‌మాన్ ఎంతబాగా చేశారు అనే దానిపై పోటీలు కూడా పెట్టుకుంటారు. ఇంటిల్లిపాది ఈ బ్రెడ్‌బౌస్ కేకులని వీలైనంత అందంగా అలంకరిస్తారు. నిజానికి క్రిస్మస్ సెలవులకి అతిగా తిన పొట్ట పాడుచేసుకోకుండా అల్లం ఉపయోగపడుతుందని ఈ జింజర్ బ్రెడ్ సంస్కృతి వచ్చిందట. ఈ సంస్కృతి మన దేశంలోనూ వ్యాపించి ఇక్కడా ఈ కేకులని పోటీపడి అందంగా చేస్తున్నారు.


















# కొత్త స్టైల్ చేయించుకుంటున్నారా?

జుట్టు పొడవు మాత్రమే తగ్గించు కోవాలనుకుంటున్నారా? అయితే కాస్త పనితనం తెలిసిన వారెవరైనా సరిపోతారు. పూర్తి స్టైల్‌నే మార్చేసుకోవాలంటే మాత్రం చేయి తిరిగిన నిపుణులను ఆశ్రయించాల్సిందే. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా ఫర్లేదు. కానీ. కోరిన లుక్ ఇచ్చే వాళ్ల గురించి తెలుసుకున్నాకే ముందు కెళ్లండి.

- మీరొకటి అనుకుంటారు. స్టైలిస్ట్‌కి వివరిస్తారు. తీరా పూర్తయ్యే సరికి అనుకున్నట్లు రాదు. అప్పుడు తల పట్టుకున్నా లాభం ఉండదు. ఒకటి.. మీ మనసులో ఏముందో చెప్పగానే అందరూ అర్థం చేసుకోవాలని లేదు. రెండు.. మీ వివరణలోనూ లోపాలుండొచ్చు. ఈ బాధ తప్పాలంటే స్టైలింగ్‌కు సంబంధించి ఫొటోలు దగ్గరుంచుకోవాలి.
- మీకో స్టైల్ బాగా నచ్చింది. చూడటానికి నచ్చితే సరిపోతుందా? మీకూ నప్పాలిగా! కాబట్టి, స్టైలిస్ట్ సలహా కోరండి. మీ ముఖాకృతికి సరిపోతుంది. అంటే భేషుగ్గా చేయించేసుకోవచ్చు. అలాగే కేశ సంరక్షణకు సంబంధించి ఏవైనా ప్రశ్నలడిగారనుకోండి. నిజాయితీగా సమాధానాల్విండి. అప్పుడే మీకనుకూలమైన సులువుగా మేనేజ్ చేసుకునే స్టైల్ చేయగలరు.
- లుక్‌లో కొత్తదనం కావాలి. కానీ పొడవు తగ్గడం నచ్చదు చాలామందికి. ఆ విషయాన్నీ ముందే చెప్పేయండి. కొందరు గతంలో చేయించుకున్నప్పుడు బాగుందని మళ్లీ మళ్లీ అక్కడికే వెళుతుంటారు. ఏదైనా తేడా వస్తే. పోయినసారి బాగా చేశావ్. ఇప్పుడేంటి చెడగొట్టావ్ అంటూ గొడవ పడతారు. రోజూ వాళ్లెంత మందికి స్టైల్ చేస్తుంటారు. ఎప్పుడో మీకు చేసింది ఇంకా ఎలా గుర్తుంటుంది? అందుకే మీకు నచ్చినప్పుడే కొన్ని ఫొటోలు తీసుకోవాలి. స్టైలింగ్‌కి ముందే వాటిని చూపిస్తే.. ఈ సమస్యలుండవు.
- స్టైల్ చేయించుకున్నప్పుడు బాగానే కనిపిస్తుంది. తీరా తలస్నానం చేశాక లుక్ మారిపోతోందంటారు చాలామంది. అదెప్పుడూ అలాగే కనిపించాలన్నా ఏ జాగ్రత్తలు తీసుకోవాలో ముందే స్టైలిస్ట్‌నే కనుక్కుంటే సరి. ❑



## చెలి చిట్కా



కాయగూరలు తరిగే చాకు మొండిగా తయా రైందా.. దాన్ని కాసేపు వేడి చేయండి. ఆపై ఉప్పుతో రుద్దండి. పదునుగా తయారవుతుంది.

# మంచి వ్యాపకముంటే భయముండదు!

**ప్రశ్న :** నన్ను మరణ భయం వెంటాడుతోంది. రాత్రి పగలు అన్న తేడా లేకుండా భయం ఆవహిస్తోంది. పత్రికల్లో చావు వార్తలు చూసినా టివిల్లో అలాంటి వార్తలు విన్నా తీవ్రమైన ఆందోళన కలుగుతోంది. పుట్టిన వారు గిట్టక మానరు, చావు ఎప్పటికైనా తప్పదు అని సరిపెట్టుకుందామన్నా ఆలోచనలు తగ్గడం లేదు. బంధువులు, స్నేహితులు, తెలిసినవారు ఎవరైనా చనిపోయారని తెలిస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. ఒక్కోసారి ఇలాంటి వార్తలు విన్న వెంటనే బాత్‌రూంకు పోవలసివస్తున్నది. దీంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాను. నా వయస్సు 68 ఏళ్ళు. టీచర్‌గా ఉద్యోగం చేసి రిటైరయ్యాను. నాకు ఇద్దరు కుమారులు. ఇద్దరూ చదువుకుని, ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఇద్దరికీ పెళ్ళిళ్ళు అయి, పిల్లలు ఉన్నారు. పెద్దబ్బాయి ఢిల్లీలోను, చిన్నబ్బాయి కోల్‌కత్తాలోను ఉంటున్నారు. ఎప్పుడో ఆరునెలలకో లేక ఏడాదికో వచ్చి రెండు మూడు రోజులు ఉండి వెళ్లి పోతుంటారు. రెండేళ్ల క్రితం మావారు గుండెపోటుతో మరణించారు. నేను ఒక్క దానినే ఒంటరిగా ఉంటున్నాను. పెద్ద ఇల్లు, బ్యాంకు బ్యాలెన్సు, నెలనెలా పెన్షన్ వస్తుంది. రెండు మూడు రోజులకు ఒక సారైన పిల్లలు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. సమస్యలు ఏవీ లేవు. రోజంతా ఇంట్లో పనిమనిషి ఉంటుంది. ఇంటి పనులు, వంటపని చేసి రాత్రి వెళ్ళిపోతుంది. అయినా ఏదో తెలియని బాధ. భయం వెంటాడుతున్నది. నాకు రక్తపోటు, మధుమేహం ఉంది. మందులు వాడుతున్నందున నియంత్రణలో ఉన్నాయి. అయినా రాత్రి త్వరగా నిద్రపట్టదు. ఆలస్యంగా నిద్రపోయినా మూడు నాలుగు గంటలు కూడ నిద్రపోలేకపోతున్నాను. నిద్రలో కూడ చావుకు సంబంధించిన కలలు వస్తుంటాయి. ఒక్కోసారి స్వర్గం, నరకం అక్కడి పరిస్థితులు కలల్లో కనిపిస్తుంటాయి. పిల్లలకు చెపితే ఒంటరిగా ఉండొద్దని, తమ వద్దకు వచ్చేయమని అంటున్నారు. అయితే ఉన్న ఇల్లు, ఊరు వదిలి వెళ్లడానికి మనసు సమ్మతించడం లేదు. ఒక్కోసారి ఒళ్లంతా చెమట పట్టి తడిచి పోతుంది. కొన్ని సందర్భాలలో శ్వాసతీసుకోవడం కష్టమనిపిస్తుంది. వారంలో మూడు నాలుగు రోజులైనా తలనొప్పి వస్తోంది. అయితే మాత్రలు వేసుకుంటే తగ్గిపోతుంది. జీవితం పట్ల చక్కని అవగాహన, జ్ఞానం, వివేకం ఉన్న నాలో ఈ భయం ఎందుకు కలుగుతున్నదో అర్థం కావడం లేదు. నేను జీవితంలో అన్ని అనుభవించాను. పిల్లలను పెంచి విద్యా బుద్ధులు నేర్పి జీవితంలో స్థిరపడటానికి తోడ్పడ్డాను. వారూ పిల్లాపాపలతో హాయిగా ఉన్నారు. ఈ దశలో నేను చనిపోయినా సంతృప్తిగానే ఉంటుందని తెలుసు. అయినా అర్థం లేని చావు భయం నన్ను వెంటాడటం విచిత్రంగా ఉంది. ఈ భయం, ఆందోళన నుంచి బయట పడేమార్గం చెప్పండి.

**- ఒక సోదరి, తిరుపతి.**

**జవాబు :** అమ్మా, ఉత్తమమైన ఉపాధ్యాయవృత్తిలో సేవలు అందించిన మీకు ఇలాంటి భయం కలగడం ఆశ్చర్యంగానే ఉంటుంది. విద్య, వివేకం, అనుభవం, సంపద, సుఖాలు ఎన్ని ఉన్నా మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనికి పరిస్థితులు, పరిసరాలు, జన్యువులు, హార్మోన్లు ఇతర అంశాలు కారకాలుగా పరిణమిస్తాయి. చావు భయం ఎప్పుడో ఒకప్పుడు అందరిలోను కలగవచ్చు. అయితే నిరంతరం వెంటాడటం మాత్రం రుగ్మతల లక్షణంగా భావించాలి. మీ సమస్యను స్థూలంగా చెప్పాలంటే ధానటోఫోబియా అంటారు. దీనికి స్పష్టమైన కారణాలు చెప్పలేం. అయితే అన్ని పరిస్థితులు కలిసి ఈ సమస్యకు దారి తీసి ఉంటాయి. ఒంటరితనం, భర్తమరణం, వయస్సు, రక్తపోటు, మధుమేహం, వృద్ధాప్యం వల్ల కలిగే హార్మోన్ల సమతుల్యత తదితర అంశాలు ఇందుకు కారణమై ఉంటాయి. ఈ సమస్య కూడా ఇతర ఫోబియాలాగే బాధిస్తుంటుంది. అకారణంగా, అసంబద్ధంగా, అర్థం లేకుండా కలిగే భయాన్ని ఫోబియాగా చెప్పవచ్చు. లేని పోని ఊహాత్మక భయం అని కూడ అనవచ్చు. ఈ మరణ ఫోబియా ఉన్న వారిలో చనిపోతామేమో అన్న భయం ఎక్కువగా ఉంటుంది. చావు వార్తలు విన్నా, చని పోయిన వారిని చూసినా ఎక్కువ అవుతుంటుంది. కొంద రికి అలాంటి కలలు వస్తుంటా యి. నిరంతరం భయం, ఆందోళన, వ్యాకులత కలుగు తుంటుంది. చేతులు, కాళ్ళు, శరీరంలో అప్పుడప్పుడు చెమటపడు తుంది. పెదాలు తడారిపోయి దాహం ఎక్కువ వేస్తుంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది. తరచు తల నొప్పి వస్తుంది. అలసట, నిస్సత్తువ ఆవహి స్తుంది. నిద్ర సమస్యలు తలెత్తుతాయి. కొందరిలో డిప్రెషన్ కూడ ఉండే అవకాశాలు ఉన్నాయి. మీలో వివేకం ఉంది. కాబట్టి ప్రత్యేకంగా సలహాలు అవసరం లేదు. అయితే మనసును నియంత్రించుకోడానికి, హార్మోన్ల సమతుల్యత కోసం సైకోథెరపి, మందులు అవసరం. కాబట్టి మీరు తక్షణం సైకాలజిస్టును కలసి సైకోథెరపీ చేయించుకోండి. మంచి వ్యాయామం, వ్యాపకం, అభిరుచి, స్నేహ సంబంధాలు మెరుగు పరచుకోండి. యోగ, ధ్యానం కూడా చాలా ఉప యోగకరం అన్నది గుర్తించండి. కొద్ది రోజుల్లో మీ సమస్య తగ్గిపోతుంది. ఒక వేళ తగ్గకపోతే సైకియాట్రి స్టును కలసి మందులు వాడుతూ సైకోథెరపి, జీవనశైలి మార్పులను కొనసాగిస్తే తప్పక తగ్గిపోతుంది. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



వ్యథ

# వెచ్చదనాన్నిచ్చే వేరుశనగ..

కొంత మంది పిల్లలకు చలికాలం వచ్చిందంటే చాలు. జలుబు, దగ్గు, ఒళ్లు వెచ్చబడుతుంది. ఇంక అమ్మలకు కాళ్ల పగుళ్లు, శరీరమంతా పొడారి దురద వంటి సమస్యలతో బాధపడుతుంది. ఇలా కాకుండా,



**ఇంటిల్లపాదీ ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో నిపుణులు సూచిస్తున్నారిలా..**

ఈ కాలంలో వచ్చే అనరోగ్యాలన్నింటికీ చెక్ చెప్పాలంటే వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడమొక్కటే మార్గం కాలాలకు తగిన ఆహారాన్ని తీసుకుంటే వ్యాధుల నుంచి కుటుంబాన్ని రక్షించుకోవచ్చు.

**వేరుశనగ..** దీన్లో పుష్కలంగా ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మైక్రో-మేక్రో న్యూట్రియంట్లు శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. ఇవి శరీరానికి కవచంలా మారి చలికాలపు అనారోగ్యాల నుంచి కాపాడతాయి.


**పాలు, అంజీరా..** జీవక్రియలను సమన్వయం చేసే శక్తి అంజీరాలో మెండు. ఇది శరీరానికి తక్షణ శక్తినివ్వడమే కాక అధిక బరువు సమస్యను రానివ్వదు. రోజూ కప్పు పాలల్లో మూడు అంజీరాలను వేసి మరిగించి తీసుకుంటే మంచిది. ఇలా చేస్తే వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది.

**బెల్లం..** ఐరన్, ఖనిజ లవణాలు పుష్కలం. దీనివల్ల మహిళలకు, పిల్లలకు ఆరోగ్య ప్రయోజనాలెన్నో. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. రక్తప్రసరణను సక్రమంగా జరిగేలా చేస్తుంది. రోజూ మితంగా బెల్లాన్ని తీసుకుంటే శీత కాలాన్ని కూడా ఆరోగ్యంగా గడపొచ్చు.

**ఉసిరి..** ఇందులోని సి విటమిన్ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అనారోగ్యాల నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఈ పండ్ల లోని ఫ్లావనాల్స్, రసాయనాలు జ్ఞాపక శక్తిని పెంచుతాయి. మెదడును ఆరోగ్యంగా ఉంచడంతో ఒత్తిడి, ఆందోళన దరి చేరవు. దీంతో మానసికారోగ్యమూ మెరుగు పడుతుంది. ఉసిరిలోని పీచు శరీరంలో త్వరగా కలిసి పోతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయులు త్వరగా పెరగవు. పీచు కారణంగా జీర్ణశక్తి మెరుగుపడి మల బద్ధకం దూరమవుతుంది. శరీరంలోని మలినాలు బయటకు పోయి, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా హృద్రోగాలు, క్యాన్సర్ వంటి అనారోగ్యాలకూ దూరంగా ఉండొచ్చు. ❑



ఎం.హారతి
మంగళపాడు
నెల్లూరు జల్లా



14 చుక్కలు
2 వరసలు
2 వరకు సరి చుక్కలు

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులను కాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త
(చెలిడెస్క్), 396, డిబిఆర్
మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్
, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com




# రెండోటెస్ట్‌కు తాత్కాలిక కెప్టెన్ దూరం

## ప్రాక్టీస్‌లో రాహుల్ మోచేతికి గాయం

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో రెండోటెస్ట్‌కుముందు టీమిండియాకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయాలతోయువపేసర్ నవ్‌దీప్‌సైని, కెప్టెన్ రోహిత్‌శర్మలు మ్యాచ్‌కు దూరం కాగా కొత్తగా తాత్కాలిక కెప్టెన్ కెఎల్‌రాహుల్ కూడా దూరం అవుతున్నాడు. బుధవారం ప్రాక్టీస్‌లో రాహుల్‌చేతికి తీవ్ర గాయం అయినట్లు తెలిసింది. గురువారం ప్రారంభించే రెండోటెస్ట్ ఆడటంపై సందేహాలున్నాయి. ఒకవేళ రాహుల్‌దూరం అయితే వైస్‌కెప్టెన్ ఛతేశ్వర్‌పుజారా కెప్టెన్‌గా జట్టును నడిపిస్తాడు. రాహుల్‌స్థానంలో యువ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వస్తున్నాడు. టీమిండియా బ్యాటింగ్‌కోచ్ విక్రమ్‌రాథోడ్‌మాత్రం రాహుల్ రెండోటెస్ట్ ఆడతాడని చెపుతున్నాడు. రెండోటెస్ట్ నేపథ్యంలో మాట్లాడిన రాథోడ్ కెఎల్‌రాహుల్ గాయంపై కీలక వ్యాఖ్యలుచేసాడు. గాయం పెద్దదేమీ కాదని, ఫిట్‌గానే ఉన్నాడని, డాక్టర్లుపరిశీలిస్తున్నారని, మ్యాచ్‌లోపులోపు పూర్తిగా కోలుకుని జట్టులోకి రాగలడని ధీమా వ్యక్తంచేసాడు. రాథోడ్ కారణంగానే రాహుల్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్‌లో విక్రమ్ త్రోడౌన్స్‌ను రాహుల్ ఎదుర్కొన్నాడు. ఈక్రమంలోనే బంతి రాహుల్ మోచేతికి బలంగా తాకింది.
దాంతో నొప్పితో విలవిలాడిన రాహుల్ వెంటనే ఫిజియోలవద్దకు వెళ్లాడు. ఈపర్యటన ప్రారంబానికి ముందే మహ్మద్‌షమీ, రిషబ్ పంత్, రవీంద్రజడేజాలు గాయాలతో జట్టుకు దూరంకాగా దీపక్‌చాహర్, రోహిత్‌శర్మ, రెండోవన్డేలో గాయపడ్డారు. రెండోటెస్ట్‌కుముందు నవ్‌దీప్‌సైనీ, కెఎల్‌రాహుల్‌లు గాయాలపాలయ్యారు.

# పాక్‌బోర్డు చీఫ్‌కు ఉద్వాసన

## రమీజ్ స్థానంలో నజమ్‌సేథీ నియామకం



**కరాచి:** స్వదేశంలో ఇంగ్లండ్‌చేతిలో క్లీన్‌స్వీప్ అయిన పాకిస్థాన్ జట్టు ఎఫెక్ట్ పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌పై పడింది. ఛైర్మన్ రమీజ్‌రజాకు ఉద్వాసన పలికినట్లు బోర్డు బుధవారం ప్రకటించింది. ఇంగ్లండ్‌చేతిలోమూడు టెస్టుల్లోను పాకిస్థాన్ ఘోర పరాభవం ఎదుర్కొంది. రమీజ్‌పై వేటును పాకిస్థాన్‌ప్రధాన మంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా సమర్ధించారని, ఇందుకు ఆయన కూడా ఆమోదం తెలిపినట్లు పిసిబి వెల్లడించింది. రమీజ్‌స్థానంలో పిసిబి నూతన ఛైర్మన్‌గా నజమ్‌సేథీ(78) బాధ్యతలుచేపడతారని, సేథీని స్వయంగా పాక్‌ప్రధానమంత్రే నామినేట్‌చేసినట్లు పిసిబి వెల్లడించింది. ఇమ్రాన్‌పాకిస్థాన్‌ప్రధానిగా ఉన్న కాలంలో 2021 సెప్టెంబరులో రమీజ్‌రజా పిసిబి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. రమీజ్ హయాంలో పాక్ రెండు టి20 ప్రపంచకప్‌లు, 50 ఓవర్ల మహిళా వన్డే కప్‌లో పాల్గొంది. రమీజ్ తన హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నా ప్రధాని ఇమ్రాన్ అండదండలుండటంతో హవా కొనసాగించాడు. ప్రస్తుతం ఇమ్రాన్ మాజీ కావడంతో రమీజ్‌పైనా వేటు తప్పలేదు. పిసిబి నిబంధనలప్రకారం బోర్డు అధ్యక్షుడిని ప్రధాని నామినేట్‌చేస్తే బోర్డు ఆఫ్ గవర్నర్లు ఆతడిని అధికారికంగా ఎన్నుకుంటారు. కాగా కొత్తఛైర్మన్ నజమ్‌సేథీ పదవికి కొత్తకాదు. 2018లో ఇమ్రాన్‌ఖాన్ పాక్‌ప్రధాని బాధ్యతలుచేపట్టేవరకూ సేథీ పిసిబి అత్యున్నత పదవిలోకొనసాగారు. ఇమ్రాన్‌తో విభేదాల కారణంగా నజమ్‌బోర్డు ఛైర్మన్‌గిరీనుంచి వైదొలిగారు.

# ఆ ఇద్దరిపైనే సీఎస్కే ఫోకస్




**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో టోర్నీలో 9వ స్థానిలో నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ వచ్చే ఎడిషన్‌లో టైటిల్ నెగ్గాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. బెస్ట్ టీమ్ కాంబినేషన్‌ను సెట్‌చేసుకోడానికి ఈనెల 23న నిర్వహించనున్న మినీ వేలం సీఎస్కేకు కీలకం కానుంది. గతనెలలో కఠిననిర్ణయాలు తీసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్ మేనేజ్‌మెంట్ జట్టును బలోపేతంచేసుకోవడంకోసం వేలంలో నాణ్యమైన ఆటగాళ్లను ఎంపికచేసుకోవాల్సిన అవసరం ఉంది. నిలకడగా ఆడుతున్న ప్లేయర్లను సూపర్‌కింగ్స్‌వేలంలో టార్గెట్‌చేయనున్నది. విజయ్ హజారే ట్రోఫీలో నారాయణ్ జగదీశన్ మంచి ఫామ్లుఓ ఉన్నాడు. 8 మ్యాచ్‌ల్లో 125కిపైగాస్ట్రైక్‌రేట్‌తో 830 రన్స్‌చేసిన జగదీశన్ ఐదు సెంచరీలు నమోదుచేసాడు. తమిలనాడుక్రికెటర్ లిస్ట్‌ఎక్రికెట్‌లో వ్యక్తిగతంగా అత్యధిక స్కోరునమోదుచేసాడు. ఇక ఇంగ్లండ్‌క్రికెటర్ హ్యారీ బ్రూక్ పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో మూడు సెంచరీలు, ఓ అర్ధశతకం సాధించాడు. అంతకుముందు పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో 163.01 స్ట్రైక్‌రేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ మిడిలార్డర్‌లో ఆతడు కీలక బ్యాటర్‌గా మారాడు. నిలకడగా ఆడుతున్న హ్యారీబ్రూక్స్‌కోసం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు పోటీపడనున్నాయి. బ్యాటింగ్‌ణు బలోపేతంచేసుకోడానికి హ్యారీని చెన్నై టార్గెట్‌చేయవచ్చు. వీరితోపాటే శామ్‌కర్రన్,దక్షిణాఫ్రికా క్రికెటర్ గెరాల్డ్ కోయెట్జి, జేసన్ హోల్డర్ వంటి వారిపైనా సిఎస్కే ఫోకస్ పెట్టింది.

# 91 వేలకోట్లకు పెరిగిన ఐపిఎల్ బ్రాండ్‌వాల్యూ!

## 23 నుంచి కొచ్చిలో ఐపిఎల్ వేలం




**ముంబై:** ఐపిఎల్‌ప్రపంచంలోనే అత్యం త గొప్ప టి20 లీగ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఒక్కసారి ఐనా ఐపిఎల్ ఆడాలని కలలు కంటుంటారు. 2008లో ప్రారంభం అయిన ఈ ధనాధన్ లీగ్‌ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్‌ను సంపాదించుకుంది. ఈ లీగ్ వాల్యూకూడా పెరుగుతూనే ఉంది. ఓవైపు ఐపిఎల్ 2023 మెగా వేలానికి ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఈనెల 23న కోచ్చి వేదికగా మినీవేలం సిద్ధం అయింది. మొత్తం 991 మంది ఆటగాళ్ల రిజిష్టరుచేసుకోగా ఫ్రాంఛైజీలు 405 మంది ఆటగాళ్లపేర్లను జాబితాచేసాయి.వీటిలో 87 మంది ఆటగాళ్లకే ఛాన్స్‌వస్తుంది. వీరిలో 30 స్లాట్స్ ఓవర్సీస్ అంటే విదేశీ ఆటగాళ్లకు ఉంది. మరో 57 మందిని భారతీయ ఆటగాళ్లకు చాన్స్ ఉంటుంది. మొత్తం 405 మంది ఆటగాళ్లను ఐదు సెట్లుగా విభజించారు. వచ్చేసీజన్‌ప్రారంభానికి ముందే ఐపిఎల్ విలువ 91 వేల కోట్లకు పెరిగింది. అంటే 11 బిలియన్ అమెరికా డాలర్లని లెక్క. రెండేళ్లవరకూ ఐపిఎల్ విలువ 6.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం రెట్టింపు అయింది. కరోనాతోలీగ్‌కు మూడేళ్లపాటు ఆటంకం కలిగినా బ్రాండ్ వాల్యూ మాత్రం తగ్గలేదు. కొత్తగా రెండు జట్లను జతచేయడంతో పాటుఐపిఎల్‌మీడియా రైట్స్ భారీ ధరకు అమ్ముడు పోయాయి. 2023నుంచి 2027 వరకూ ఐపిఎల్ మీడియారైట్స్‌ను భారీ ధరకు అమ్మఇంది. తొలిసారి టివి, ఒటిటి రైట్స్‌ను వేరుచేసింది. టివిరైట్స్‌ను స్టార్‌స్పోర్ట్స్ 23,575 కోట్లకు కొనుగోలుచేయగా వయాకామ్ 18డిజిటల్‌రైట్స్‌ను 23578 కోట్లకు తీసుకుంది. కొత్తగా వచ్చిన ఫ్రాంఛైజీలు గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌ద్వారా 1.6 బిలియన్‌డాలర్ల ఆదాయం బిసిసిఐకి వచ్చింది. మ్యాచ్‌ల సంఖ్యను రెట్టింపుచేయడానికి బ్రాండ్‌వాల్యూను పెంచింది. పాతపద్ధతిలో సొంతమైదానాల్లోఫ్రాంఛైజీలు ఆడనుండటం టికెట్ రెవన్యూకూడా ఎక్కువ వచ్చే అవకాశంతో ఐపిఎల్ విలువలు అమాంతం పెరిగిపోయాయి.

# అభిమానుల రద్దీతో హెలికాప్టర్‌లో అర్జెంటీనా ఆటగాళ్ల తరలింపు



**బ్యూనస్‌ఐరీస్:** మూడున్నరదశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఫిఫా ప్రపంచకప్ గెలిచి సొంతగడ్డపై అడుగుపెట్టిన అర్జెంటీనా జట్టుకు అభిమానులు ఘనస్వాగతం సలికారు. ఎజీజా ఎయిర్‌పోర్టులో దిగిన ఆటగాళ్లకు రెడ్‌కార్పెట్‌మీద ముందుకు తీసుకువెళ్లారు. రోడ్లమీదకు భారీగా తరలివచ్చిన ఫ్యాన్స్ వారి రాకకోసం గంటలతరబడి నిరీక్షించారు. ఒక్కసారైనా తమ హీరోలను చూడాలని తపించారు. బ్యూనస్ ఏరీస్‌కు సమీపంలో ఉన్న ఇజీజా విమానాశ్రయంలో కెప్టెన్‌మెస్సీ ఆతడి సహచరులు విమానం దిగగానే ఎర్రతివాచితో స్వాగతం చెప్పారు. మొదట యెస్సి తర్వాత కోచ్ స్కాలోని ఆటగాళ్లు బయటకు వచ్చారు. అభిమానుల నినాదాలతో ఆప్రాంతం హోరెత్తింది. రాక్‌బాండ్‌పాటలు, థాంక్యూచాంపియన్స్ అనే ప్లకార్డులతో విమానాశ్రయంలో ఎటుచూసినా అర్జంటీనా జపమే. పరిస్థితి ఆదుపుతప్పడంతో ఆటగాళ్లందరినీ హెలికాప్టర్‌లో తరలించారు. అర్జంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్ మంగళ వారం జాతీయ సెలవు ప్రకటించడంతో అభిమానుల తాకిడిమరింతపెరిగింది.

# డైరీ బిజినెస్‌లోకి సారా టెండూల్కర్ ఎంట్రీ



**ముంబయి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ప్రస్తుతం కాలిఫోర్నియాలో మాస్టర్స్‌చేస్తోంది. హీరోయిన్లకు మించిన ఫిజిక్‌తో వరుస ఫోటోలతో ఇంటర్నెట్‌ను కూడా షేక్‌చేస్తోంది. లండన్ కాలేజ్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ చదివిన సారా సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా ఉంటుంది. ఇటీవలే ఒక పాపులర్ క్లాత్‌బ్రాండ్‌కోసం మోడలింగ్‌లోకి ఎంట్రీకూడా ఇచ్చింది. తాజాగా కొత్త బిజినెస్‌లోకి ఎంటర్ అయింది. కొత్త సంవత్సరం సందర్భంగా ఒక కొత్త ఐడియాతో ముందుకువచ్చింది. కస్టమైజ్డ్ డైరీ ప్లానర్ పేరిట కొత్త ఏడాది అంటే 2023కోసం ఒక ప్రత్యేకమౌఐన డైరీని రూపొందించింది. ఈడైరీలో తాము రోజూ చేయాలనుకునే పనులను ఎంటర్‌చేయడంతోపాటు వాటిని సమర్ధవంతంగాపూర్తిచేసేవిధంగాను ప్రోత్సహిస్తోంది. డైరీలో పీచర్లు చాలానే ఉన్నా ధర ఎక్కువేనని అంటున్నారు. సారా టెండూల్కర్ కస్టమైజ్డ్ డైరీ రూ.2500గా ఉంది. సోషల్‌మీడియాలో సారాని సుమారు 25 లక్షలమంది ఫాలో అవుతున్నారు. సారా బిజినెస్‌పోస్టుచూసాకా అందరూ ఆమెను అభినందిస్తు శుభాకాంక్షలు చెపుతున్నారు.


# 16 ఫార్మా కంపెనీలపై నేపాల్ బ్యాన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత్ ఫార్మా కంపెనీలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఈ క్రమంలో పొరుగు దేశం నేపాల్ దేశీయ ఫార్మా కంపెనీలపై నిషేధం విధించడం పెద్ద చర్చకు దారితీసింది. ఈ నిషేధం వల్ల సదరు కంపెనీల పేరు ప్రతిష్టలు కూడా మసకబారే అవకాశం ఉంది. దేశంలో ఎంతగానో ప్రజలకు చేరువైన యోగా గురు బాబా రామ్‌దేవ్ కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్యఫార్మసీ కూడా నిషేధిత జాబితాలో ఉంది. ఈ మేరకు నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ నిషేధించింది. భారతదేశ ప్రసిద్ధ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్య ఫార్మసీతో పాటు 16 భారతీయ ఫార్మా స్యూటి కల్ కంపెనీలను నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథా రిటీ నిషేధించింది. నేపాల్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నిషేధిత జాబితా లో చేరిన 16భారతీయ కంపెనీ లు తయారుచేసిన మందు లను నేపాల్‌లో దిగు మతి చేసుకోవ డం లేదా పంపిణీ చేయడం కుదరదు. ఇండియాస్ రేడియంట్ పేరెంట రల్స్ లిమిటెడ్, మెర్క్యురీ లాబొరేటరీస్ లిమిటెడ్, అలయన్స్ బయోటెక్, క్యాప్‌టాప్ బయోటెక్, అగ్లోమెడ్ లిమిటెడ్, జీ లేబొరేటరీస్, డాఫోడిల్స్ ఫార్మాస్యూటికల్స్, జిఎల్ఎస్ ఫార్మా, యూనిజుల్స్ లైఫ్ సైన్సెస్, కాన్సెప్టువల్ లేబర్ సైన్సెస్, కాల్కేర్ ఫార్మా స్యూటికల్స్ మకూర్ లాబొరేటరీస్ కంపెనీలు నిషేధిత జాబితాలో నిలిచాయి. డబ్ల్యూహెచ్ఒ ప్రమాణాలను పాటించడంలో విఫలమై నందున ఈ చర్యలు తీసు కున్నట్లు నోటిఫి కేషన్‌లో పేర్కొంది. తయారీ కంపెనీల సౌకర్యాలను పరిశీలించేం దుకు నేపాల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను భారత్‌కు పంపడం విశేషం.

# ఆఫీస్ స్పేస్‌లో బెంగళూరు టాప్

**బెంగళూరు, డిసెంబరు 21:** ప్రీమియం ఫ్లెక్సిబుల్ స్పేస్ విభాగంలో బెంగళూరు కొత్త రికార్డు నమోదు చేసింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 2022 సెప్టెంబర్ నాటికి 1.06 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంతో తొలి స్థానాన్ని సొంతం చేసుకుంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్ సర్వీసుల్లో ఉన్న సిబిఆర్ఇ ఇండియా ప్రకారం, షాంఘై, బీజింగ్, సియోల్, టోక్యో, సింగపూర్ వంటి 11 ప్రధాన నగరాలను తలదన్ని బెంగళూరు ముందు వరుసలో నిలిచింది. షాంఘై ఒక కోటి, బీజింగ్ 76 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆ తర్వాతి స్థానాలను అందుకున్నాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఫ్లెక్సిబుల్ ఏ-గ్రేడ్ ఆఫీస్ స్థలంలో భారతదేశం ముందుంది. 12 నగరాలతో కూడిన జాబితాలో



66 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఢిల్లీ-ఎన్‌సిఆర్ అయిదవ స్థానంలోఉంది. 57 లక్షల చ.అడుగులతో హైదరాబాద్ ఏడవ స్థానం ఆక్రమించింది. ఆసియా పసిఫిక్ ప్రీమియం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ రంగంలో ఈ మూడు నగరాల వాటా ఏకంగా 35 శాతానికి చేరింది. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే గ్రేడ్-ఎ కార్యాలయ భవనాలతో భారత్, సింగపూర్ అత్యధిక ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్థలం కలిగి ఉన్నాయి. మొత్తం ప్రీమియం ఆఫీస్ స్పేస్‌లో 5.5శాతం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వాటాతో హైదరాబాద్ తొలి స్థానంలో ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహమ్మారి తర్వాత ఫ్లెక్సీ-ఆఫీస్ మార్కెట్‌లో భారత్ అత్యధిక వృద్ధిని సాధిస్తోంది. ఆసియా పసిఫిక్ ఫ్లెక్సిబుల్ స్థలం 6శాతం వార్షిక వృద్ధితో 7.6కోట్ల చ.అడుగులు ఉంది. మహమ్మారి ముందు కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లో 15శాతం వృద్ధి చెందింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మొత్తం ఫ్లెక్సిబుల్ కేంద్రాల సంఖ్య సుమారు 3వేలు ఉంది. ఫ్లెక్సిబుల్ స్థల వినియోగంలో సాంకేతిక కంపెనీలు 36 శాతం, బిజినెస్ సర్వీసులు 28శాతం కైవసం చేసుకున్నాయి.

# ఈక్విటీ సూచీలపై కరోనా పంజా

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీనష్టాలను చవిచూశాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచరీలు కాసేపటికే అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి సూచీలు అంతకంతకూ దిగజారుతూ ఇంట్రాడే కనిష్టాలను నమోదు చేశాయి. చైనా, జపాన్, అమెరికాలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యం లో మన కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సూచీల్లో కలవరం మొద లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలూ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. చివ రికి సెన్సెక్స్ 635.50పాయింట్లు క్షీణించి 61,067.24 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 186.20 పాయింట్లు నష్టపోయి 18,199.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.76 వద్ద స్థిరపడింది. సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటా ర్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, కోటక్ మహీం ద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి.



# ఆర్థిక సంక్షోభం క్రిప్టో వల్లే: ఆర్‌బిఐ గవర్నర్



**ముంబై, డిసెంబరు 21:** తదుపరి ఆర్థిక సంక్షోభం ప్రైవేట్ క్రిప్టోకరెన్సీల వల్ల ఏర్పడే అవకాశాలు ఉన్నాయని భార తీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. తాను ఇప్పటికీ క్రిప్టోకరెన్సీలను నిషేధించాలనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు బుధ వారం ఓ కార్యక్రమంలో తెలిపారు. క్రిప్టోకరెన్సీలకు అంతర్లీనంగా విలువ లేదని, ఇవి స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలు స్థిరత్వానికి ముప్పు అని ఆర్‌బిఐ చాలాకాలంగా అభిప్రాయపడుతోంది. వాటి వినియోగాన్ని చట్టబద్ధం చేయడాన్ని వ్యతిరేకిస్తుంది. దీన్ని అధిగమించేందుకు ఆర్‌బిఐ ఇటీవల స్వంత క్రిప్టో కరెన్సీని ప్రారంభించిందన్నారు. ఆర్‌బిఐ తన సొంత డిజిటల్ కరెన్సీ (సిబిడిసి), ఇ-రూపీని గత నెల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన విష యంవిదితమే. ఇటీవల ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ టి.రవిశంకర్ కూడా ఐఎంఎఫ్ నిర్వహించిన సదస్సులోమాట్లాడుతూ, ప్రస్తు తం క్రిప్టో కరెన్సీల గురించి అందుబాటులో ఉన్న డేటా తప్పుదారి పట్టించేదిగా ఉంద న్నారు. డిజిటల్ కరెన్సీలు ఏంటి, అవేం చేయాలో స్పష్టత అవసరమని, వాటికి సంబంధిత నిబంధనలు రూపొందించాలన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.